జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ గురువారం 6 ఫిబ్రవరి 2025 సంపుటి : 17 సంచిక : 280 పేజీలు : 12 వెల: రూ.5

RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , పుష్య మాసము , దక్షణాయణము , హేమంత ఋతువు , సూర్యోదయం : 06:42 AM , సూర్యాస్తమయం : 06:09 PM. దిన ఆనందాది యోగము : శుభ యోగము, ఫలితము: కార్య జయము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## హిందూమతేతర ఉద్యోగులపై యాక్షన్ షురూ


- 18 మందిపై బదిలీ వేటు
- హిందూమతేతర ఉద్యోగులను ఇతర విభాగాలకు బదిలీ చేయాలని నిర్ణయం
- టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు సూచనలతో ఆదేశాలు జారీ
- వీఆర్ఎస్ తీసుకునే వారికి అనుమతి

2

## మత్తులోకి జారుకున్న అనంతరం లైంగిక దాడి

- బయటపడుతున్న మస్తాన్ సాయి అరాచకాలు
- మస్తాన్ సాయి రిమాండ్ రిపోర్టులో కీలక విషయాలు వెల్లడించిన పోలీసులు
- లావణ్యను హత్య చేయడానికి యత్నించినట్లు ప్లాన్
- ఇందంతా ఆమె దగ్గరున్న హార్డ్ డిస్క్ కోసమేనని తెలిపిన పోలీసులు

2



# క్రీడాకారులకు ప్రోత్సాహకం

- నీ ప్రతిభ తెలంగాణ గర్వించదగినది.. భవిష్యత్తులో భారత జట్టును మరింతగా గెలిపించాలి"
- ఆటగాళ్లకు ఉత్తమ శిక్షణ, ప్రోత్సాహకాలు అందజేస్తుంది
- అండర్-19 మహిళా క్రికెటర్ గొంగడి త్రిషకు రూ కోటి నజరానా..
- మరో ముగ్గురికి రూ.10 లక్షల చొప్పున ప్రకటించిన ముఖ్యమంత్రి

12



## త్రివేణి సంగమంలో పుణ్య స్నానం

- గంగమ్మకు ప్రత్యేక పూజలు
- మహా కుంభమేళాలో పాల్గొన్న మోదీ
- సంగమంలో స్నానం చేసిన క్షణం దైవిక అనుభూతిని కలిగించింది
- సంగమంలో పాల్గొన్న కోట్లాది మంది మాదిరిగానే తానూ భక్తి స్ఫూర్తితో పులకించిపోయాయి
- పర్యటన అనంతరం మోదీ ఎక్స్‌లో పోస్టు

2

## మరో విదేశీ డ్రగ్స్ స్మగ్లర్ల గ్యాంగ్ అరెస్ట్



- కోటిన్నర విలువైన ఎండీఎంఏ స్వాధీనం
- లంగర్‌హౌస్, హుమాయూన్‌నగర్ పోలీసులు జాయింట్ ఆపరేషన్
- హైదరాబాద్ నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్‌తో కలిసి తనిఖీలు
- రూ.1.60 కోట్ల విలువైన 1300 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్ స్వాధీనం

2

## ఫిబ్రవరిలోనే భగ్గుమంటున్న భానుడు



- రాష్ట్రంలో మండుతున్న ఎండలు
- నాలుగు డిగ్రీలు పెరిగిన ఉష్ణోగ్రత
- తగ్గుముఖం పట్టిన తేమ శాతం
- 32 నుంచి 36 డిగ్రీల వరకు నమోదవుతున్న ఉష్ణోగ్రతలు
- ఫిబ్రవరి నెలాఖరు నుంచి అసలు సమ్మర్

హైదరాబాద్: గాలుల కారణంగా తెలంగాణలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. అలాగే రాష్ట్రంలో క్రమంగా తేమ శాతం తగ్గుతుందని చెప్పింది. సాధారణం కంటే మూడు నుంచి నాలుగు డిగ్రీలు అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవతున్నాయని పేర్కొంది. ప్రస్తుతం రాష్ట్రంలో 32 డిగ్రీల నుంచి 36 డిగ్రీల వరకు నమోదవుతున్నాయి. నాలుగైదు రోజుల పాటు ఇదే వాతావరణం కొనసాగనుంది. ఆ తర్వాత తగ్గుముఖం పట్టే - మిగతా2లో

# ఢిల్లీ పీఠం బీజేపీదే




## ఢిల్లీలో అధికార మార్పిడి తప్పదన్న మెజారిటీ ఎగ్జిట్ పోల్స్

- పలు నియోజకవర్గాల్లో ఆప్, బీజేపీ అభ్యర్థుల మధ్య టఫ్ ఫైట్
- గెలుపుపై అటు బీజేపీ, ఇటు ఆప్ నేతలు ధీమా
- మోదీకి 'జై' కొట్టిన ఢిల్లీ ఓటర్లు..
- బీజేపీదే విజయం అంటున్న మెజార్టీ ఎగ్జిట్ పోల్స్!
- ముగిసిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్
- బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుందంటున్న ఎగ్జిట్ పోల్స్
- బీజేపీకి 51 నుంచి 60 సీట్లు రావచ్చని పీపుల్స్ పల్స్ అంచనా

నువ్వా-నేనా అనే రీతిలో 'ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల' యుద్ధం ముగిసింది. భారీగా పోలింగ్ నమోదు కావడంతో ప్రధాన పార్టీలైన ఆప్, బీజేపీ గెలుపుపై గట్టి ధీమాతో ఉన్నాయి. మరోవైపు.. పోలింగ్ ముగిసిన క్షణాల్లోనే ఎగ్జిట్ పోల్స్ అంచనాలు మొదలయ్యాయి. 27 ఏళ్ల తర్వాత బీజేపీ అధికారంలోకి రానున్నట్టు మెజారిటీ 'ఎగ్జిట్ పోల్స్' అంచనా వేశాయి. ఆప్, బీజేపీ మధ్య గట్టిపోటీ ఉంటుందని మ్యాట్రిజ్ సంస్థ చెప్పింది. కాంగ్రెస్ మాత్రం ఒకటి, రెండు సీట్లతో సరిపెట్టుకోవాల్సి వస్తుందని తేల్చేశాయి.

12లో

## అప్పటి వరకు హరీశ్ రావును అరెస్ట్ చేయవద్దు

- హరీశ్ రావును 12వ తేదీ వరకు అరెస్ట్ చేయవద్దంటూ ఉత్తర్వులు పొడిగింపు
- తదుపరి విచారణను 12వ తేదీకి వాయిదా వేసిన హైకోర్టు
- ఫోన్ ట్యాపింగ్ కేసును క్వాష్ చేయాలంటూ హరీశ్ రావు పిటిషన్



2

# సమాధానం చెప్పాల్సిందే

## కులగణనపై ఎంపీ రాహుల్ గాంధీకి కేటీఆర్ సూటి ప్రశ్న..



- తప్పులతడకగా లెక్కలు వేసి సర్వే పూర్తయిందని చెప్పడం ముమ్మాటికీ వెనకబడిన వర్గాలను మోసం చేయడమే
- తెలంగాణలో అమలు చేయని హామీలను, ఇక్కడి ప్రజలకు అందిస్తున్నట్టు ఎలా ప్రచారం చేసుకుంటారు
- పదేళ్లలో అగ్రవర్ణాల జనాభా పెరిగి, బీసీల జనాభా తగ్గడం ఎలా సాధ్యమో చెప్పగలరా?

హైదరాబాద్: తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన సర్వేలో బీసీ జనాభాను తగ్గించి వారిని దారుణంగా వెన్నుపోటు పొడిచిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తప్పులతడకగా లెక్కలు వేసి సర్వే పూర్తయిందని చెప్పడం ముమ్మాటికీ వెనకబడిన వర్గాలను మోసం చేయడమేనని ఆయన మండిపడ్డారు. ఈ మేరకు కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీకి ఎమ్మెల్యే కేటీఆర్ లేఖ రాశారు. తెలంగాణలో - మిగతా2లో



## నోటీసులివ్వడానికి మీరెవరు, మీ అయ్య జాగీరా?

- కాంగ్రెస్ నాయకులకు తీన్మార్ మల్లన్న హెచ్చరిక
- షోకాజ్ నోటీసులు జారీ చేయడంపై తీవ్రంగా స్పందించిన మల్లన్న
- కాంగ్రెస్ బీసీల పార్టీ, మా పార్టీని వాడుకొని మీరు పెత్తనం చేస్తారా? అని నిలదీత

2

## పార్టీలో ఉన్నప్పుడు పార్టీ లైన్‌లోనే మాట్లాడాలి

- తీన్మార్ మల్లన్న మా పార్టీనా, కాదా నిర్ణయించుకోవాలి
- తీన్మార్ మల్లన్న గెలుపు కోసం చాలా కష్టపడ్డామన్న సీతక్క
- పార్టీలో ఉన్నప్పుడు పార్టీ లైన్‌లో మాట్లాడాలని సూచన
- కుల గణన నివేదికకు నిప్పు పెట్టడం దారుణమన్న మంత్రి

హైదరాబాద్: సొంత పార్టీ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై తెలంగాణ మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. తీన్మార్ మల్లన్న తమ పార్టీకి చెందిన వారో కాదో ఆయనే నిర్ణయించుకోవాలని ఆమె అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆయన గెలుపు కోసం తాము ఎంతో - మిగతా2లో






## వారి తప్పుడు ప్రచారాలను బీసీ ప్రజలు నమ్మొద్దు

- "ఏ లెక్కల ఆధారంగా కులగణన తప్పని అంటున్నారో ప్రతిపక్షాలు చెప్పాలి
- మీరు చేస్తున్న ఆరోపణలకు ఆధారాలు చూపండి.
- ఎక్కడా వారిని తగ్గించి చూపలేదని, సర్వే పక్కాగా జరిగింది
- పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్

12

# సమాధానం చెప్పాల్సిందే

-మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ సర్కార్ కులగణన సర్వే పూర్తి చేసిందని లోక్ సభలో మీరు (రాహుల్ గాంధీ) చెప్పడం పార్లమెంట్‌ను తప్పుదోవ పట్టించడమేనని కేటీఆర్ మండిపడ్డారు. లక్షలాది మంది వివరాలు సేకరించకుండా సర్వే ఎలా పూర్తవుతుందని రాహుల్‌ని కేటీఆర్ ప్రశ్నించారు.

**బీఆర్ఎస్ సర్వే ఇలా..**

పదేళ్ల కిందట అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో బీసీల సంఖ్య 1.85 కోట్లుగా తేలిందని, రాష్ట్ర జనాభాలో ఇది 51 శాతంగా ఉందని కేటీఆర్ గుర్తు చేశారు. మైనారిటీల్లో ఉన్న బీసీలనూ కలిపితే ఆనాడు బీసీల సంఖ్య ఏకంగా 61 శాతానికి చేరిందని స్పష్టం చేశారు. అలాంటిది పదేళ్ల తర్వాత కాంగ్రెస్ సర్కార్ కులగణన సర్వేలో బీసీల జనాభా 1.64 లక్షలకు ఎలా తగ్గిందని, 46 శాతానికి ఎలా పడిపోయిందో చెప్పాలని రాహుల్ గాంధీని ప్రశ్నించారు. దశాబ్ద కాలంలో బలహీన వర్గాల జనాభా తగ్గినట్టు చూపిన ఈ తప్పుడు లెక్కలను ఎవ్వరూ నమ్మే పరిస్థితుల్లో లేరని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. అసమగ్రంగా జరిగిన సర్వే పూర్తయిందని సాక్షాత్తూ దేశ అత్యున్నత చట్టసభలో పేర్కొనడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని ధ్వజమెత్తారు.

**చూస్తూ ఊరుకోరు..**

అసెంబ్లీ సమావేశాల సాక్షిగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే ఉద్దేశం కాంగ్రెస్ పార్టీకి లేదని తేలిపోయిందని కేటీఆర్ మండిపడ్డారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీని తుంగలో తొక్కి, చివరికి కాంగ్రెస్ పార్టీపరంగా మాత్రమే సీట్లు ఇస్తామని చేతులెత్తేయడం మోసం కాకపోతే మరేంటని కేటీఆర్ నిలదీశారు. కాంగ్రెస్ చేసిన ఈ ద్రోహాన్ని చూస్తూ ఊరుకోవడానికి తెలంగాణలోని బీసీ సమాజం సిద్ధంగా లేదని రాహుల్‌ని లేఖలో హెచ్చరించారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే బీసీ రిజర్వేషన్లు పెంచుతామని మీరిచ్చిన మాటను ఏడాది కాలంలోనే మంటగలిపి బీసీల గొంతు కోశారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల్లో లబ్ధి పొందడమే ఏకైక లక్ష్యంగా అబద్ధాలు ప్రచారం చేసి డిక్లరేషన్లకు ఘోరీ కట్టిన పాపం కాంగ్రెస్‌ను వెంటాడటం ఖాయమని అన్నారు.

**చేతులు దులుపుకుంటారా?**

తెలంగాణలో అమలు చేయని హామీలను, ఇక్కడి ప్రజలకు అందిస్తున్నట్టు ఎలా ప్రచారం చేసుకుంటారని రాహుల్ గాంధీని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ కులగణన సర్వేను అంశాన్ని ఇతర రాష్ట్రాల్లోనూ వాడుకోవాలనే ఎత్తుగడలో భాగంగానే పార్లమెంట్‌లో దీని ప్రస్తావన తెచ్చారని ఆయన మండిపడ్డారు. కులగణన తప్పులను సవరించాల్సిన బాధ్యత మరిచి బంతిని కేంద్రం పరిధిలోకి నెట్టి చేతులు దులుపుకోవాలని చూస్తే సహించే ప్రసక్తే లేదన్నారు. తెలంగాణ బీసీ సంఘాల నేతలు ఏకంగా కులగణన నివేదికను చించివేసి నిరసన తెలిపారని, రాష్ట్ర ప్రభుత్వం చేసిన కులగణన అంతా తప్పులతడకేనని చెప్పడానికి ఇంతకన్నా ఉదాహరణ ఇంకేం కావాలని అన్నారు. ఈ సర్వేతో బీసీలకు న్యాయం జరగకపోగా కాంగ్రెస్ సర్కార్ తీవ్రమైన అన్యాయం చేసిందని కేటీఆర్ దుయ్యబట్టారు.

**ఎలా తగ్గింది?**

పదేళ్లలో అగ్రవర్ణాల జనాభా పెరిగి, బీసీల జనాభా తగ్గడం ఎలా సాధ్యమో చెప్పగలరా? రాహుల్ గాంధీ అంటూ కేటీఆర్ ప్రశ్నించారు. వెనకబడిన వర్గాల భవిష్యత్తును నిర్దేశించే కీలకమైన కోటాను తప్పులకుప్పగా తయారు చేయడం, కాంగ్రెస్ పార్టీకి బీసీల పట్ల ఉన్న నిలువెత్తు నిర్లక్ష్యానికి అద్దంపడుతోందని అన్నారు. తప్పుడు లెక్కల వల్ల రానున్న రోజుల్లో ఉద్యోగ, రాజకీయ అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉందని బీసీ బిడ్డలు ఆందోళన వ్యక్తం చేస్తుంటే, వాస్తవాలు తెలుసుకోకుండా రాహుల్ గాంధీ మాట్లాడటం దారుణమన్నారు. బీసీలకు తీవ్ర అన్యాయం చేసే ఈ ఫెయిల్యూర్ మోడల్‌ను దేశవ్యాప్తంగా అమలు చేయాలని పార్లమెంట్‌లో రాహుల్ కోరడం మరో విడ్డూరమని అన్నారు.

**క్షమాపణ చెప్పాల్సిందే..**

ఎన్నికల ముందు ఒక మాట.. అధికారంలోకి వచ్చాక మరో మాట మాట్లాడే కాంగ్రెస్ నిజస్వరూపం ఏడాది కాలంగా అనేక రూపాల్లో బయటపడిందని కేటీఆర్ చెప్పుకొచ్చారు. బీసీల జనాభాను తగ్గించి చారిత్రక తప్పిదం చేసిన కాంగ్రెస్ పార్టీని తెలంగాణలోని వెనకబడిన వర్గాలు ఎప్పటికీ క్షమించవని కేటీఆర్ ధ్వజమెత్తారు. గ్యారెంటీల పేరిట చేసిన గారడీని, డిక్లరేషన్ పేరిట చేసిన ఈ దగాను చూసిన తర్వాత వచ్చే స్థానిక ఎన్నికల్లోనే కాదు.. ఏ ఎన్నికల్లోనూ ఇక కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మరని కేటీఆర్ అన్నారు. అసెంబ్లీ వేదికగా బీసీ డిక్లరేషన్ ఓ నాటకమని, బీసీలకు స్థానిక ఎన్నికల్లో కల్పిస్తామన్న 42 శాతం రిజర్వేషన్ల హామీ బూటకమని తేలిపోయిందని చెప్పారు. ఈ మేరకు తెలంగాణ బీసీలకు రాహుల్ గాంధీ బేషరతుగా క్షమాపణ చెప్పాలంటూ కేటీఆర్ లేఖలో డిమాండ్ చేశారు.

## అప్పటి వరకు హరీశ్ రావును అరెస్ట్ చేయవద్దు

మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావుకు తెలంగాణ హైకోర్టులో తాత్కాలిక ఊరట లభించింది. ఈ నెల 12వ తేదీ వరకు హరీశ్ రావును అరెస్ట్ చేయవద్దని హైకోర్టు పేర్కొంది. హరీశ్ రావును అరెస్ట్ చేయవద్దని గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను హైకోర్టు ఈరోజు మరోసారి పొడిగించింది. అనంతరం తదుపరి విచారణను ఈ నెల 12వ తేదీకి వాయిదా వేసింది. పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఫోన్ ట్యాపింగ్ కేసును కొట్టివేయాలంటూ హరీశ్ రావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం హరీశ్ రావును అరెస్ట్ చేయవద్దంటూ ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను పొడిగించింది.

## పార్టీలో ఉన్నప్పుడు పార్టీ లైన్‌లోనే మాట్లాడాలి

-మొదటిపేజీ తరువాయి

కష్టపడ్డామని ఆమె పేర్కొన్నారు. పార్టీలో ఉన్నప్పుడు పార్టీ లైన్‌లోనే మాట్లాడాలని సూచించారు. ఆయన ఏదైనా అంశాన్ని లేవనెత్తాలనుకుంటే పార్టీ నిర్వహించే సమావేశాలకు వచ్చి ప్రశ్నించవచ్చునని ఆమె అన్నారు. ఆయనకు ఎలాంటి అనుమానం ఉన్నా వచ్చి నిలదీయవచ్చునన్నారు. కుల గణన నివేదికకు నిప్పు పెట్టడం దారుణమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కుల గణన నివేదిక తప్పుల తడక అని, దానిని తీన్మార్ మల్లన్న కాల్చివేసిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. బీసీలకు న్యాయం చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి లేదని ఆయన విమర్శించారు. ఈ నేపథ్యంలో మంత్రి సీతక్క స్పందించారు. కుల గణనలో తప్పులు జరిగాయని విమర్శలు చేసిన బీఆర్ఎస్ నేతల వ్యాఖ్యలపై కూడా మంత్రి స్పందించారు. తలసాని శ్రీనివాస్ యాదవ్, పద్మారావు కుల గణనలో పాల్గొనలేదన్నారు. సర్వేలో భాగస్వాములు కాని వారికి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. దేశంలోనే తొలిసారి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో కుల గణన చేసిందని, ఇది దేశానికి దిక్సూచి అని ఆమె అన్నారు.

## ఫిబ్రవరిలోనే భగ్గుమంటున్న భానుడు

-మొదటిపేజీ తరువాయి



అవకాశముందని తెలిపింది. హైదరాబాద్, నిజామాబాద్, హనుమకొండ, మెదక్ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్నాయని పేర్కొంది. ఉత్తర, ఈశాన్య, వాయువ్య జిల్లాలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని వివరించింది. ప్రధానంగా తూర్పు, ఆగ్నేయ దిశల నుంచి వేడిగాలులు వీస్తున్నాయని, ఆ ప్రభావం వల్లే ఎండ తీవ్రత పెరుగుతోందని వాతావరణ కేంద్రం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. "రాష్ట్రంలో ఇప్పుడు పొడి వాతావరణమే ఉంటోంది. నాలుగైదు రోజులు కూడా ఇలానే ఉండే అవకాశముంది. క్రమంగా ఉష్ణోగ్రతలు పెరుగుతాయి. తర్వాత తగ్గి ఫిబ్రవరి నెలాఖరు నుంచి అసలు సమ్మర్ మొదలవుతుంది. ఉదయం పూట సాధారణం కంటే ఉష్ణోగ్రత ఎక్కువగానే నమోదవుతుంది." – డాక్టర్ నాగరత్న, వాతావరణ కేంద్రం సంచాలకురాలు రాష్ట్రంలో నాలుగు రోజుల నుంచి పొడి వాతావరణం కొనసాగుతుందని తెలిపారు. రానున్న ఐదు రోజులు కూడా ఇదే వాతావరణం కొనసాగనున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ వ్యాప్తంగా తేమ శాతం తగ్గుముఖం పట్టిందని వివరించారు. ఉదయం పూట నాలుగు డిగ్రీల ఉష్ణోగ్రత పెరుగుతుందని తెలిపారు. తెల్లవారుజామున వేడి వాతావరణ ఉంటుందని చెప్పారు. చాలా ప్రాంతాల్లో 32 నుంచి 36 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని తెలిపారు. ఉదయం పూట 16 డిగ్రీల నుంచి 18, 19 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదువుతున్నాయని పేర్కొన్నారు. ఫిబ్రవరి నెలాఖరు నుంచి అసలు సమ్మర్ : హైదరాబాద్‌లో ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయని నాగరత్న తెలిపారు. నాలుగైదు రోజులు కూడా ఇదే పరిస్థితి కొనసాగుతుందని చెప్పారు. తర్వాత ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా తగ్గి మళ్లీ ఫిబ్రవరి నెలాఖరులో పెరిగే అవకాశముందని వివరించారు. అప్పటి నుంచి ఎండలు క్రమంగా పెరుగుతాయని పేర్కొన్నారు.

# మరో విదేశీ డ్రగ్స్ స్మగ్లర్ల గ్యాంగ్ అరెస్ట్

హైదరాబాద్‌లో మరోసారి డ్రగ్స్ కలకలం రేగింది. రూ.1.60 కోట్ల విలువైన 1300 ఎండీఎంఏ డగ్స్‌ను పోలీసులు గుర్తించారు. ఈ డ్రగ్స్? సరఫరా చేస్తున్న వారిలో ముగ్గురు విదేశీయులు ఉన్నారు. లంగర్‌హౌస్, హుమాయున్‌నగర్ పోలీసులు సంయుక్తంగా ఈ ఆపరేషన్?ను చేపట్టారు. ఈ ఆపరేషన్‌లో ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.1.60 కోట్ల విలువైన 1300 ఎండీఎంఏ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్ నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్‌తో కలిసి పోలీసులు జాయింట్? ఆపరేషన్? చేపట్టినట్లు తెలిపారు.

డ్రగ్? పెడ్లర్లు వచ్చినట్లు సమాచారం : టాస్క్?ఫోర్స్ డీసీపీ సుధీంద్ర తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్?లో డ్రగ్స్?ను సరఫరా చేయడానికి డ్రగ్ పెడ్లర్లు వచ్చినట్లు సమాచారం అందిందని తెలిపారు. దీంతో లంగర్ హౌస్ పోలీస్, నార్కోటిక్ పోలీసుల ద్వారా జాయింట్ ఆపరేషన్ చేశామన్నారు. డ్రగ్స్? సరఫరా చేస్తున్న ఒలివర్ ఉగచుక్వో అలియాస్ జాన్సన్?ను అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు. డ్రగ్స్ కేసులో ఆఫ్రికా దేశానికి చెందిన ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశామన్నారు.

1300 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్? సీజ్ : జాన్సన్? దిల్లీ నుంచి బెంగళూరుకు పెద్ద ఎత్తున డ్రగ్స్?ను సరఫరా చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. నైజిరియన్స్?తో పరిచయం చేసుకొని హైదరాబాద్, బెంగళూరుకు డ్రగ్స్ సరఫరా చేస్తున్నట్టు గుర్తించామన్నారు. 1300 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్?ను సీజ్ చేసినట్లు తెలిపారు. నిందితుడు ఒలివర్ అలియాస్ జాన్సన్?ను కస్టడీకి తీసుకుంటామని



చెప్పారు. మరో కేసులో పాత నేరస్తుడు గన్యా దేశస్తుడైన మౌస కామ్రాను పోలీసులు అరెస్టు చేశారు. ఇతను మాదకద్రవ్యాల కేసులో పోలీసుల నుంచి తప్పించుకు తిరుగుతున్నాడు వీసా గడువు ముగిసిన తర్వాత కూడా హైదరాబాద్?లోనే ఉంటున్నట్లు తెలిపారు.

**నైజీరియన్లతో పరిచయం**

గతంలో మౌస కామ్రా కొకైన్?తో ముంబయి పోలీసులకు పట్టుబడి ఆరు నెలలు జైలు శిక్ష కూడా అనుభవించాడు. 2020 లో ఇతను వైద్య చికిత్సల కోసం వీసా పొంది దాని ద్వారా నగరానికి చేరుకున్నాడు. మాదకద్రవ్యాలు సరఫరా చేసే మరికొంత మంది నైజీరియన్లతో పరిచయం ఏర్పడడంతో ఇతను కూడా మాదకద్రవ్యాల విక్రేతగా మారాడు. ఈ క్రమంలోనే కొకైన్ తరలిస్తూ ముంబయి పోలీసులకు పట్టుబడి ఆరు నెలల జైలు శిక్ష అనుభవించి విడుదలయినట్టు పోలీసులు తెలిపారు.

**స్వదేశానికి పంపిస్తాం**

ముంబయి నుంచి బెంగళూరుకు వెళ్లి అక్కడ మరోసారి మాదకద్రవ్యాలను సరఫరా చేయడం ప్రారంభించినట్టు టాస్క్ ఫోర్స్ డీసీపీ సుధీంద్ర తెలిపారు. హైదరాబాద్?కు కూడా సరఫరా చేసేందుకు ప్రయత్నించినట్టు వెల్లడైంది. మరో కేసులో వీసా, పాస్ పోర్టు గడువు తీరినప్పటికీ హైదరాబాద్?లోనే ఉంటున్న నైజీరియాకు చెందిన ఓకేచుక్కు 2012లో బిజినెస్ వీసాపై ముంబాయికి వచ్చాడు. వీసా కాలం చెల్లినప్పటికీ అక్కడే నివసిస్తుండడంతో 2019 లో నవి ముంబయిలో తలోజ పోలీసులు అరెస్టు చేశారు. జైలు నుంచి విడుదలయ్యాక కొందరు స్నేహితులతో కలిసి హుమాయున్?నగర్?లో నివసిస్తున్నట్టు గుర్తించిన పోలీసులు అతన్ని అరెస్టు చేశారు. తిరిగి అతన్ని స్వదేశానికి పంపనున్నట్టు పోలీసులు తెలిపారు.

## త్రివేణి సంగమంలో ప్రధాని మోదీ పుణ్యస్నానం

ప్రపంచంలోని అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమం మహా కుంభమేళాలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు. బుధవారం ఉదయం11 గంటలకు త్రివేణి సంగమంలో పుణ్యస్నానం ఆచారించారు. కాషాయ రంగు వస్త్రాలు ధరించిన మోదీ, మెడలో రుద్రాక్ష మాలను వేసుకున్నారు. త్రివేణి సంగమంలో గంగాదేవిని, సూర్యుడిని స్మరిస్తూ రుద్రాక్షలతో జపం చేశారు. అనంతరం నదికి పాలు, పూలు, నీటిని సమర్పించి మోదీ హారతి ఇచ్చారు. ముందుగా దిల్లీ నుంచి ప్రయాగ్?రాజ్?కు ప్రత్యేక విమానంలో చేరుకున్న ప్రధాని, అరైల్ ఘాట్?కు వెళ్లారు. అనంతరం అక్కడ నుంచి త్రివేణి సంగమం వద్దకు మోదీ బోటులో బయల్దేరారు. ఆయనతో పాటు ఉత్తర్?ప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ బోటులో విహరించారు. ఘాట్ల వద్ద నిలుచున్న యాత్రికులకు మోదీ- అభివాదం చేస్తూ పడవలో ముందుకుసాగారు. మోదీ భద్రతకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ప్రధాని పర్యటన సమయంలో ప్రొటోకాల్ ప్రకారం సంగమం వద్ద ఇతరులను అనుమతించలేదు.

**'ఆ క్షణం దైవిక అనుభూతి కలిగింది'**

మహా కుంభమేళా సందర్శన తనకు లభించిన ఆశీర్వాదమని పర్యటన అనంతరం మోదీ ఎక్స్‌లో పోస్టు చేశారు. సంగమంలో స్నానం చేసిన క్షణం దైవిక అనుభూతిని కలిగించిందని రాసుకొచ్చారు. సంగమంలో పాల్గొన్న కోట్లాది మంది మాదిరిగానే తానూ భక్తి స్ఫూర్తితో పులకించిపోయాయని వివరించారు. అందరికీ శాంతి, జ్ఞానం, మంచి ఆరోగ్యం, సామరస్యాన్ని గంగామాత అనుగ్రహించాలని ఆకాంక్షించారు. భారతదేశ ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వాన్ని సంరక్షించడానికి తీర్థయాత్రల్లో మౌలిక సదుపాయాలు, సౌకర్యాలను మెరుగుపరచడానికి మోదీ చర్యలు తీసుకుంటున్నారని అంతకుముందు ప్రధాని కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. 144 ఏళ్లకోసారి వచ్చే ఈ మహా కుంభమేళా జనవరి 13న ప్రారంభమైంది. భారత్‌తోపాటు విదేశాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు హాజరవుతున్నారు. ఫిబ్రవరి 26 వరకు జరిగే ఈ వేడకకు ఇప్పటివరకు అనేక మంది ప్రముఖులు, సామాన్య పౌరులతో కలిపి 38 కోట్ల మంది పుణ్యస్నానాలు ఆచరించారు.

## హిందూమతేతర ఉద్యోగులపై టీటీడీ యాక్షన్ షురూ

హిందూమతేతర ఉద్యోగులపై తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు చర్యలను ప్రారంభించింది. విధుల్లో ఉన్నప్పుడు హిందూమతేతర ఆచారాలు పాటించిన వారిపై చర్యలు తీసుకున్నట్లు తెలిపింది. 18 మంది ఉద్యోగులను బదిలీ చేస్తున్నట్లు టీటీడీ ఈవో శ్యామల రావు ఆదేశాలను జారీ చేశారు. హిందూమతేతర ఉద్యోగులను ఇతర విభాగాలకు బదిలీ చేయాలని బోర్డు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. వీఆర్ఎస్ తీసుకునే వారికి అనుమతి ఇవ్వాలని నిర్ణయించారు. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు సూచనలతో ఈ ఆదేశాలు జారీ అయ్యాయని వెల్లడించారు. గతేడాది నవంబరు 18న టీటీడీ బోర్డు సమావేశంలో తీర్మానం మేరకు అధికారులు ఈ చర్యలు తీసుకున్నారు. 18 మంది ఉద్యోగులపై వేటు : టీటీడీ ఉద్యోగులుగా ఉంటూ హిందూ మతేతర సంప్రదాయాలను అనుసరిస్తున్న 18 మంది ఉద్యోగులను అధికారులు గుర్తించారు. గత ఏడాది నవంబర్ 18న టీటీడీ ధర్మకర్తల మండలిలో తీర్మానానికి ఆమోదం తెలిపారు. అన్యమతాన్ని అనుసరిస్తూ భక్తుల మనోభావాలను, టీటీడీ పవిత్రతను కొందరు ఉద్యోగులు దెబ్బతీస్తున్నారు. హిందూ మతేతర కార్యక్రమాల్లో పాల్గొంటూనే టీటీడీ ఉత్సవాల్లోనూ పాల్గొంటున్న 18 మంది ఉద్యోగులపై క్రమశిక్షణ చర్యలకు టీటీడీ ఛైర్మన్? బీఆర్? నాయుడు ఆదేశాలిచ్చారు.

**హిందూ కార్యక్రమాలకు నియమించకూడదు**

18 మంది అన్యమత ఉద్యోగుల్లో ఎవరైనా తిరుమల, టీటీడీ అనుబంధ ఆలయాల్లో, ఆలయ అనుబంధ విభాగాల్లో పని చేస్తున్నట్లయితే వెంటనే బదిలో చేయాలని ఉత్తర్వులు జారీ చేశారు. టీటీడీ ఆలయాల్లో ఉత్సవాలు, ఊరేగింపులు ఇతర హిందూ కార్యక్రమాల విధులకు నియమించకూడదని నిర్ణయించారు. అన్యమత ఉద్యోగులను ప్రభుత్వ శాఖలకు బదిలీ లేదా వీఆర్ఎస్ ఇచ్చి బయటకు పంపాలని ఇటీవల టీటీడీ బోర్డు తీర్మానించిన విషయం తెలిసిందే.

## నోటీసులివ్వడానికి మీరెవరు, మీ అయ్య జాగీరా?

"నాకు నోటీసులు ఇవ్వడానికి మీరెవరు, కాంగ్రెస్ పార్టీ మీ అయ్య జాగీరా?" అని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కాంగ్రెస్ నాయకులను హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం తనకు షోకాజ్ నోటీసులు జారీ చేయడంపై ఆయన తీవ్రంగా స్పందించారు. రాహుల్ గాంధీ ఆశయాలతో కాంగ్రెస్ పార్టీని పది కాలాల పాటు కాపాడాలనుకునే వారికి తమతో ఎలాంటి ఇబ్బంది లేదని ఆయన స్పష్టం చేశారు. "నాకు నోటీసులు ఇవ్వడానికి మీ అయ్య జాగీరా? కాంగ్రెస్ పార్టీ బీసీల పార్టీ" అని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ బీసీలదని ఆయన పేర్కొన్నారు. "మా పార్టీని వాడుకొని మీరు పెత్తనం చేస్తారా? ఈ దమ్కీలు, బెదిరింపులు చెల్లవు" అన్నారు. ఇలా చేస్తే బీసీలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఊరుకోరని ఆయన హెచ్చరించారు. బీసీలకు అన్యాయం జరిగితే సహించేది లేదని అన్నారు. కుల గణన నివేదికపై ఎమ్మెల్యేలు మాట్లాడకపోవడానికి వారి సమస్యలు వారికి ఉండవచ్చునని, వారిని ప్రజలే చూసుకుంటారని ఆయన అన్నారు. కుల గణన పూర్తిగా తప్పుల తడకగా ఉందని చెప్పాల్సింది పోయి, పారదర్శకంగా ఉందని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చెప్పడం దుర్మార్గమని ఆయన అన్నారు. "బీసీ ప్రజలారా, ఇది సమగ్ర కుల సర్వే కాదు. ఇది అగ్ర కుల సర్వే. ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లను కాపాడుకోవడానికి జానారెడ్డి ఆడిన నాటకమే ఈ సర్వే. దీనికి ఎలాంటి ప్రమాణాలు పాటించలేదు" అని ఆయన విమర్శించారు.

## మత్తులోకి జారుకున్న అనంతరం లైంగిక దాడి

యువతులు, మహిళల ప్రైవేటు వీడియోలను సేకరించి బెదిరింపులకు పాల్పడిన వ్యవహారంలో అరెస్టయిన మస్తాన్ సాయి రిమాండ్ రిపోర్టులో బాచుపల్లి పోలీసులు కీలక విషయాలు పేర్కొన్నారు. లావణ్యను హత్య చేసేందుకు అతడు ప్రణాళిక చేసినట్లు నిర్ధారించారు. మస్తాన్‌సాయి, అతడి స్నేహితుడు ఖాజాకు డ్రగ్స్ పాజిటివ్ అని తేలిందని రిమాండ్ రిపోర్టులో వెల్లడైంది. డ్రగ్స్ తీసుకుని ఆ మత్తులో లావణ్య ఇంటికి మస్తాన్ సాయి వెళ్లి వివాదం సృష్టించాడు. దీంతో అతడిపై పోలీసులు ఎన్డీపీఎస్ సెక్షన్‌ను కూడా జోడించారు. హత్య చేయడానికి యత్నం : మస్తాన్ సాయి ల్యాప్‌టాప్‌లో ఉన్న లావణ్య వ్యక్తిగత వీడియోలను నటుడు రాజ్‌తరుణ్ గతంలోనే తొలగించాడు. అయితే అంతకు ముందే ఇతర డివైస్‌లలోకి ఆ వీడియోలను మస్తాన్ సాయి కాపీ చేసుకున్నట్లు దర్యాప్తులో తేలింది. లావణ్యను పలు మార్లు మర్డర్ చేయడానికి మస్తాన్? సాయి యత్నించాడు. లావణ్య వద్ద ఉన్న హార్డ్ డిస్క్ కోసం ఆమెను చంపేందుకు మస్తాన్? ప్లాన్ చేసినట్లు రిమాండ్ రిపోర్టులో పోలీసులు స్పష్టంగా పేర్కొన్నారు. గత నెల జనవరి 30న లావణ్య ఇంటికి వెళ్లి హత్యాయత్నం చేసినట్లు వెల్లడించారు. మత్తులోకి జారుకున్న అనంతరం లైంగిక దాడి : మస్తాన్ సాయి వ్యవహారంలో మరికొన్ని విషయాలు వెలుగులోకి వచ్చాయి. డ్రగ్స్?తో మస్తాన్ సాయి అతని స్నేహితులు పార్టీలు చేసుకున్నట్లు తెలిసింది. యువతులతో గడిపిన సమయంలో వీడియోలు రికార్డు మస్తాన్ సాయి చేసుకున్నాడు. వీకెండ్స్?లో మస్తాన్ సాయి విల్లాలో భారీగా డ్రగ్స్ పార్టీలు జరిగేవి. డ్రగ్స్ తీసుకుంటున్న సమయంలోనే యువతుల వీడియోలు రికార్డ్ చేసేవాడు. అమ్మాయిలు గంజాయి, డ్రగ్స్ తీసుకున్న వీడియోలు హార్డ్ డిస్క్?లో పోలీసులు గుర్తించారు. మత్తులోకి జారుకున్న తరువాత అమ్మాయిలపై మస్తాన్? సాయి లైంగిక దాడి చేసేవాడు. మస్తాన్ సాయి సెల్ ఫోన్, హార్డ్ డిస్క్?లపై ఎఫ్ఎస్ఎల్ టీమ్ ఇంకా దర్యాప్తు చేస్తోంది. లావణ్య ఫిర్యాదుతోనే వెలుగులోకి : ఫిబ్రవరి 3వ తేదిన లావణ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు నార్సింగి పోలీసులు కేసు నమోదు చేసి మస్తాన్ సాయిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అతడిని విచారించారు. నటుడు రాజ్‌తరుణ్ తనతో విడిపోవడానికి మస్తాన్ సాయి ప్రధాన కారణమని లావణ్య కంప్లైంట్?లో పేర్కొన్నారు. మస్తాన్? పలువురు అమ్మాయిల వ్యక్తిగత వీడియోలు చిత్రీకరించినట్టు పోలీసులు గుర్తించారు.

# చిన్న పిల్లలు గర్భిణీలు జాగ్రత్త తీసుకోవాలి




హెల్త్ సూపర్వైజర్ చౌహన్ చరణ్ దాస్

**నార్నూర్ ఫిబ్రవరి 05(ప్రజా జ్యోతి ) :** మండలం మండలంలోని చొర్గాన్ లో అంగన్వాడి సెంటర్లో చిన్న పిల్లలు మరియు గర్భిణీలకు వచ్చే ఎండాకాలం జాగ్రత్త ఉండాలి ఎక్కువ నీరు తాగాలి ఎండ తీరుతున్నప్పుడు ఇంటి నుంచి బయటికి పోవద్దు . ఎప్పటికీ నీళ్లు బాటిల్ ఉంచగలరు ఊకె దాహం అయినప్పుడు అప్పుడు అప్పుడు నీళ్లు తాగుతూనే ఉండాలి.. గర్భిణీలు,చిన్న పిల్లలు, వృద్ధులు జాగ్రత్తగా ఉండాలి అన్నారు వారంలో డి వార్మింగ్ కార్యక్రమం జరుపబడుతుంది ప్రతి ఒక్కరూ నూలు పురుగు ల మందులు పిల్లలు కు తప్పకుండా ఇవ్వాలని అంగన్వాడి ఉపాధ్యాయులు ఆశా కార్యకర్తలు సూచించారు ఈ కార్యక్రమంలో ఐకెపి సీసీ . సత్య అంగన్వాడీ ఉపాధ్యాయురాలు సీత బాయి ఐటీడీఏ మొబైల్ గిరిజ బాయి,ఆశా కార్యకర్తలు పారు బాయి, అర్, సంగీత తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థినులకు అవగాహన సదస్సు.




**నిర్మల్ అర్బన్ ఫిబ్రవరి 05 (ప్రజా జ్యోతి):** భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమంలో భాగంగా బాలశక్తి కార్యక్రమాన్ని భాగస్వామ్యం చేస్తూ,నిర్మల్ గ్రామీణ కేజీబీవి పాఠశాలలో గురువారం విద్యార్థినులకు పలు అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ జి. రాధిక హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమం ప్రారంభించి పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న 45 రోజుల కార్యక్రమాల్లో భాగంగా బాలశక్తీ కార్యక్రమాన్ని భాగస్వామ్యం చేస్తూ, విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్, బాల్యవివాహాలు, బాల్య వివాహ నిర్మూలన చట్టం-2006, వివిధ హెల్ప్ లైన్ నెంబర్లు 100, 1098 ,181, 1930, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులంతా అన్ని అంశాలపై తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని అధికారులు తెలిపారు. విద్యార్థులకు బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు వివరించారు. విద్యార్థులచే భేటీ బచావో భేటీ పడావో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో డిసిపిఓ మురళి, మిషన్ శక్తి జెండర్ స్పెషలిస్ట్ జ్యోతి, చైల్డ్ హెల్ప్ లైన్ అధికారి శ్రీదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జనహిత అన్నపూర్ణ 312 వ సారి అన్నదాన కార్యక్రమం



జనహిత అన్నపూర్ణ శాశ్వత అన్నదాతలచే అన్నదాన కార్యక్రమం

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 05(ప్రజాజ్యోతి) :** జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం 312 వ సారి బెల్లంపల్లి పట్టణం కాంట చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని ఆకలి తో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా ఏప్రిల్ 13 వ తేదీ 2021 న ప్రారంబించడం జరిగిందని దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ రోజు 312 వ సారి దాత జనహిత అన్నపూర్ణ శాశ్వత అన్నదాతలచే అన్నదాన కార్యక్రమం లో భాగంగా జనహిత అన్నపూర్ణ శాశ్వత అన్నదాత మోటపలుకుల అంజలి-అజయ్ దంపతులు యాచకులకి, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమం లో సుమారు 180 మందికి అన్నదానం చేయడం జరిగిందని ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కొరకు మరింత మంది దాతలు ముందుకు రావాలని అలాగే సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనహిత అన్నపూర్ణ శాశ్వత అన్నదాతలు మోటపలుకుల అజయ్, సత్యనారాయణ జనహిత సేవా సమితి కార్యవర్గ సభ్యులు దాసరి నరేష్ గౌడ్,నిచ్చకోల గురుస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# నూలిపురుగుల నిర్మూలన కొరకు సమిష్టి కృషి.



**నిర్మల్ అర్బన్ ఫిబ్రవరి 05 ( ప్రజాజ్యోతి ):** జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఈనెల 10వ తేదీన నిర్వహించబోవు జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం రోజున 1 నుండి 19 సంవత్సరాల వయసు గల వారందరికీ నులిపురుగులను నివారించే అల్బెండజోల్ మాత్రలను అందించాలన్నారు. ఈ మాత్రల ద్వారా పిల్లల్లో రక్తహీనత సమస్య తగ్గుతుందన్నారు. విద్యాశాఖ, ఏఎన్ఎం, అంగన్వాడి లు సమన్వయంగా పనిచేసి ఏ ఒక్కరికి విడిచిపెట్టకుండా మాత్రలను అందివ్వలన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు, అంగన్వాడి టీచర్లకు శిక్షణ ఇచ్చి, వయసులవారిగా మాత్రల డోస్ ఇవ్వాలన్నారు. ఎట్టిపరిస్థితుల్లోనూ మాత్రలు ఇంటికి ఇవ్వరాదన్నారు. భోజనం తర్వాతనే ఆల్బెండజోల్ మాత్రలను వేయించాలన్నారు. మాత్రలు వేసే ప్రదేశంలో తగినంత త్రాగునిరు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ప్రత్యేక షెడ్యూల్ ను ఏర్పరుచుకొని నులిపురుగుల నిర్మూలన మాత్రలను అందరికీ అందివ్వాలన్నారు. ప్రజలకు ఆల్బెండజోల్ మాత్రల ఉపయోగలపై విస్తృత అవగాహన కల్పించి, పిల్లలందరూ మాత్రలు తీసుకునేలా ప్రోత్సహించాలన్నారు. 10 వ తేదీన మాత్రలు తీసుకొనివారికి 17వ తేదిన మాప్ అప్ డే నిర్వహించి మాత్రలను అందించాలన్నారు. జిల్లాలో దాదాపు 1 లక్షా 96 వేల మంది 1 నుంచి 19 సంవత్సరాల వయసు గలవారు ఉన్నారని తెలిపారు. అనంతరం జిల్లాలో గల ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రుల్లో జరుగుతున్న వైద్య చికిత్సల వివరాలపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నిర్మల్, ఖానాపూర్, భైంసా, నర్సాపూర్.జి ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచేలా కృషి చేయాలన్నారు. ఆయా ఆసుపత్రుల్లో ఇప్పటివరకు జరిగిన సీజేరియన్, సాధారణ ప్రసవాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో సురక్షిత ప్రసవాలు జరుగుతాయనే నమ్మకం ప్రజల్లో కల్పించాలని తెలిపారు. సాధారణ కాన్పులకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రుల్లో అవసరమగు వైద్య పరికరాల, సిబ్బంది వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశాలలో డిఎంహెచ్ఓ రాజేందర్, డిఇఓ పి. రామారావు, సిపిఓ జీవరత్నం, డిపిఓ శ్రీనివాస్, జిల్లా బీసీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, ఎస్సీ సంక్షేమ అధికారి రాజేశ్వర్ గౌడ్, మెప్మా పిడి సుభాష్, ఏసిడిపిఓ నాగలక్ష్మి, వైద్యాధికారులు, వైద్యులు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నక్షకు ఉన్న పానాది,అక్రమణకు గురి

అధికారులు ఎం చేస్తున్నట్టు..?

ప్రభుత్వఅధికారులారా నాయకులారా

పంటలు పండించే రైతన్నల గురించి ఆలోచించండి





**బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 5 :** బజార్ హత్నూర్ మండలం నుంచి గుట్ట ప్రాంతం వెళ్ళుటకు నక్షకు ఉన్న బాట (ఎడ్లబండి బాట )ఆక్రమణకు గురి అవుతున్నది. అయిన దీని గురించి పట్టించుకునే వారు లేరా? ఇంతకీ అధికారులు ఎం చేస్తున్నారని పలువురుప్రశ్నలు వేస్తున్నారు.పశువుల మందలు, మేకలు, గొర్రెలు రాకపోకలు చేయుటకు పెద్దలనాటి నుంచి ఈ గుట్ట పానాదికి రెండు గొలుసుల పెట్టు పానాది ఉండేది. బజార్ హత్నూర్ మండల కేంద్రం లోని ప్రభుత్వ ఆసుపత్రి పక్కనుంచి పడమటి వైపు సుమారు 4 కిలోమీటర్లు దూరం వరకు ఈ పానాది ఉంది. కానీ పొడవు తో పాటు వెడల్పు కూడా రెండు గొలుసుల వెడల్పు ఉండాలి. ఒక గొలుసు అంటే 33 ఫీట్స్ దూరం అన్న మాట రెండు గొలుసులు అంటే 66 ఫీట్స్ 33/33అంటే ఒక గుంట 33/66అంటే రెండు గుంటలు రెండు గుంటలు వెడల్పు ఉండాలి అన్న మాట. రెండు గుంటలు కాదు కదా ఒక గుంట వెడల్పుకూడాఉం డనిపిస్తోంది.గుట్ట వరకు ఎక్కడ పడితే అక్కడ అప్పట్లో, ఇప్పట్లో కూడా పానాదిలో మొరం తవ్వకాలు చేయటంతో గోయిలు ఏర్పడి రాకపోకలు చేయుటకు ఇబ్బంది ఏర్పడుతుందని ఆ ప్రాంతం వైపు వెళ్లే రైతు సోదరులు వాపోతున్నారు. పానాది పక్కన గల వ్యవసాయభూములు ఉన్న రైతు సహోదరులు కొందరు పానాది కిందకు జరుగుతూ కంచె నిర్మాణం చేయుట, చెట్లు నాటి అవి కొద్దిగా పెరుగగానే ఆ చెట్టు మొదలు వరకు భూమి తమదే అని అక్రమంగా ఆక్రమణ చేయుట, రాళ్ళను అడ్డంగా పేర్చి కర కట్టలు నిర్మించి అటు వైపు దూరం పొలంకు వెళ్లే తోటి రైతు సోదరులకు తీవ్ర ఆటంకాలు చేయడం పరిపాటుగా మారింది అని పలు ఆరోపణలు వచ్చాయి. ఎందుకంటే అటువంటి వ్యక్తులను అడిగేవారు లేదు. కొంతమంది అడిగితే మీసొంత సొమ్మేమ్ పోయింది. అడిగిన వారికి హక్కేలేదన్నట్లు ఆ ఆక్రమణదారులవ్యవహారం ఉంది.రెవిన్యూ అధికారులు అసలు ఈ పానాది పట్టించుకోలేదు. ఒకప్పుడుఈరహదారి గుండా మహారాష్ట్ర లోని రాంపూర్, అందుబోరి, పోతారెడ్డి, పాటోదా లాంటి గ్రామంకు కాలినడకన మనుషులు విరివిగా రాకపోకలు చేసేవారు. ప్రస్తుతం పశువుల కు, మనుషులకు వెళ్ళుటకు ఈ పానాది ఉంది. వ్యవసాయం చేయుటకు పోవచ్చు కానీ వర్షం కురిసిన సమయంలో మనుషులు కూడా నడవలేరు. ఎందుకంటే ఈ పానాది గుండా నిరంతరం నీరు ప్రవహించడం విపరీతంగా మట్టి, చెత్త చెదారం పేరుకొని ఉంటది. ప్రధానంగా వ్యవసాయం చేయుటకు వీలులేక చాలా మంది ఇబ్బందిగా అతి కష్టం తో నెట్టు కొని పంటలు పండించాలి. ఇకనైనా ఈ ప్రాంతం వైపు వెళ్లే రైతులకు, బాటసారులకు,తదితరులకు న్యాయం చేయుటకు రెవిన్యూ అధికారులు చొరవ చేసికొని నక్ష ప్రకారం గుట్ట పానాదిని కొలతలు చేసి ఆక్రమణ గురి అయిన పానాది రక్షి%శీ%చాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

# సోషల్ మీడియాలో వస్తున్న తప్పుడు ప్రచారాలను నమ్మొద్దు

-బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ చొరవతోనే నియోజకవర్గానికి రూ. 15 కోట్లు మంజూరు

-బీఆర్ఎస్ సోషల్ మీడియా నాయకుడు మజర్




**బోథ్, ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి) :** బోథ్ నియోజకవర్గ అభివృద్ధి కొరకు అహర్నిశలు కష్టపడుతూ ప్రతిపక్షంలో ఉండి ప్రభుత్వంతో కోట్లాడి ఒప్పించి నియోజకవర్గ అభివృద్ధికి సీఆర్ఆర్,ఎస్సి సబ్, ప్లాన్ నిధులను జీవో నం. 78 లో భాగంగా రూ. 10 కోట్లు అదేవిధంగా ఎస్ టి ఎస్ డి ఎఫ్ గ్రాంట్లో భాగంగా రూ. 5 కోట్లు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ చొరవతో మంజూరు అయ్యాయని బీఆర్ఎస్ సోషల్ మీడియా నాయకులు మజర్ బుధవారం తెలిపారు. అభివృద్ధిని ఓర్వలేకనే కాంగ్రెస్ కార్యకర్తలు సోషల్ మీడియాలో తప్పుడు లెటర్ పెట్టి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఎద్దేవా చేశారు. ప్రజలచే ఎన్నుకోబడిన ఎమ్మెల్యే ప్రమేయం లేకుండా నిధులు మంజూరు కావని ఇంగిత జ్ఞానం లేకుండా ఒక లెటర్ ను సృష్టించేసి తమాషా చేస్తున్నారని అలాంటి తప్పుడు లేటర్లను ప్రజలు నమ్మొద్దని అన్నారు. గత సంవత్సరంలోనే ఎమ్మెల్యే ప్రభుత్వానికి నివేదికలు అందించారని ఎమ్మెల్యే సిఫార్సుతోనే ఎమ్మెల్యే పెట్టిన పనులే నేడు మంజూరు అయ్యాయని తెలిపారు. ప్రజాక్షేత్ర ంలో ప్రజలచే ఎన్నుకోబడిన వారిని అగౌరపరచడం కాంగ్రెస్ పార్టీకి ముందు నుంచే అలవాటని మండి పడ్డారు. ప్రజలకు అనుమానం ఉంటే అధికారులను అడగవచ్చని ఇలాంటి తప్పుడు ప్రచారాలను నమ్మి మోసపోవద్దని అన్నారు. రానున్న రోజుల్లో నియోజకవర్గ అభివృద్ధికి మరిన్ని నిధులు తేవడంలో మన ఎమ్మెల్యే అనిల్ జాధవ్ కీలక పాత్ర పోషించనున్నారు అని తెలియజేశారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేస్తుంటే కాంగ్రెస్ ఓర్వలేకనే కార్యకర్తలతో ఇలాంటి చిల్లర ప్రచారాలకు తెర తీస్తుందని అన్నారు.

# అక్రమ రేషన్ బియ్యం పట్టివేత...



**బెజ్జూర్ ఫిబ్రవరి5(ప్రజాజ్యోతి) :**మండలంలోని కుంటల మానేపల్లి బస్టాఫ్ దగ్గర బుధవారం లుంబిని గ్రామానికి చెందిన బడికే అంజన్ కూమార్ టీవీఎస్ ఎక్సెల్ బండి పై అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తుండగా పట్టుకున్నట్లు కేసు నమోదు చేశామని ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు

# వర్గీకరణలో మాలలకు న్యాయం జరిగే వరకూ పోరాటం ఆగదు

వాంకిడి తాసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన మాల నాయకులు




**వాంకిడి, పీబ్రవరి 05( ప్రజా జ్యోతి ):** వాంకిడి మండలం దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ నిర్వహించి మాలలకు తీరని అన్యాయం చేశారని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మాదిగలకు ఏకపక్ష న్యాయం చేసిందని,భారతీయ బౌద్ధ మహాసభ, అంబేద్కర్ సంఘం,సిద్ధార్థ యువజన సంఘాలు తీవ్రంగా అక్షేపించాయి. బుధవారం రాష్ట్ర ప్రభుత్వ చర్యలకు నిరసనగా వాంకిడి మండల కేంద్రంలో ని జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ బిజెపి పార్టీకి ఓటు వేసి గెలిపించిన వారికి కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం వత్తాసు పలుకుతుందని అదే కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి రాష్ట్రంలో అధికారంలోకి రావడం కోసం కృషిచేసిన మాలలకు మాత్రం తీవ్ర అన్యాయం చేసిందని ఆరోపించారు మాలలకు జరిగిన ఈ అన్యాయానికి బదులు తీసుకొని రానున్న స్థానిక ఎలక్షన్లలో మాలల తడాఖా చూపించాలని,మాలాలు ఐక్యంగా ఉండి కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. మాలలకు న్యాయం జరిగే వరకూ పోరాటం కొనసాగిస్తామని, రాజ్యాంగ బద్ధంగా రిజర్వేషన్ల వర్గీకరణ నిర్వహిస్తే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని , ఎస్సీ వర్గీకరణ కమిషన్ మాదిగల పక్షపాతంగా వవ్యహరించిందని నిస్పక్షపాతంగా విచారణ జరపలేదని ఈ సందర్భంగా వారు ఆరోపించారు రాష్ట్రంలో దాదాపు 35 నుండి 50 లక్షల మాలల ఓటు ఏకపక్షంగా కాంగ్రెస్ పార్టీకి వేసినా ఆ పార్టీ తరఫున మాలలకు ఒరిగింది ఏమీ లేదని పైగా ఆ పార్టీ తీరని అన్యాయం చేసిందని వారు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధమసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహల్కార్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంఘం మండల,ప్రధాన కార్యదర్శి దుర్గం సునీల్,ఉపాధ్యక్షులు దుర్గం హంసరాజ్, సమాజ అధ్యక్షులు మహాత్మా రాజేంద్రప్రసాద్, బౌద్ధ పాసక్ పాండుజి జాడే, అంబేద్కర్ సంఘం నాయకులు దుర్గం పెంటూ, రోషన్ ఉప్రే ,అరుణ్ మహల్కార్, రా%శీ%తెంకే ప్రతాప్,రమేష్,మనోజ్ దుర్గం,దీపక్,కార్తీక్, నాగ్సేన్,దీపు రత్న,నూతన్, జయపాల్,దుర్గం చింటూ, బావంత్,రాజేశ్వర్, రాకేష్, రాందాస్,భీమ్ రావు,చంద్రమని, దుర్గం పొంచాలు తదితరులు పాల్గొన్నారు.




# బీసీ కుల గణన బూటకపు సర్వే

## – బీసీ కులాల ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ ఎం ఎం గౌడ్



**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి ప్రతినిధి) :** తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించిన బీసీ కులగనున సర్వే రిపోర్ట్ పూర్తిగా బూటకపు సర్వే గా అభివర్ణిస్తూనామని బీసీ కులాల ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ ఎంఎం గౌడ్ అన్నారు బుధవారం అచ్చంపేటలో బిఎల్పి పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం చేపట్టిన సమగ్ర సర్వేలో 2014లో 51 శాతం గా ఉన్న బీసీల సంఖ్యను ప్రస్తుత ప్రభుత్వం విడుదల చేసిన సర్వేలు 46 శాతానికి కుదించటం పట్ల దుర్మార్గమైన చర్యగా దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం.. అగ్రకులాల సంఖ్యను రెట్టింపు చేసి బీసీ ఎస్సీ ఎస్టీల సంఖ్యను గణనీయంగా తగ్గించి చూపడం హేయమైన చర్యగా అభివర్ణిస్తునాము తెలంగాణలో సమగ్రంగా చేయని సర్వే దేశవ్యాప్తంగా కాంగ్రెస్ సర్వే చేస్తా అంటే నమ్మడం ఎలా అని ప్రశ్నిస్తున్నాంమొత్తం బీసీల సంఖ్య గత పది సంవత్సరాల నుండి పెరగాలి కానీ తగ్గుతుందా ఈ సంఖ్యను తగ్గించి రిజర్వేషన్లు కుదించి ఆగ్రకులాల సంఖ్య ఎక్కువగా చూయించి రిజర్వేషన్లను బీసీలకు రాకుండా చేసే కుట్ర దాగుందని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని విమర్శించారు అసలు హైదరాబాదులో సర్వే చేయలేదన్నారు ప్రస్తుతం నడుస్తున్నది ప్రజా పాలన కాదని, రెడ్డి పాలనని ,అగ్ర కులపాలన అని మొత్తం రెడ్లతో అసెంబ్లీ శాసనమండలి నిండిపోయిందని బీసీలకు స్థానం లేదని విమర్శించారుప్రభుత్వ విడుదల చేసిన సర్వే రిపోర్టు కాపీలతో రాష్ట్ర వ్యాప్తంగా తగలబెడతామని తక్షణమే తిరిగి హైదరాబాద్ తో సహా రీసర్వే చేసి అప్పుడే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ ఎలిమినేటి శ్రీశైలం గారు మహబూబ్నగర్ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా గౌరవ అధ్యక్షులు శ్రీ పంబలి బాలసుబ్రమణ్యం నాగయ్య గారు శ్రీరామ్ గారు తదితరులు పాల్గొన్నారు.

# పటిష్టమైన భద్రత నడుమ ఈవీఎంల గోదాము

## – పోలీసుల పర్యవేక్షణలో నిరంతరం నిఘా
## – జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి





**వనపర్తి, ఫిబ్రవరి 05 (ప్రజా జ్యోతి):** జిల్లాలోని ఈవీఎంల గోదాము పటిష్టమైన భద్రత నడుము ఉందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పేర్కొన్నారు. బుధవారం కలెక్టర్ ఈ.వి.యం గోదాము నెలవారీ తనిఖీలో భాగంగా అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు తో కలిసి పరిశీలించారు. జిల్లా కేంద్రలోని ఈవీఎంల గోదాము పోలీసుల పర్యవేక్షణలో నిరంతర నిఘాలో ఉందన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ గోదాం దగ్గర నిత్యం విధులు నిర్వహిస్తున్న పోలీసుల వివరాలు అడిగి రిజిస్టరును పరిశీలించారు. గోదాము వద్ద సీసీ కెమెరాలతో పర్యవేక్షణ గురించి సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ మోడల్ ఇల్లు పరిశీలనరాష్ట్ర ప్రభుత్వం ప్రతి మండలానికి ఒక మోడల్ ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేయాలని సూచించిన నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ మోడల్ హౌస్ ను కలెక్టర్ పరిశీలించారు. ఇందిరమ్మ మోడల్ హౌస్ ను ఎంత విస్తీర్ణంలో నిర్మిస్తున్నారు? అని ప్రశ్నించగా.. హౌసింగ్ డిఈ బదులిస్తూ 23ꭓ20 విస్తీర్ణంలో, రూ. 5 లక్షల వ్యయంతో, సింగిల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మిస్తున్నట్లు చెప్పారు. కాగా మోడల్ హౌస్ నిర్మాణంలో నాణ్యత ప్రమాణాల విషయంపై కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, జడ్పీ డిప్యూటీ సీఈఓ రామమహేశ్వర్, హౌసింగ్ డిఇ విటోబా, తహసిల్దార్ రమేష్ రెడ్డి, ఇతర సిబ్బంది కలెక్టర్ వెంట ఉన్నారు.

# డి.నారాయణను సన్మానించిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి



**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 05(ప్రజా జ్యోతి):** బీజేపీ జిల్లా పార్టీ అధ్యక్షునిగా రెండవ పర్యాయం నియమితులైన డి.నారాయణ ను మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కొమ్ము చెన్నకేశవులు ఆధ్వర్యంలో ఆత్మీయ సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో కొమ్ము చెన్నకేశవులు మాదిగ,ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు. గంధం గట్టయ్య మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా అనుబంధ సంఘాల సమన్వయకర్త. మీసాల నాగరాజు, మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి. విష్ణు మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వేరుశనగ రైతుల ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం

## మార్కెట్ యార్డును కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 05(ప్రజా జ్యోతి):** జిల్లాలో వేరుశనగ రైతుల ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి చెప్పారు. బుధవారం చిట్యాల సమీపంలో ఉన్న వ్యవసాయ మార్కెట్ యార్డును కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. మార్కెట్ యార్డుకు నిత్యం ఎంతమంది రైతులు వేరుశనగ పంటను తీసుకొస్తున్నారు, వారికి ఏ విధమైన ధర లభిస్తుందని మార్కెటింగ్ అధికారిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. రైతులతో కలెక్టర్ మాట్లాడుతూ వేరుశనగ అమ్మకంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగారు. రైతులు బదులిస్తూ వాతావరణం అనుకూలించక ఈ ఏడాది వేరుశనగ నాణ్యత లోపించిందని బదులిచారు. అంతేకాకుండా తమకు మంచి ధర దక్కడం లేదని, తమ పంటకు మంచి ధర కల్పించి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. గత ఏడాది వనపర్తి మార్కెట్ యార్డులో వేరుశనగకు మంచి ధర లభించిందని, అదే మాదిరి ఈ ఏడాది కూడా మంచి ధరకు కొనుగోలు చేస్తే తమకు మేలు జరుగుతుందని రైతులు కలెక్టర్ కు విన్నవించారు. కలెక్టర్ స్పందిస్తూ వేరుశనగ రైతుల ఇబ్బందులను, వారికి మంచి ధర కల్పించే అంశంపై ప్రభుత్వానికి నివేదిస్తామని చెప్పారు. వనపర్తి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మార్కెటింగ్ అధికారి స్వరణ్ సింగ్, ఇతర అధికారులు, రైతులు, ట్రేడర్లు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# ముత్తూట్ ఫైనాన్స్ కార్యాలయం ప్రారంభోత్సవం



**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 05(ప్రజా జ్యోతి):** జిల్లా కేంద్రంలో వల్లబ్ నగర్ 33 వ వార్డులో ముత్తూట్ ఫైనాన్స్ నూతన కార్యాలయ్యన్ని బిల్డింగ్ ఓనర్ కొండ జగన్మోహన్ రెడ్డి దంపతులు,మాజీ కౌన్సిలర్ ఉంగ్లం తిరుమల్ చేతుల మీదుగా ప్రారంభించారు. వనపర్తి ప్రజలకు విశేషమైన సేవలు గోల్డ్ లోన్లు ఇచ్చి సేవ చేయడానికి విచ్చేసిన ముత్తూట్ ఫైనాన్స్ కార్యాలయం మా ప్రాంతానికి రావడం వనపర్తి అభివృద్ధికి దోహదపడుతుందని,ప్రజలకు మరింత సేవలు అందించాలని కార్యక్రమం ఉద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాది కొండా రాజేశ్వర్ రెడ్డి, కొండా శ్రీను, సూర్య, శ్రీను, దండు శీను, బ్యాంక్ యజమాన్యం కన్స్యూమర్స్ పాల్గొన్నారు.

# విద్య బోధించేందుకు యాక్షన్ ప్లాన్ తయారు చేయాలి

## గణేష్ సింగ్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు



**(ప్రజా జ్యోతి) ప్రతినిధి/ఫిబ్రవరి/5/2025 :** కృష్ణ మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాల మురహరిదొడ్డిను, గుడెబల్లూరు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గణేష్ సింగ్ ఆకస్మికంగా పర్యవేక్షించారు. భాగంగా 4వ తరగతి తెలుగు భోదిస్తున్న తరగతిని చూసి పరిశీలించారు. ఇందులో నేను గోదావరి అనే పాఠమును విని పిల్లలతో ఇంటరాక్ట్ అయి వారితో బోర్డుపై రాసిన పదాలను అడిగి సమాధానాలను రాబట్టి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల ఉపాధ్యాయులకు చేసిన సూచనలు, ప్రతి ఉపాధ్యాయుడు సబ్జెక్టుల వారీగా 40 రోజుల యాక్షన్ ప్లాన్ ను ఉంచుకోవాలి. విద్యార్థులు రోజు తెలుగులో ఒకటి లేదా రెండు పేరా గ్రాఫ్ లు ఇంటిదగ్గర నేర్చుకోవాలి. బేస్ లైన్ మరియు మిడ్ లైన్ మార్కులను ఆన్లైన్ లో నమోదు చేయండి. 40 రోజుల యాక్షన్ ప్లాన్ ఆధారంగా రెండవ 45 నిమిషాలు అమలు చేయండి. టీచింగ్ డైరీని ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు తప్పనిసరిగా వ్రాయాలి, ఖచ్చితంగా వర్క్ షీట్స్ ను విద్యార్థులతో పూర్తి చేయించాలి. తరగతి గది బోధన సమయంలో టిఎల్ ఎమ్, ను ఉపయోగించాలి. ఒక పీరియడ్ తప్పకుండా గ్రంథాలయానికి కేటాయించాలి. అదేవిధంగా వంటగది,మధ్యాహ్న భోజనం నాణ్య తను పరిశీలించి వారికి సూచనలు చేయడం జరిగింది, అని అన్నారు,ఇట్టి సమావేశంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈరన్న ఉపాధ్యాయులు, యంఆర్. అజయ్,కుమారి ఆకాంక్ష, తదితరులు పాల్గొన్నారు.

# వట్టెం వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న అనంత నర్సింహారెడ్డి



**నాగర్ కర్నూల్,ఫిబ్రవరి 5 ప్రజా జ్యోతి :** బిజినపల్లి మండల పరిధిలోని వట్టెం వెంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం స్వామివారి నిత్యారాధన బలిహోమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ బార్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు అనంత నర్సింహారెడ్డి పెళ్లి రోజు సందర్భంగా గోపూజ,ఆయుష్ హోమం,నిర్వహించారు. అనంతరం అనంత నరసింహారెడ్డి మాట్లాడుతూ తమకుల దైవమైన వెంకటేశ్వర స్వామిని ప్రతి సంవత్సరం దర్శించుకుంటాననివట్టెం ఎంతో మహిమాన్వితగల క్షేత్రమని కోరిన కోరికలు తీర్చే స్వామిగా విరజిల్లుతున్నారని,ప్రజలు భక్తులు పండుగప్పుడే కాకుండా పెళ్లిరోజు,పుట్టినరోజు దర్శిస్తున్నారని. నిత్యం అర్చన కార్యక్రమాలు శాస్త్రోక్తంగా ప్రధాన ఆచార్యులు ప్రసాద్ స్వామి ఆధ్వర్యంలో దేవస్థానం అర్చక బృందం నిర్వహిస్తున్నారని అన్నారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తల మండలి అధ్యక్షుడు సందడి ప్రతాపరెడ్డి అనంత నర్సింహారెడ్డి దంపతులను పూలమాలలతో సత్కరించారు.

# ఘనంగా మైనారిటీ సెల్ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు



**అడ్డాకుల, ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ పార్టీ దేవరకద్ర నియోజకవర్గం మైనార్టీ సెల్ అధ్యక్షులు షఫీ అహ్మద్ జన్మదిన వేడుకలను బుధవారం అడ్డాకుల మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తోట శ్రీహరి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కొండ జగదీశ్వర్, నాయకులు దశరథ రెడ్డి, రవీందర్ రెడ్డి, వేగనాథ్, హనుమంతు, రాములు, శేఖర్, శ్రీనివాసులు గౌడ్, బుచ్చన్న, జగదీశ్వర్ చారి, ప్రేమ్ కుమార్, మోహన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ ఉమామహేశ్వర డిగ్రీ కళాశాలలో విజయవంతమైన జాబ్ మేళా




## కళాశాల ప్రిన్సిపాల్ రవిపరంగి

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి ప్రతినిధి) :** నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లోని బల్మూరు మండలం కొండనాగుల గ్రామం లో ఉన్న శ్రీ ఉమామహేశ్వర డిగ్రీ కళాశాల లో బుధవారం ఫాక్స్ కాన్ కంపెనీ హైదరాబాద్ మరియు టి ఎస్ కే సి సంయుక్త ఆధ్వర్యంలో జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించగా, ఈ జాబ్ మేళాలో రెండు వందల మంది జాబ్ మేళాలో పాల్గొనగా అందులో 156 మంది ఉద్యోగమునకు అర్హత సాధించగా అందులో పురుషులు71 మంది ఉండగా మహిళలు 85 మంది అర్హత సాధించారని కొండా నాగుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రవి ఫిరంగి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో మరెన్నో కంపెనీలతో ఉమామహేశ్వర డిగ్రీ కళాశాలలో జాబ్ మేళాలు నిర్వహించి ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా తమ ప్రయత్నాలు కొనసాగిస్తామని ఈ సందర్భంగా ఆయన వివరించారు. అదేవిధంగా ఈ ప్రాంతా నిరుద్యోగులకు కంపేనీల యాజమాన్యాలతో వారిదిగా ఉంటూ ఈ ప్రాంతానిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని తమ అభిమతం ప్రిన్సిపాల్ రవిపరంగి వ్యాఖ్యానించారు. ఈ జాబ్ మేళా కార్యక్రమానికి విజయవంత కావడానికి సహకరించిన కళాశాల ఆధ్యాపక ఆద్యపాకేతర సిబ్బందికి టి ఎస్ కే సి తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్టు కొండనాగుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రవి తెలిపారు. నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమంలో సిబ్బంది నిరుద్యోగులు కంపెనీ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు

# కులగనన నివేదికతో అన్ని వర్గాలకు సమాన ప్రాధాన్యం

## మఖ్తల్ లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి ఫిబ్రవరి 05 (ప్రజా జ్యోతి):** సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రవేశపెట్టిన కుల గణన రిజర్వేషన్ల అంశంపై చర్చ సందర్భంగా మఖ్తల్ నియోజకవర్గం శాసన సభ్యులు డాక్టర్ వాకిటి శ్రీ హరి బీసీ కులగననకు బల పరిచిన సందర్భంగా మఖ్తల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎమ్మెల్యే హర్షం వ్యక్తపరచడం జరిగింది. బుధవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రజా ప్రభుత్వము తీసుకున్న నిర్ణయానికి హర్షం వ్యక్తపరుస్తూ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి ప్రజా ప్రభుత్వానికి పెద్ద ఎత్తున జేజేలు పలుకుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డికి మంత్రి వర్గానికి ధన్యవాదాలు తెలియజేస్తూ బాణాల సంచా కాల్చి మిఠాయిలు పంచుతూ సంబరాలు జరుపుకున్నారు. అత్యంత ప్రాధాన్యం ఉన్న కులగనన సర్వేను మరింత పకడ్బందీగా నిర్వహించడమే కాకుండా అసెంబ్లీలో ప్రవేశపెట్టి దానికి అధికారిక ముద్ర కల్పించిన సీఎం రేవంత్ రెడ్డి చరిత్రలో నిలిచిపోతారని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. కుల గణన%ఊ% ఎస్సీ వర్గీకరణ సర్వేతో రాష్ట్రంలోని అన్ని కులాలకు ఎంత మేరకు ప్రాధాన్యం ఉందో అందరికీ తెలియజేశారని ఈ సందర్భంగా అన్ని కులాలకు జనాభా ప్రాతిపదికన ప్రాతినిధ్యం కల్పించే దిశగా ఈ నివేదిక దోహద పడుతుందని అన్నారు. 2011 జనాభా లెక్కలు తప్ప మిగతా ఇలాంటి సర్వేకు అధికారికముద్రలేదని.. సీఎం రేవంత్ రెడ్డి గారు చేపట్టిన కులగన సర్వేకు మాత్రమే అధికారికమైనదని దీనికి ప్రజా ప్రభుత్వ ఆమోదముద్ర ఉందని అన్నారు. దేశంలోనే కుల గణన సర్వే ను చేపట్టి.. దానిని అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదముద్ర వేయించిన తొలి రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని.. తొలి సీఎం రేవంత్ రెడ్డి అని ఆయన చరిత్రలో నిలిచిపోతారని కొనియాడారు. భవిష్యత్తులో కులగనన సర్వే విషయంలో తెలంగాణ రాష్ట్రం ఒక బెంచ్ మార్కుగా మిగతా అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మక్తల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని నరేంద్ర మోడీకి క్షీరాభిషేకం



**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 5 (ప్రజాజ్యోతి):** ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో రూపొందించిన 2025 -26 వార్షిక బడ్జెట్ లో రూ.12 లక్షల వార్షిక ఆదాయంపై పన్ను రద్దు చేస్తూ ప్రకటించినందుకు బుధవారం ఖిలావరంగల్ మండల బిజెపి అధ్యక్షులు తాళ్లపెల్లి అర్జున్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ మరియు కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేసి, పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు హాజరై మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు పన్ను వికేంద్రీకరణ వాట రూపాయలు 27,000 కోట్ల నుండి 30,000 కోట్లకు పెరిగింది. తెలంగాణ రాష్ట్రానికి రూ. 1.5 లక్షల కోట్ల వడ్డీ లేని రుణ పథకం అందించారు. రూ. 10,000 కోట్ల అర్బన్ ఛాలెంజ్ ఫండ్ - హైదరాబాద్ వంటి నగరాలకు ప్రయోజనం చేకూరుస్తుంది. సింగరేణికి రూ 1,650 కోట్ల పెట్టుబడి అనుమతులు కేంద్రం ఇచ్చింది. ప్రజలలో కాంగ్రెస్ పై వచ్చిన వ్యతిరేకతను కప్పిపుచ్చుకోవడానికి కొత్త నాటకానికి తెరపేపిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖిలావరంగల్ మండల కౌన్సిల్ మెంబరు ఎల్లబోయిన చెంద్రమోహన్ మరియు జిల్లా నాయకులు ఇనుముల అరుణ్, అంకాల జనార్ధన్, కర్నె రవీందర్, బక్కి రంజిత్, శ్రీ రామోజు మోహనాచారి, అరె కార్తీక్, తాళ్లపెల్లి రమేష్, గౌడిశాల సూరజ్, సుంకరి రాజు, ఎండీ జమీల్, కడారి రాజు, తోటకూరి రాజు, బీజేపీ డివిజన్ అధ్యక్షులు కర్నె వాసుదేవ్, ఎర్రగొల్ల రాజ్ కుమార్, చాపల నాగరాజు, ఇమ్మడిశెట్టి కిషన్, ముత్తినేని విజయచందర్, గాద రాకేష్, తంగెళ్ళ శివ, బోయిని రాజు, మహిళా నాయకురాళ్ళు రేపల్లె స్వర్ణజా, నిహారిక, తోటకూరి రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూస్తాం:ఎస్ఈ నరేష్

- మండల స్థాయిలో విద్యుత్ సమస్యలపై సమీక్ష
- సోలార్ విద్యుత్ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది
- రెండు నుండి మూడు కోట్ల వరకు బ్యాంకు రుణాలు
- రెండు నుండి నాలుగు ఎకరాలలో ఏర్పాటు చేస్తే లక్షల్లో ఆదాయం
- పలు సమస్యలపై ఫిర్యాదులు చేసిన వినియోగదారులు
- పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చిన అధికారులు



**మరిపెడ,ఫిబ్రవరి05(ప్రజాజ్యోతి):** వేసవికాలం దృష్ట్యా విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చూస్తామని,క్షేత్ర స్థాయిలో ఓవర్ లోడు లోవోల్టేజ్ సమస్యలు ఉత్పన్నమైతే వెంటనే అధికారులకు తెలియజేయాలని విద్యుత్ శాఖ ఎస్ఈ నరేష్ అన్నారు.బుధవారం మరిపెడ మండల కేంద్రంలోని భార్గవ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన విద్యుత్ సమస్యల పరిష్కార వేదికలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.తొలుత డివిజన్ పరిధిలో నూతనంగా బదిలీపై వచ్చిన విద్యుత్ అధికారులు,జేఎల్ఎంలు,సిబ్బందిని పరిచయం చేసుకొని అనంతరం వినియోగదారుల ఫిర్యాదులు స్వీకరించారు.వేసవి కాలంలో గృహ వినియోగదారులకు విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరాల హెచ్చుతగ్గులు లేకుండా చూస్తామన్నారు.అదేవిధంగా పట్టణాల్లో నిరంతర విద్యుత్తు నాణ్యమైన విద్యుత్తు పరిశ్రమలకు వినియోగదారులకు అందించేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ క్షేత్రాలకు సంబంధించి మరమ్మతులను ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటును కొత్త లైన్లు పునరుద్ధరణను పరిశీలించాలనిసూచించారు.వినియోగదారుల నుంచి వచ్చిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించేలా చూడాలన్నారు.క్షేత్రస్థాయిలో జేఎల్ఎంలు,విద్యుత్ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు.అదేవిధంగా సాగుకు యోగ్యం కాని భూముల్లో సోలార్ విద్యుత్తు ఉత్పత్తి కేంద్రం ఏర్పాటు చేసుకోవాలని, 2 ఎకరాలు,4 ఎకరాలు చొప్పున సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకోవాలని 80 శాతం బ్యాంకు రుణం మంజూరు అవుతుందన్నారు.ఆసక్తి కలిగిన రైతులు విద్యుత్ శాఖ అధికారులు సంప్రదించి వివరాలుఅందించాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగేందర్ రెడ్డి, అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి, కేసముద్రం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెదబోయిన ఐలమల్లు,ప్రధాన కార్యదర్శి గుగులోతు రవి నాయక్,కాంగ్రెస్ నాయకు లుషేక్అఫ్జల్,మాలోతు భీకు నాయక్,అజ్మీర శీను,కుడితి నరసింహారెడ్డి,వీసారపు శ్రీపాల్ రెడ్డి, విద్యుత్ డీఈ మధుసూదన్,ఏడిఈ అజయ్,ఏఈలు పావని,నవ్య,లైన్ మెన్,సిబ్బంది,రైతులు తదితరులు, పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ పట్టణ కమిటీ ఎన్నిక



**మరిపెడ,ఫిబ్రవరి05(ప్రజాజ్యోతి):** ఎమ్మార్పీఎస్ మరిపెడ పట్టణ కమిటీని ఈరోజు మండల కన్వీనర్ ఎడెల్లి పరశురాములు ఆధ్వర్యంలో మండల కమిటీ అధ్యక్షులు అయినాల వెంకన్న గారి సహకారంతో బుధవారం పట్టణ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షులుగా భాషిపంగు వీరబాబు,ఉపాధ్యక్షులు గా సోమారపు రమేష్,కార్యదర్శి గా భాషిపంగు సునీల్,కోశాధికారి గా ఎడెల్లి వెంకటేష్, సహాయ కార్యదర్శిగా జినక సతీష్, సహాయ కోశాధికారిగా భాషిపంగు విజయ్,ప్రచార కార్యదర్శిగా భాషిపంగు గణేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.వీరంతా మాదిగ ఉప కులాలని అందరినీ కలుపుకొని పనిచేస్తామని ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని,మాదిగ జాతి అభ్యున్నతి కోసం మాదిగలకు ఎక్కడైనా అన్యాయం జరిగితే ముందుండి పోరాడుతామని,అలాగే మాదిగ జాతి లో ప్రతి ఒక్కరు కూడా ముందుండి నడిచి ఈ యొక్క ఉద్యమాన్ని ఉధృతం చేసి ఏబిసిడి వర్గీకరణ జరిగేంతవరకు కూడా ప్రతి ఒక్క మాదిగ బిడ్డ ముందుండి నడవాలని పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 7 తారీఖున జరిగే "లక్షల డప్పులు - వేల గొంతుకలు" కార్యక్రమాన్ని ప్రతి మాదిగ జాతి బిడ్డ డప్పు సంకనేసుకొని నగరం నడిబొడ్డులోకి వచ్చి మాదిగ జాతి బిడ్డలు తండోపతండాలుగా వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ బాధ్యులు శాగంటి రమేష్,పోలెపాక ప్రవీణ్,ఇరుగు రవీందర్ లు మరిపెడ పట్టణ మాదిగ యువకులు మరియు గ్రామ పెద్దలు ఎడెల్లి సైదులు,మట్టే కాటయ్య, భాషిపంగు రవికాంత్,బాసిపాంగు లక్ష్మయ్య,బాసిపంగు శ్రీరాములు, భాష పొంగు శ్రీను, ఎడెల్లి ఇద్దయ్య,ఎడెల్లి రవి,ఎడెల్లి సత్యనారాయణ,భాషిపంగు సురేష్,బాసిపొంగు కృష్ణ,అంబేద్కర్ యూత్ అధ్యక్షులు బాష్పంగు రంజిత్, ఇరుగు హరీష్,మట్టె జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించడం పట్ల హర్షం

మండల బీసీ సెల్ అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ



**మంగపేట, ఫిబ్రవరి 05(ప్రజా జ్యోతి ):**కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల ముందు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చినప్రకారం మాట నిలుపుకుందని మంగపేట మండల బీసీ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముత్తినేని ఆదినారాయణ అన్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్కకి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ కి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్ కు ముందుగా కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోనే బీసీ కుల గణన చేసి బీసీలకు కాంగ్రెస్ పార్టీ తరపున 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో ఆమోదం తెలుపుతూ నిర్ణయం తీసుకుంది. కేంద్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ కల్పించిన కల్పించకపోయిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు కచ్చితంగా 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని హామీఇచ్చింది.రాష్ట్రంలోని వివిధ రాజకీయ పార్టీలు బీసీలకు ప్రాధాన్యత ఇవ్వకపోయినా కూడా కాంగ్రెస్ పార్టీ మాత్రం బీసీలకు అండగా ఉంటుందని బహిరంగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పటంపట్ల సంతోషం వ్యక్తం చేశారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి మండల కాంగ్రెస్ బీసీ సెల్ మండలం తరుపున హర్షం వ్యక్తపరుస్తూ కాంగ్రెస్ పార్టీ ఒక్కసారి మాట ఇచ్చింది అంటే కచ్చితంగా చేసి చూపిస్తుందని మరొకసారి ప్రజా ప్రభుత్వం నిరూపించింది ఆదినారాయణ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# దేశ స్థితిగతిని మార్చే బడ్జెట్





వికసిత్ భారత్ లక్ష్యం

ప్రధాని మోదీ చిత్ర పటానికి పాలాభిషేకం

**నర్సంపేట/ప్రజాజ్యోతి :** భారతీయ జనతా పార్టీ నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ ఆధ్వర్యంలో నేడు అమరవీరుల స్తూపం దగ్గర నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం ఏర్పాటు చేయడమైనది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పాల్గొని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి అనంతరం మాట్లాడుతూ.ఇది 140 కోట్ల మంది భారతీయుల ఆకాంక్షలు నెరవేర్చే బడ్జెట్. ప్రతి భారతీయుడి కలలను నెరవేర్చే బడ్జెట్ ఇది, ఈ బడ్జెట్ తో పొదుపు, పెట్టుబడులు పెరుగుతాయని ఆశాభావం వ్యక్తంచేశారు.ఈ పద్దు దేశాన్ని వికసిత్ భారత్ వైపు అడుగులు వేయిస్తుందని పేర్కొన్నారు.కానీ ఈ బడ్జెట్ మాత్రం ప్రజల జేబులు నింపేందుకు, సేవింగ్స్ పెంచేందుకు ఉద్దేశించింది" అని పేర్కొన్నారు.కొత్త ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, విశ్వకర్మలు, మహిళలు, స్వయంసహాయక సంఘాలు, ఎమ్మెస్ఎంఇలు, భారీ వ్యాపార సంస్థల అవసరాలు తీర్చేలా ఇండియా పోస్ట్ పనిచేస్తుందని తెలిపారు.50 కోట్ల రూపాయలతో విద్యారంగం కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు. రానున్న ఐదేళ్లలో మెడికల్ కాలేజీలు, ఆస్పత్రులలో వైద్య సీట్లు 75 వేలకు పెంచాలనే లక్ష్యంతో వచ్చే సంవత్సరం కొత్తగా 10వేల అదనపు సీట్లు తీసుకురానున్నట్టు తెలిపారు.ఉచితాల పేరుతో ప్రజలను మాయ చేసే వాళ్లకు కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ కేటాయింపులు మింగుడు పడడం లేదన్నారు. బడ్జెట్ కేటాయింపులు ప్రతిపక్షాలకు, కొన్ని వర్గాలకు భయం కలిగించిందని, అమెరికా డీప్ స్టేట్, చైనా,పాకిస్తాన్, కమ్యూనిస్టులు, నేరగాళ్లు, మాఫియా లకు దేశం అంటే ద్వేషం నింపుకున్న ప్రతి ఒక్కరిని ఈ బడ్జెట్ భయపెట్టిందన్నారు.12 లక్షల వరకూ ఇన్కమ్ టాక్స్ లేదని తెలిసిన కోట్లాదిమంది ప్రజలు ఆనందంలో ఉంటే ప్రతిపక్షాలు మాత్రం ఈ విషయాన్ని జీర్ణించుకోలేక దుఃఖంలో ఉన్నాయన్నారు.ఈ కార్యక్రమంలోరాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వడ్డేపల్లి నరసింహ రాములు,రాష్ట్ర ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు,పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి,ఆబోతు రాజు యాదవ్, నర్సంపేట పట్టణ మాజీ కౌన్సిలర్లు శీలం రాంబాబు,జుర్రు రాజు,బోడ గోల్యా,జిల్లా కౌన్సిల్ సభ్యులు పొదిల్లా రామచందర్, నల్లబెల్లి మండల అధ్యక్షులు తడుక వినయ్, దుగ్గొండి మండల అధ్యక్షులు నేదురు రాజేందర్, ఖానాపూర్ మండల అధ్యక్షులు రాధారపు అశోక్, నెక్కొండ మండల అధ్యక్షులు నాయిని అశోక్, సీనియర్ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్, కూనమల్ల పృథ్వీరాజ్, శీలం సత్యనారాయణ, కొంపెల్లి రాజేందర్, నియోజకవర్గ బిజెపి నాయకులు జూలూరు మనీష్ గౌడ్, వరంగల్ జిల్లా మహిళా మోర్చా నాయకురాలు సూత్రపు సరిత, నర్సంపేట పట్టణ మరియు నియోజకవర్గ బిజెపి నాయకులు, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు, బూత్ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ లో పాల్గొనండి

**మరిపెడ,ఫిబ్రవరి05(ప్రజాజ్యోతి) :** నెహ్రూ యువకేంద్ర ఆధ్వర్యంలో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ ను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులుపిలుపునిచ్చారు. ఫిబ్రవరి7,8 తేదీలలో మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల డివిజన్ కేంద్రంలోని ఆర్జెఆర్ఎం ప్రైవేట్ డిగ్రీ కళాశాల ఆవరణంలో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ నిర్వహించుటకు నెహ్రూ యువకేంద్ర వరంగల్ జిల్లా అధికారి చింతల అన్వేష్,సూపరిండెంట్ బానోతు దేవిలాల్ ఆదేశాల మేరకు ఈ యొక్క ఆటల పోటీలనునిర్వహిస్తున్నారు.క్రీడల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి యువకులకు వాలీబాల్,గ్రూప్ రన్నింగ్,షెటిల్ సింగిల్స్ పోటీలను నిర్వహించడంజరుగుతుంది.యువతులకు కబడ్డీ,గ్రూప్ షటిల్ సింగిల్స్,రన్నింగ్ పోటీలను నిర్వహించడం జరుగుతుంది.ఈ యొక్క ఆటలు ఆడే క్రీడాకారుల వయస్సు18 నుండి 29 వయసు గల యువతి యువకులు పాల్గొనవచ్చని నిర్వాహకులు తెలియజేశారు.కావున మరిపెడ మండల పరిధిలో యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.గెలుపొందిన విన్నర్స్ కిసర్టిఫికెట్,మెడల్స్, మెమొంటోను అందజేస్తారు.కావున క్రీడాకారులు ఎన్రోల్మెంట్ చేసుకోవడానికి కింది నెంబర్లను సంప్రదించగలరు.బానోత్ వీరన్న నాయక్ 9959871432, లునా వత్ అఖిల్ 9652869215 లను సంప్రదించగలరు.

# ఎల్ హెచ్ పీఎస్ డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి గా రవి నాయక్



- కండువా కప్పి నియామక పత్రం అందజేసిన ఎల్ హెచ్ పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు భీమా నాయక్

**మరిపెడ,ఫిబ్రవరి05(ప్రజాజ్యోతి) :** లంబాడి హక్కుల పోరాట సంఘం(ఎల్ హెచ్ పీఎస్)గుగులోతు భీమా నాయక్ చేస్తున్న విరోచితమైన పోరాటాలకు ఆకర్షితుడై మరిపెడ మండల కేంద్రంలో జిల్లా ప్రధాన సలహాదారుడు విష్ణు నాయక్,ఎల్ ఎస్ ఓ జిల్లా అధ్యక్షుడు శివ వర్మ నాయక్ సమక్షంలో రవినాయక్ సంఘంలో సభ్యత్వం తీసుకోవడం జరిగింది.లంబాడీ హక్కుల పోరాట సంఘం చేసే ప్రతి పోరాటంలో ముందుకు నడుస్తానని,నాకు ఇచ్చిన ఈ బాధ్యతను సక్రమంగా నిర్వహించి లంబాడి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తానని,భవిష్యత్తులో జరిగే ప్రతి పోరాటంలో ముందుంటానని రవి నాయక్ తెలియజేశారు.త్వరలో భారీ బహిరంగ సభ సైతం నిర్వహిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఎడలి వెంకన్న,ఎల్ హెచ్ పి ఎస్ మహబూబాబాద్ పట్టణ అధ్యక్షులు సోమోజీ నాయక్ పాల్గొన్నారు.

# ముందస్తు అరెస్టులను ఖండిస్తున్నాం



తెలంగాణ మాల మహా నాడు రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు చిట్టిమల్ల సమ్మయ్య

**మంగపేట,ఫిబ్రవరి 05(ప్రజా జ్యోతి ):**ఎస్సీ వర్గీకరణ బిల్లును శాసనసభ శాసనమండలి ఉభయసాభలలో ఆమోదించిన దానికి వ్యతిరేకంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేసే కార్యక్రమంకు మాల మహా నాడు రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఈ రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేయకుండ మంగపేట మండలం తెలంగాణ మాల మహా నాడు నాయకులను పోలీసులు ముందస్తు అరె స్టులు చేశారు.తెలంగాణ మాల మహా నాడు రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు చిటిమల్ల సమ్మయ్య మాట్లాడుతూ దళితుల ఐక్యతకోసం 20శాతం రిజర్వే షన్లను పెంచాలని డిమాండ్ చేస్తు రాష్ట్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను దగ్ధం చేయకుండా ముందస్తు అరెస్టు చేయడం అప్రజా స్వామికం అని అన్నారు.ముందస్తు అరెస్టు అయిన వారిలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు కర్రీ శ్యాంబాబు, నాయకులు జానపట్ల జయరాజు,కర్రీ శ్రీను,బియ్యం శ్రీను,కూకట్ల శ్రీను,ఉన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.



**రాయపర్తి ,ఫిబ్రవరి 5, ప్రజా జ్యోతి. :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం శివరామపురం గ్రామంలో బుధ వారం రేషన్ డీలర్ చెడుపాక దయాకర్ ఇటీవల మరణించగా వారి చిత్రపటానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, మరియు అనారోగ్యంతో మరణించిన గదారి యాకయ్య పార్థివా దేహానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించినరాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ అనిమిరెడ్డి మాజీ జెడ్పిటిసి రఘుకుమార్ గౌడ్ జిల్లా నాయకులు సుధీర్ రెడ్డి మండల పార్టీ కార్యదర్శి సంతోష్ తదితరులు,మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# పిడిఎమ్ మహిళా శక్తి ఈవెంట్ ప్లానర్ సందర్శించిన లడఖ్ టీమ్



**నర్సంపేట/ప్రజాజ్యోతి :** నర్సంపేటలో మహిళా శక్తి ఆధ్వర్యంలో నితంఇనిస్ట్యూట్ లో శిక్షణ తీసుకొని వ్యాపారం ప్రారంభించిన రావుల మానస "పిడిఎమ్ మహిళా శక్తి ఈవెంట్ ప్లానర్ " ని వారి అభివృద్ధి పనులను సందర్శించిన మన భారతదేశం నుండి కార్గిల్ యందు లడఖ్ అనే ప్రాంతం వారు లడాక్ టీమ్ గా తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో మహిళా అభివృద్ధి కార్యక్రమాలని చూసి అభినందించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు డిపిఎం మేడం నీలవేణి ప్రగతి గ్రామ సంఘ%శీ% అధ్యక్షురాలు కంపెలి వీణ, శివాని, గ్రామ సంఘం సహాయకురాలు ( వివో ఏ ) భాగ్యలక్ష్మి మరియు అరుణ క్లస్టర్ కోఆర్డినేటర్ కె,యాకూబ్ 30 సంఘాల ప్రతినిధులు హాజరైనారులిలడక్ బృందానికి శిక్షణ ఇచ్చిన వారు మరియు తెలుగులో ట్రాన్స్లేషన్ చేసిన వారు ఇసంపెల్లి శ్రీనివాస్ బేతి యాదగిరి సోమ వెంకటరావు ఖమ్మం వారు హాజరైనారు.

# విద్యార్థులు రాణించాలంటే టీచర్ల తో పాటు పేరెంట్స్ కూ బాధ్యత






## కలెక్టర్ ఇలా త్రిపాఠి

## కేంద్రీయ విద్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్

**నల్గొండ, ప్రజా జ్యోతి ప్రతిది:**విద్యార్థులు విద్యారంగంలో పైకి రావడానికి టీచర్లు తో పాటు పేరెంట్స్ కూడా బాధ్యత వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.విద్యాలయ మెనేజ్మెంట్ కమిటీ కార్యక్రమం లో భాగంగా బుధవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని మిర్యాలగూడ రోడ్డులో గల కేంద్రీయ విద్యాలయంను సందర్శించారు. పాఠశాల ప్రిన్సిపాల్, వీఎంసి మెంబర్లు, టీచర్లు, విద్యార్థులు కలెక్టర్ కు స్వాగతం పలికారు. కార్యక్రమం లో భాగంగా ప్రిన్సిపాల్ జి. శ్రీనివాసులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తో విద్యాలయం నందు అకాడమిక్ లో విజయాలు, జరగవలసిన కార్యక్రమాలు, ఎదుర్కొంటున్న ఛాలెంజస్ ను కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాల సిబ్బందిని, విద్యార్థులను అభినందించి అనంతరం మాట్లాడారు. 53వ కెవిఎస్ నేషనల్ స్పోర్ట్స్ మీట్ ఖో ఖో లో మెడల్స్ సాధించిన 5 గురు విద్యార్థినులకు హైదరాబాద్ రీజినల్ ఆఫీసు నుంచి వచ్చిన క్యాష్ ప్రైజ్ ను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో వీఎంసి సభ్యులు శంకరయ్య, అనురాధ, నర్సిరెడ్డి, టీచర్లు ఎ. రవి కుమార్, కె. సందీప్, నెహ్రా పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు ఇద్దరు అభ్యర్థుల నామినేషన్లు



## ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి

**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:** వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్లలో భాగంగా మూడవ రోజైన బుధవారం ఇద్దరు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు నల్గొండ జిల్లా కలెక్టర్, వరంగల్,ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి తెలిపారు. హనుమకొండ జిల్లా, ధర్మసాగర్ మండలానికి చెందిన బంకరాజు స్వతంత్ర అభ్యర్థిగా ఒక సెట్ నామినేషన్ ను, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరఫున మరో సెట్ నామినేషన్ ను దాఖలు చేసినట్లు ఆమె పేర్కొన్నారు. నల్గొండకు చెందిన పన్నాల గోపాల్ రెడ్డి స్వతంత్ర అభ్యర్థిగా ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారని ఆమె తెలిపారు. నామినేషన్ల స్వీకరణ సందర్భంగా అదనపు కలెక్టర్, వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి జే. శ్రీనివాస్ ఉన్నారు.

# మాల మహానాడు ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం





**నార్కట్ పల్లి ఫిబ్రవరి 5 ( ప్రజా జ్యోతి ):** మాల మహానాడు నార్కట్పల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేసిన దానికి నిరసనగా ఈరోజు నార్కట్పల్లి పట్టణ కేంద్రంలో స్థానిక బస్టాండ్ ఆవరణలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా పాల్గొన్న మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు అల్లె పరమేష్ హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా 2011 ఎస్సీ జనాభా ని తీసుకొని వర్గీకరణ చేయడం భావ్యం కాదని ప్రస్తుత లెక్కల ప్రకారం ఎస్సీ వర్గీకరణ చేసి మాలలకు ఏడు శాతం రిజర్వేషన్ కల్పించాలని ఆయన డిమాండ్. చేశారు అదేవిధంగా ఇతర ఇతర రాష్ట్రాలలో మాదిరిగా తెలంగాణలో కూడా ఎస్సీల రిజర్వేషన్ శాతాన్ని 15% నుండి 18 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. నిన్న అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ఎస్సీ వర్గీకరణ అంశాన్ని పున పరిశీలన చేసి మాలలకు కూడా న్యాయం చేయాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల నాయకులు మాదాసు నరేష్, యనమల్ల కిరణ్, రామలింగం, బాజ హేమంత్, దాసరి నరేందర్, ఈసం మల్లయ్య, బిట్టు ,నరసింహ, మాదాసు యాదగిరి పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా పనిచేయాలి



## బిజెపి కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ లో చేరికలు

**తుంగతుర్తి, ఫిబ్రవరి 5, (ప్రజా జ్యోతి) :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి అన్నారు. బిజెపి కాంగ్రెస్ పార్టీలకు చెందిన పలువురు కార్యకర్తలు ఆ పార్టీలకు రాజీనామా చేసి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్, రాష్ట్ర నాయకులు గుజ్జ యుగంధర్ రావు ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాదులోని ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి నాయకత్వంలో పనిచేయడానికి ఆ పార్టీలో చేరారు. దీంతో వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో తుంగతుర్తి గ్రంథాలయ మాజీ చైర్మన్ గోపగాని రమేష్, పాషా,రాంబాబు,సతీష్, మహేష్,కిరణ్ నందన్,శివ, చేరారు. బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, జిల్లా నాయకులు రాములు గౌడ్, దుర్గయ్య, శ్రీనివాస్ గౌడ్, వహీద్, వెం కన్న, తదితరులు పాల్గొన్నారు.

# 30 ఏళ్ల పోరాటం...ధర్మమే గెలిచింది



## అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుంది

## ఏబిసిడి వర్గీకరణ అసెంబ్లీ లో ప్రతిపాదించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## డిసిసిబి డైరెక్టర్ ,పిఎసిఎస్ చైర్మన్ గుడిపాటి సైదులు

**తుంగతుర్తి, ఫిబ్రవరి 5,(ప్రజా జ్యోతి) :** ఏబిసిడి వర్గీకరణకు సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడంతో పాటు భారత దేశంలో మొట్టమొదటిసారిగా తెలంగాణ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కిందని, ఏనాటికైనా ధర్మమే గెలుస్తుందని నిరూపితమైందని ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి, డీసీఎంఎస్ డైరెక్టర్ తుంగతుర్తి సింగిల్ విండో గుడిపాటి సైదులు అన్నారు. ఎస్సీ వర్గీకరణ పై అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి మరోసారి ప్రకటన చేయడంపై కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి మండల ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో బుధవారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక శాసనసభ్యులు మండల సామెల్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ముందుగా భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా గుడిపాటి సైదులు మాట్లాడుతూ... ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మందకృష్ణ మాదిగ 30 ఏళ్లుగా చేసిన పోరాట ఫలితమే నేడు ఏబిసిడి వర్గీకరణకు నాంది పలికిందని అన్నారు. ఫిబ్రవరి 4 చరిత్ర పుటల్లో శాశ్వతంగా నిలిచిపోతుందని ఎస్సీ వర్గీకరణ అమలకు సభలో నిర్ణయం తీసుకోవడం బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం వల్లే సాధ్యమైందని తెలిపారు. రంగుల గోడలు.. అద్దాల మేడలు కాదు చివరి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందించాలని అంబేద్కర్ ఆశయానికి అనుగుణంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగంలో పొందుపరిచిన రిజర్వేషన్లతో నేడు అభివృద్ధి పలాలు అనుభవిస్తున్నట్లు పేర్కొన్నారు. అసెంబ్లీలో వర్గీకరణ ప్రతిపాదించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న మాదిగ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తప్పట్ల శంకర్, ఉపాధ్యక్షులు మాచర్ల అనిల్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దాసరి శ్రీను, కలకోట్ల మల్లేష్, మిట్టగడుపుల అనుక్, ఆకారపు సైదులు, ఎన్ఎస్ యుఐ యువజన నాయకులు కొండగడుపుల ప్రవీణ్,పోలేపాక అంజయ్య, మంగళపల్లి నాగరాజు, ఆకారపు ఎల్లయ్య, ఆకారపు ముత్తి లింగం, మిర్యాల నాగయ్య,గుండగాని సుధాకర్, ప్రవీణ్, కొమ్ము జనార్ధన్, బొంకూరి నాగయ్య, వెంకన్న, రాజు, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం




**మిర్యాలగూడ, ఫిబ్రవరి 05,( ప్రజాజ్యోతి ):** ఎస్సీ వర్గీకరణకు గ్రీన్ సిగ్నల్ ఇస్తూ తీసుకున్న ముఖ్యమంత్రి నిర్ణయానికి హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని సాగర్ రోడ్ లోని అంబేద్కర్ విగ్రహం ఎదుట ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కొమ్ము శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 30 ఏళ్లుగా అలుపెరగని పోరాటం చేస్తున్న మందకృష్ణ మాదిగ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ అని అన్నారు. వర్గీకరణతో అన్ని ఉపకులాలకు మేలు జరుగుతుందని, సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రేవంత్ రెడ్డికి మాదిగ కులాలు రుణపడి ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గుడిపూడి శ్రీనివాస్, వూరే రామకృష్ణ (ఆర్కే ), ఉబ్బపల్లి కాశయ్య, రాజశేఖర్, చిన్నపంగు శ్రవణ్, సురేష్, దైద రవి శివ నాని మంద శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 24 నుంచి ప్రాచీన శివాలయం బ్రహ్మోత్సవాలు

## వాల్ పోస్టర్లను విడుదల చేసిన కమిటీ సభ్యులు

**సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 05, (ప్రజాజ్యోతి) :** సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని ప్రాచీన ఉమామహేశ్వర దేవాలయ బ్రహ్మోత్సవాల పోస్టర్లను కమిటీ సభ్యులు బుధవారం విడుదల చేశారు. ఈనెల 24 నుంచి 27 వరకు బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు దేవాలయ కమిటీ చైర్మన్ పాలకూర్ల సతీష్ గౌడ్ తెలిపారు. బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయడానికి శివాలయ భక్తులు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిత్య పూజారి పాలమూరి రాజమౌళి, కమిటీ గౌరవ అధ్యక్షులు పాలకుర్ల గిరి గౌడ్, పాలకూర్ల యాదయ్య గౌడ్, సభ్యులు సోమనబోయిన కృష్ణ కుమార్ యాదవ్, పట్నం రాములు గౌడ్, అంజయ్య, జర్నలిస్టు కొండ శ్రీను గౌడ్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ జాబితాలో అభ్యంతరాలపై అఖిలపక్షంతో సమావేశం



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 05,( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడ మండలంలోనిగ్రామపంచాయతీలలో వార్డుల వారీగా వెలువరించిన ఓటర్ జాబితా సప్లమెంటరీ- 2 అభ్యంతరాలపై బుధవారం మిర్యాలగూడ మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు మండల స్థాయి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో ఎంపీడీవో ఎం. శేషగిరి శర్మ మాట్లాడుతూ గతంలో మిర్యాలగూడ మండలం నందు మదర్ రోల్ నందు పురుషులు - 26,887, మహిళలు -27,574, ఇతరులు - 07, మొత్తం - 54,468 ఓటర్లు ఉండేవారు. సప్లమెంటరీ ఫేజ్ -1 మరియు ఫేస్ -2 నందు కొత్తగా పురుషులు - 601, మహిళలు - 893,మొత్తం - 1494 ఓటర్లు జత అయినట్లు తెలిపారు .దీంతో మొత్తంగా మిర్యాలగూడ మండలం నందు పురుషులు - 27,488, మహిళలు -28467, ఇతరులు - 07, మొత్తం -55962 ఓటర్లు కలిగి ఉన్నారన్నారు . వీటిపై ఏమైనా అభ్యంతరాలు ఉన్నచో తెలుపవలసినదిగా ఎంపీడీవో కోరారు .ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎం రవి నాయక్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కే.బసవయ్య గౌడ్ , బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఎం.సైదయ్య యాదవ్ , బిజెపి మండల పార్టీ అధ్యక్షులు జై. రవికుమార్ కార్యాలయ పర్యవేక్షకులు పి. కరుణాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# డప్పులు బహుకరణ



## ఎమ్మార్పీఎస్ నాయకులకు అందజేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకట్ రాజిరెడ్డి

**రామన్నపేట,ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి) :** ఈనెల 7న జరిగే లక్ష డప్పులు-వేలగొంతులు కార్యక్రమంలో భాగంగా ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు హైదరాబాద్ లో జరిగే కార్యక్రమానికి మండలానికి చెందిన మునిపంపుల,పల్లివాడ,ఎమ్మార్పీఎస్ గ్రామశాఖ నాయకులు డప్పులు కొరకై కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకట్ రాజిరెడ్డిని సంప్రదించారు. వెంటనే ఆయన స్పందించి 25 వేల రూపాయల విలువగల 30 డప్పులను మునిపంపుల,పల్లివాడ ఎమ్మార్పీఎస్ నాయకులకు తన తండ్రి గంగుల నరసింహారెడ్డి చేతుల మీదుగా బహుకరించారు. అనంతరం వారు గంగుల వెంకట్ రాజిరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

# మిత్రుడికి ఆర్థిక సహాయం అందించిన తోటి స్నేహితులు



**ఆత్మకూర్ ఎం ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి):** స్నేహితులు కేవలం సుఖాల్లోనే కాదు కష్టాల్లోనూ తోడుంటామని నిరూపించారు మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సాయం చేసి అండగా నిలిచారు. ఆత్మకూరు మండలం కామునిగూడెం గ్రామానికి చెందిన మద్దెల సాయిరాం ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్నాడు తమవంతు సాయంగా అతని తల్లి అంజమ్మ కు రూ.57,000/- రూపాయలను కామునిగూడెం హెల్పింగ్ వాట్సాప్ గ్రూప్ ద్వారా పోగుచేసి బుధవారం వారికి అందజేశారు. భవిష్యత్ లోనూ అతనికి అండగా నిలుస్తామని భరోసా కల్పిచారు ఈ కార్యక్రమంలో తోటి స్నేహితులు లోడి నాగరాజు లోడి సతీష్ రగటి ఆనంద్ బీసు శ్రీహరి రాజు భాస్కర్ మహేందర్ నవీన్ వినయ్ సందీప్ శేఖర్ మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు..

# కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** కేంద్ర బీజేపీ ప్రభుత్వ కార్మిక,రైతాంగ,ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్ లో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడు శోభన్,టీయుసీఐ జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.సుధాకర్,సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి హన్మండ్లు ఐఎఫ్టియు అధ్యక్షుడు భూమయ్య ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు శివ లు మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ కార్పొరేట్ సంపన్న వర్గాలకు దేశ సంపద దోచి పెట్టే విధంగా ఉందని ఆరోపించారు. దేశంలో సంపద సృష్టించే కార్మికులు కర్షకులు పేదలు ప్రజల పైన భారాల మోపే పద్ధతిలో ఈ బడ్జెట్ ఉండడం సిగ్గుచేటన్నారు. కార్మికులకు కనీస వేతనాలు అమలు చేసే ఆలోచన ప్రభుత్వానికి లేకపోవడం బాధాకరమన్నారు. ఈ బడ్జెట్ దేశంలో పేదరికం నిరుద్యోగం సామాన్యులపై ధరల భారం పెరిగే విధంగా ఉందని ఈ బడ్జెట్ ను ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని కోరారు. బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక కార్మిక ,వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ అంబానీ ఆదాని బడా కార్పొరేట్ శక్తులకు గులాంగిరి చేస్తుందని ఆరోపించారు. ఈ విధానాలను ఉపసంహరించుకునేందుకు ప్రభుత్వంపై పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. రాబోయే కాలంలో కార్పొరేట్ పెట్టుబడిదారులకు ఊడిగం చేసే బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడడానికి సిద్ధంకావాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఏ రమేష్ బాబు,రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి వెంకటేష్ అధ్యక్షులు గంగాధరప్ప ఏ ఐ టి యు సి దేవేంద్ర,చక్రపాణి, ,జిల్లా ఉపాధ్యక్షులు ఎం.వెంకన్న,జిల్లా సహాయ కార్యదర్శి బి.మల్లేష్, జిల్లా నాయకులు కిషన్, మురళి, రవి, విటల్,ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి విగ్నేష్,సి ఐ టి యు జిల్లా నాయకులు కటారి రాములు, రఫీక్, ఎస్ఎఫ్ఐ నాయకులు రాజు ,చక్రి, ఆజాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రయోగ పరీక్ష కేంద్రాల తనిఖీ



### కెమెరా నిఘాలో పరీక్షలు

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పలు ప్రైవేటు జూనియర్ కళాశాలల్లో నిర్వహిస్తున్న ప్రయోగ పరీక్షల నిర్వహణను జిల్లా ఇంటర్ విద్య అధికారి,రవికుమార్ బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పరీక్షలు జరుగుతున్న కాకతీయ జూనియర్ కళాశాల,ఎస్ఆర్ జూనియర్ కళాశాల,వెక్టార్ జూనియర్ కళాశాల,సత్య ఒకేషనల్ జూనియర్ కళాశాల లను ఇంటర్ విద్య అధికారి తనిఖీ చేయగా జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు,ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు జిల్లాలో 15 కేంద్రాలను తనిఖీ చేశారు. ఇంటర్ విద్య అధికారి రవికుమార్ మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల్లో జియో ట్యాగింగ్ చేయాలని, కెమెరాలు పని చేయకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో నిభందల మేరకు పని చేయాలని ఆదేశించారు. చదివిన ప్రతి విద్యార్థికి న్యాయం చేయాలనే ఉద్దేశంతో కెమెరాల ద్వారా హైదరాబాద్ నుండి కమిషనర్ పర్యవేక్షణ చేస్తున్నారని అన్నారు. ఈ తనిఖీల్లో పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు చిన్నయ్య,రజియుద్దీన్ పాల్గొన్నారు.

# దేవాలయాల పరిరక్షణ సమితి ఆడియో రిలీజ్



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** హిందూ దేవాలయాల పరిరక్షణపై దేవాలయాల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా రూపొందించిన ఆడియో సీడీని లింగేశ్వర ఆశ్రమం(మల్లారం) పీఠాధిపతి బాలయోగి కృష్ణ మహరాజ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేవాలయాల పరిరక్షణ సమితి నాయకుడు పటేల్ ప్రసాద్ మాట్లాడుతూ.. ఎంతో పవిత్రమైన అతి పురాతనమైన ఆలయాలను,ఆలయాలకు సంబంధించిన విలువైన భూములను కొందరు కబ్జా చేస్తున్నారని అన్నారు. మన ఆలయాలను ఆలయాలకు సంబంధించిన భూములను మనమే రక్షించుకుందాం, కాపాడుకుందాం అని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో దేవాలయాలు ధూపదీప నైవేద్యాలతో విలసిల్లాలని కోరారు. హిందూ ఆలయాలు, ఆలయాల భూముల పరిరక్షణ కోసం ఇక నుంచి పెద్ద ఎత్తున కాగడాలతో ర్యాలీలు నిర్వహిస్తామన్నారు. పెద్ద ఎత్తున హిందూ యువకులు ఒక్కొక్కరు ఒక్కో శివాజీ లాగా కదలి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో హిందూ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనగా, కృష్ణ మహారాజ్ వారికి మార్గదర్శనం చేశారు.

# ఎన్సీఎస్ఎఫ్,సారంగపూర్ చక్కెర ఫ్యాక్టరీని తెరవడానికి ప్రభుత్వం సానుకూలం

### ...వ్యవసాయ సంక్షేమ కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం జిల్లాలో గల చక్కెర ఫ్యాక్టరీలను తెరవడానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందని తెలంగాణ వ్యవసాయ సంక్షేమ కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్ గారు అన్నారు. ఎన్సిఎస్ఎఫ్ సారంగపూర్ చక్కెర ఫ్యాక్టరీ తెరిపించాలని బెల్లం కేంద్రంగా మార్చి ప్రభుత్వమే నడపాలని డిమాండ్ తో చెరుకు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన రైతు సదస్సు లక్ష్మారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ రైతు సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన గడుగు గంగాధర్ మాట్లాడుతూ పంట మార్పిడిలో భాగంగా చెరుకు పంట వేయడానికి ఇక్కడ రైతులందరూ మంచి అనుభవం ఉందని,గత పాలకులు తప్పుడు విధానాలు,అవినీతి అధికారుల అలసత్వం మూలంగా చక్కెర ఫ్యాక్టరీ మూలన పడిందని వారన్నారు. గత రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం కూడా ఫ్యాక్టరీ పునః ప్రారంభానికి 6 కోట్ల రూపాయలు రైతులు అడగగానే ఫ్యాక్టరీ కార్మికుల జీతాబాత్యాల కోసం అందించారని వారు గుర్తు చేశారు. చెరుకు పెట్టేందుకు రైతులు ముందుకు రావాలని వారు కోరారు. రైతు కమిషన్ ఆధ్వర్యంలో మేము ముఖ్యమంత్రి తో కలిసి మాట్లాడుతానని అందుకు రైతు ప్రతినిధులు మీరు రావాలని వారు కోరారు. చెరుకు ఉత్పత్తిదారుల సంఘం కన్వీనర్ ఆకుల పాపయ్య మాట్లాడుతూ ఈ జిల్లా అభివృద్ధికి రైతాంగం పోరాటాల వాళ్ళ సాధించుకున్నామని,,,నిజం సాగర్ ఆయకట్టు స్థిరకరణ,గుత్ప అలి సాగర్ ఎత్తిపోతల పథకం రైతు పోరాటాల వలెనే జరిగిందని వారు అన్నారు. నాలుగు శాసన సభ్యుల నియోజకవర్గ పరిధిలో ఎన్సీఎస్ఎఫ్,చక్కెర ఫ్యాక్టరీ ఉందని ఇందులో 23 వేల మంది రైతులు సభ్యులుగా ఉన్నారని, 92 ఎకరాల భూమి ఉందని,వీటిని కాపాడుకునేందుకు రైతు పోరాటం జరిగిందని వారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ముందుగా ఈ ఫ్యాక్టరీని తెరిపిస్తామని ప్రభుత్వం ప్రకటించి దానికి తగిన నిధులు కేటాయించి చర్యలు చేపట్టాలని పాపయ్య కోరారు.ఈ సదస్సును సిర్ప లింగం రైతు పాటలతో ఉతేజపరిచారు.ఈ కార్యక్రమం లో సీనియర్ చేరుకు రైతు నాయకులు బి లక్ష్మణ్ రెడ్డి,సంతోష్,లక్ష్మారెడ్డి, పృథ్వీరాజ్ , నాగయ్య,వేల్పూర్ భూమయ్య,వినయ్ కుమార్,సిర్ప నాగయ్య,భూమారెడ్డి,కొట్టె గంగాధర్,కోటయ్య,చిన్నయ్య, గోపాల్,తదితరులు పాల్గొన్నారు. రైతు సదస్సులో ఆమోదించిన తీర్మానాలు ప్రభుత్వం ఎన్సీఎస్ ఎఫ్ సారంగపూర్ ఫ్యాక్టరీని తెరిపిసస్తామని ప్రకటించాలని సదస్సు ఏకగ్రీవంగా తీర్మానించిందని, చెరుకు పెట్టేందుకు రైతులను ప్రోత్సహించేందుకు గాను విత్తనాన్ని ఉచితంగా సప్లై చేయాలని, చెరుకు రైతులకు డ్రిప్ ఇరిగేషన్ ఇవ్వాలని,ఎన్సీఎస్ఎఫ్?చెక్కర ఫ్యాక్టరీని బెల్లం కేంద్రంగా మార్చాలని, ఫ్యాక్టరీని తెరిపించెందుకు గాను ఎక్కడికి అక్కడ గ్రామ అభివృద్ధి కమిటీలు తీర్మానాలు చేయాలని, చెరుకు రైతులకు టన్నుకు ,రూపాయల బోనస్ ఇవ్వాలన్నారు.





# ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తా

### ... ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య అన్నారు. నగరంలోని నిఖిల్ సాయి హెూటల్ లో బుధవారం ఎమ్మెల్సీ ఎన్నికల బీజేపీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్క కొమురయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వాలు ఉపాధ్యాయులకు అన్యాయం చేశాయని అన్నారు. సమయానికి వేతనం ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టారని, మోడీ నాయకత్వంలో విద్యావ్యవస్థ దేశంలోనే చాలా మంచి మార్పు తీసుకొస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో అలాంటి పరిస్థితి లేదని రాష్ట్రంలో విద్యా వ్యవస్థ నీరుగారిపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్న మల్క కొమురయ్య మంచి మనిషి, విద్యావేత్త, వివాదరహితుడు 40 ఏళ్లుగా విద్యావ్యవస్థలో చాలా అనుభవం ఉన్న గొప్ప వ్యక్తి అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో ఇచ్చిన హామీలన్నీ నిలబెట్టలేని పరిస్థితిలో ఉందన్నారు. ప్రజలంతా తిరగబడుతున్నారని, తెలంగాణలో బిజెపి ప్రత్యమ్నాయ పార్టీగా భవిష్యత్తులో కచ్చితంగా ప్రజలకు సేవలు అందిస్తుందని అన్నారు. కార్యకర్తలు కష్టపడి రెండు ఎమ్మెల్సీ స్థానాలను బిజెపికే వచ్చేలా కష్టపడాలని సూచించారు. అసెంబ్లీ సమావేశంలో కూడా బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ కచ్చితంగా భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. తెలంగాణ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని,వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కచ్చితంగా బిజెపికి పట్టం పడతారని అన్నారు. బిజెపి తెలంగాణలో అధికారం చేపట్టే విధంగా మనమంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే బీఆర్ఎస్,కాంగ్రెస్ రెండు తెలంగాణలో విఫలం అయ్యాయని కచ్చితంగా భవిష్యత్తులో బిజెపి ప్రత్యామ్నాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి,రాష్ట్ర నాయకులు మల్లికార్జున్ రెడ్డి,మేడపాటి ప్రకాష్,టక్కర్ హనుమంత్ రెడ్డి లక్ష్మీనారాయణ,స్రవంతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# వ్యబిచారం నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం



### ... సిసిఎస్ ఎసిపి నాగేంద్ర చారి

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్ ఫిబ్రవరి 5 : సమాజంలో జరుగుతున్న వ్యభిచారం ( ప్రాసిట్యూషన్) పై పోలీస్ శాఖ జరుపుతున్న దాడులలో అమాయకులు కొందరు అందులో చిక్కుకున్నట్లు గుర్తించామని దాని పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నిజామాబాద్ సిసిఎస్, టాస్క్ పోర్స్ ఇంచార్జ్ ఎసిపీ నాగేంద్రచారీ ప్రజలకు సూచించారు. నిజామాబాద్ సిసిఎస్ ఎసిపీ కార్యాలయంలో ఆయన బుదవారం విలేఖరులతో మాట్లాడుతూ ఆర్థిక స్థితిగతులను ఆసరాగా చేసుకుని కొందరు కుటుంబ సభ్యులే వ్యభిచారం అనే రొంపిలో దింపుతుండగా, మరి కొందరు వారికి తెలిసిన ఇరుగుపొరుగు వారే వివాహితలను, యువతులను అందులోకి లాగుతున్నారని ఆన్నారు. అదే సమయంలో ప్రేమ పేరిట కొందరు వారు ప్రేమించిన వారి ద్వారా లేదా హ్యూమన్ ట్రాఫికింగ్ ( మానవ అక్రమ రవాణ) భారీన పడుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. మరికొందరిని వ్యభిచార రొంపిలోకి దిగడానికి బ్లాక్ మెయిల్ పద్ధతులు వాడే అవకాశం ఉందని వివాహితలు, యువతులు, విద్యార్థినిలు అప్రమత్తంగా ఉండాలని ఎసిపీ కోరారు. వ్యక్తిగత జీవితం రోడ్డున పడిన రోజున ఎద్దైనా జరుగవచ్చని, ఎవ్వరికి వారు తమ జీవిత గమనాన్ని నిర్ధేశించుకోవాలని ఎసిపి నాగేంద్ర చారి అన్నారు. వ్యబిచారం నిర్వహిస్తే నిర్వాహకులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో వ్యభిచారం, మానవ అక్రమ రవాణ ల గురించి స్థానిక పోలీసులకు గాను, ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలని వారి పేర్లను రహస్యంగా ఉంచుతామని ఎసిపీ పేర్కొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబీ వ్యాధిపై అవగాహన

**రాజంపేట ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి):** ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ట్యూబర్క్లోసిస్ (టీబీ) వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హెల్త్ సూపర్వైజర్ మంజూర్ మాట్లాడుతూ, రెండు వారాలకు మించి దగ్గు, సాయంత్రం పూట జ్వరం, ఆకలి మందగించడం, రక్తంతో కూడిన తెమడ రావడం వంటి లక్షణాలు ఉన్నవారు వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. టీబీ వ్యాధి సంక్రమణను నివారించేందుకు వయోజనులకు కూడా %దీజ+% టీకాలను ఆరోగ్య శాఖ సూచనల మేరకు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు. అవగాహన కార్యక్రమం ద్వారా ప్రజలకు టీబీ వ్యాధి లక్షణాలు, నివారణ చర్యలు, చికిత్సా విధానాలపై వివరించారు. అంతేకాక, టీబీ వ్యాధి పట్ల సమాజంలో ఉన్న అపోహలను తొలగించేందుకు చర్చలు నిర్వహించారు. అంతేకాక, హెల్త్ సూపర్వైజర్ మంజూర్ మాట్లాడుతూ, టీబీ వ్యాధి పూర్తిగా నయం చేయగలిగినదని, నిర్దిష్ట చికిత్సా పద్ధతులను పాటించడం ద్వారా రోగులు పూర్తిగా కోలుకోవచ్చని తెలిపారు. అయితే, చికిత్సను మధ్యలో ఆపకుండా, వైద్యుల సూచనలను కచ్చితంగా పాటించడం అవసరమని ఆయన సూచించారు.





# అంగన్వాడీ కేంద్రాల తనిఖీపై జిల్లా కలెక్టర్ ఆదేశాలు

### –సీడీపీఓలు, సూపర్వైజర్లు నెలకు కనీసం 20 అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేయాలి

**రాజంపేట (కామారెడ్డి) ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి) :** కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అంగన్వాడీ కేంద్రాల పరిస్థితిని సమీక్షిస్తూ, సీడీపీఓలు, సూపర్వైజర్లు ప్రతి నెలా కనీసం 20 అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించాలని ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ, కేంద్రాల్లో పారిశుధ్యం, త్రాగునీరు, విద్యుత్ సరఫరా, పోషకాహారం తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. కొత్తగా నిర్మిస్తున్న అంగన్వాడీ భవనాలను త్వరగా పూర్తిచేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించిన కలెక్టర్, శిధిలావస్థలో ఉన్న భవనాల్లో కేంద్రాలను నిర్వహించరాదని స్పష్టం చేశారు. విద్యుత్ లేని అంగన్వాడీ కేంద్రాలకు తక్షణమే విద్యుత్ సరఫరా అందించేందుకు చర్యలు చేపట్టాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. మిషన్ భగీరథ ద్వారా అన్ని కేంద్రాలకు తాగునీటి కనెక్షన్ అందించేందుకు అధికారులను ఆదేశించారు. సూపర్వైజర్లు తమ పర్యటనలను సీడీపీఓలు పర్యవేక్షించాలని, అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల హాజరు, పోషకాహారం సరఫరా తదితర విషయాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి ఏ. ప్రమీల, విద్యుత్ శాఖ ఎస్.ఈ. శ్రావణ్ కుమార్, పంచాయతీ రాజ్ శాఖ ఈఈ దుర్గాప్రసాద్, మిషన్ భగీరథ ఈఈ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ నులి పురుగుల వ్యాధి నిర్మూలన దినోత్సవం.



**ప్రజాజ్యోతి ప్రతినిధి బీర్కుర్. 05ఫిబ్రవరి :** బీర్కుర్ మండల పరిషత్ కార్యాలయంలో, జాతీయ నులి పురుగుల వ్యాధి నిర్మూలన దినోత్సవం పై మండలం కు సంబందించిన అధికారులు తో TOSK FORCE మీటింగ్, ఎంపీడీవో కార్యాలయం నందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ప్రోగ్రాం 10/2/2025(సోమవారం) నాడు, ప్రతి అంగన్వాడీ సెంటర్లలో ప్రతి ప్రభుత్వ, ప్రైవేట్ స్కూల్స్ లలో, మరియు కాలేజీ లలో 1 నుండి 19 yrs గల పిల్లలు అందరికి, ఆల్బెండాజోలు మాత్రలు తినిపించడం జరుగుతుందని కావున ఆ రోజు అందరు పిల్లలు పాఠశాల లలో ఉండున్నట్లు చూసుకోవలన్నారు ఆ రోజు మాత్రలు వేసుకొనని వారికి 17/2/2025 రోజున మాత్రలు వేయడం జరుగుతుంది. ఈ మీటింగ్ కు, ఎంపీడీఓ సార్, తహసిల్దార్ మేడం, meo ,ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి , cho, సూపెర్వైజర్, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# 12 న మెదక్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన అధ్యక్షుని ఎన్నికలు

### ఈ నెల 9 న నామినేషన్ల స్వీకరణ
### 12 న ఎన్నికలు మరియు ఫలితాల ప్రకటన
### జిల్లా అధ్యక్షులు బోర్లపు శ్రీనివాస్



**మెదక్ ( ప్రజాజ్యోతి )**మెదక్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన అధ్యక్షుని ఎన్నికల కు ఈ నెల 9 న నామినేషన్లు, 12 న ఫలితాల ప్రకటనకు 2025 - 2026 సంవత్సరానికి గాను నోటిఫికేషన్ విడుదల చేసినట్టు మెదక్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బోర్లిపు శ్రీనివాస్ బుధవారం ప్రకటన లొ తెలిపారు . .తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ నియమావళి ప్రకారం 2025 - 2026 సంవత్సరములకు గాను ఎన్నికల నోటిఫికేషన్ లొ జిల్లా జనరల్ కౌన్సిల్ సభ్యులకు, రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సభ్యులకు మరి యు మండల, పట్టణ ఆర్యవైశ్య సంఘాల అధ్యక్షు లకు తెలియచేయునది ఏమనగా, తేది. 12-02-2025 బుధవారం రోజున జిల్లా అధ్యక్షుని ఎన్నికలు నిర్వహించుటకు ఎన్నికల షెడ్యూలు ఈ క్రింద విధంగా తెలుపనైనది .09 న వ్యక్తిగతముగా నామినేషన్ ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఫారము తీసుకొని మరియు తిరిగి సమర్పించాలి .మధ్యాహ్నం . 2 గం. నుండి నామినేషన్ల పరిశీలన అనంతరం మ. 3 గం. వరకు నిఖర జాబితా ను ప్రకటించ బడును. 10-న ఉదయం 10 గం. నుండి మధ్యాహ్నం 1 గం.వరకు ఉపసంహరణలు- అనంతరం నిఖర జాబితా ప్రకటించబడును. ఈ నెల 12 న ఉదయం 9 గం. నుండి మ. 2 గం. వరకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందన్నారు మ. 3 గం. నుండి కౌంటింగ్ ప్రారంభించి అనంతరం ఫలితాల వెల్లడి చేయడం జరుగుతుంద న్నారు.జిల్లా కేంద్రం లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయము మెదక్ లొ ఎన్నికలు జరుగుతా యని పేర్కొన్నారు.జిల్లా అధ్యక్షునిగా పోటీ చేయుటకు 5 సంవత్సరములు నుండి మహాసభ జీవిత సభ్యునిగా,20 రాష్ట్ర మహాసభ కార్యవర్గములో గాని, జిల్లా కార్యవర్గములో గాని రెండు సంవత్సరముల కాలము పని చేసి ఉండవలెను. లేక మండల / పట్టణ సంఘం అధ్యక్షునిగా గాని రెండు సంవత్సరములు పని చేసిన అర్హతలు ఉండవలెనని షెడ్యూల్ లొ పొందుపరిచనైనది.

# సిద్దేశ్వర ఆలయఅభివృద్ధికి సహకరించండి

### ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించిన వ్యక్తికి దేవదాయ శాఖలో అవకాశం ఇవ్వదు
### కొత్త కాపు సురేందర్ రెడ్డి

**జహీరాబాద్, ఫిబ్రవరి 05( ప్రజా జ్యోతి న్యూస్ )**సంగారెడ్డి జిల్లా పురపాలక సంఘ పరిధిలో గల సిద్దేశ్వర ఆలయంలో బుధవారం నాడు విలేకరి సమావేశంలో కొత్త కాపు సురేందర్ రెడ్డి మాట్లాడుతూ దేవాదాయ ధర్మదాయ శాఖ తెలంగాణ రాష్ట్రములో జహీరాబాద్ పట్టణంలో శ్రీ సిద్దేశ్వరా స్వామి దేవస్థానం దేవస్థానం ఆస్తులు భూమి ఎక్కువగా ఉన్నందున దానిపై కన్ను వేసి, ఒక వ్యాపార వేత్త వి. ప్రభాకర్ గౌడ్ దేవాలయ ఆస్తులు కబ్జా చేసుకోవాలని అయన ప్రయత్నం చేస్తున్నాడు అని వారు పేర్కొన్నారు. ఆస్తుల గురించి ప్రభాకర్ గౌడ్. నేను ఫౌండర్ ఫ్యామిలీ చేర్మెన్ ఉన్నాను అని, పేక్ డకొమెంట్ సృష్టించి దొంగ ఆర్డర్ లు సంపాదిచ్చుకున్నాడు. ఆ ఆర్డర్ తీసుకొని కమీషనర్ ఆఫీసు చుట్టు తిరుగు తున్నాడు. ఈ దేవాయలయానికి రెండు సార్లు దేవాదాయశాఖ వారు 1985 సంవత్సరంలో స్వాధీనం చేసుకొని చెనాయ స్వామికి చెర్మన్ గా నియ మించారు. రెండోసారి కూడా ఆలయ చైర్మన్ గా 1998 సంవత్సరంలో బోయని నర్సింహాలు నియమించారు. ప్రభాకర్ గౌడ్ కుటుంబీకులు ఎలా ఫౌండర్ గా అవుతారని విచారం



వ్యక్తం చేశారు. కావున దేవస్థానం యేక్క ఆస్తులను కాపాడాలని అయన పైన చర్యలు తీసుకోవాలని ఇక్కడ ఉన్న భక్తులు జహీరాబాద్ నియోజకవర్గ ప్రజలు విజ్ఞప్తి చేశారు. కమిషనర్ కర్యాలయం నుండి దేవదాయ శాఖ హైదరాబాద్ వారు ప్రొసీడింగ్ కాపీ కూడా మాకు అందించడం జరిగిందని వారు తెలిపారు. ప్రొసీడింగ్ నంబర్ %ట%4 / 619/2025 తేదీ20-01-2025 సబ్ ఎండోమెంట్స్ డిపార్ట్మెంట్ మెదక్ జిల్లా శ్రీ సిద్దేశ్వర స్వామి దేవాలయం జహీరాబాద్ టౌన్ అండ్ సంగారెడ్డి జిల్లా రాజ్యాంగ వార సత్వం కానీ ట్రస్ట్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆర్ ఈ ఎఫ్ :ఆర్ ఈ. నంబర్. ఈ /1134/2024. తేది 03-01-2025 అసిస్టెంట్ కమిషనర్ ఎండోమెంట్స్ డిపార్ట్మెంట్ మెదక్ నుండి తెలంగాణ ధార్మిక హిందూ మతపరమైన సంస్థల ఎండోమెంట్ చట్టం 30/1987( చట్టం 30/87 యొక్క యు /ఎస్ 15 ప్రకారం అతనికి కల్పించబడిన అధికారులను వినియోగించుకుంటూ కమిషనర్ ఎండోమెంట్స్ డిపార్ట్మెంట్ హైదరాబాద్ ఇందుమూలంగా ఈ క్రింది వ్యక్తులతో ట్రస్టులుగా ఉన్న ఆలయాన్ని ధర్మకర్తల మండలి ఏర్పాటు చేసింది ఇక్కడ నియమించబడిన ధర్మకర్తల పదవీ ప్రమాణం గొప్యత ప్రమాణం చేసిన తేదీ నుండి ఒక్క సంవత్సరం( 01) వరకు పదవిలో ఉంటారు వేరువేరు తేదీలలో నిర్వహించ బడినప్పుడు ఒక్క సంవత్సరం కాలం ఆ కేజీల ముందు నుండి లెక్కించబడుతుంది. ట్రస్ట్ బోర్డ్ సభ్యుని పేరు ఎం రమేష్ బాబు ఎస్ /ఓ గణపతి రావు. కొత్త కాపు సురేందర్ రెడ్డి ఎస్ /ఓ సుభాష్ రెడ్డి. బరూర్ లక్ష్మి వైఫ్ ఆఫ్ / బి ప్రవీణ్ కుమార్. బోల్గర్ శ్రీనివాస్ ఎస్/ ఓ బి చంద్రశేఖర్. వస్కరి ప్రభాకర్ గౌడ్ ఎస్ /ఓ విట్టల్ గౌడ్. ఆలయానికి చెందిన ఎం సంగమేశ్వర స్వామి అర్చక ట్రస్ట్ బోర్డ్ ఎక్స్ ఆఫీషియో మెంబర్గానియ మితులయ్యారు. ఈ విలేకరి సమావేశం లో కొత్త కాపు సురేందర్ రెడ్డి. బి శ్రీనివాస్. శ్రీనివాస్ చారి, మాజీ టెంపుల్ చైర్మన్ నర్సింలు, కాల్ రెడ్డి, పి రామన్న, పి రవీందర్ రెడ్డి, అశోక్ పాటిల్, నాగరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# రామకోటి రామరాజుకు భద్రాచల దేవస్థాన ఆహ్వానం



### గోటి తలంబ్రాల దీక్షలో తెలంగాణ నుండి రామకోటి సంస్థకు చోటు
### 26 సంవత్సరాల కృషి, పట్టుదలను గుర్తించి కల్పించిన అవకాశం



**రాయపోల్ ఫిబ్రవరి 5 ప్రజా జ్యోతి:** భద్రాచల సీతారాముల కళ్యాణానికి గోటితో ఒలిచిన తలంబ్రాలు మాత్రమే వాడుతారు. ఈ గోటి తలంబ్రాల దీక్షలో పాల్గొనేందుకు కొన్ని ధార్మిక సేవా సంస్థలకు చోటు కల్పించారు. అందులో తెలంగాణ రాష్ట్రం నుండి సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం సంస్థకు ముచ్చటగా మూడోసారి అవకాశం కల్పించింది భద్రాచల దేవస్థానం. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు మాట్లాడుతూ గత 26 సంవత్సరాలనుండి మేము చేస్తున్న నిర్వీరామ కృషి, పట్టుదల గుర్తించి ఈ అవకాశం ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. గత 2సంవత్సరాల నుండి గోటి తలంబ్రాల్లో పాల్గొనే అవకాశం రావడం ఒక సారి 20కిలోలు, ఇంకోసారి 150కిలోల గోటి తలంబ్రాలు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ, గ్రామాన తిరిగి లక్షల మంది భక్తులచే రామనామ స్మరణ చేయించి ఒలిపించి భక్తితో కళ్యాణానికి అందించామని తెలిపారు. గత సంవత్సరం కన్న ఈ సారి ఎక్కువ గోటి తలంబ్రాలు అందజేస్తామని భద్రాచల దేవస్థానం తెలపడం సంతోషంగా ఉందన్నారు. త్వరలోనే భద్రాచలం వెళ్ళనున్నట్లు సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు తెలిపారు.

# 42% బిసి రిజర్వేషన్ అమలు చేసిన తరువాతనే కాంగ్రేస్ ఎన్నికల్లో నిలవాలి!

### ఇచ్చిన హామీలు నెరవేర్చని ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి
### నమ్మించి వంచిస్తున్న రేవంత్ రెడ్డి కల్లబొల్లి మాటలు తప్ప చేసింది ఏమీ లేదు!
### ప్రకటించిన నాలుగు హామీలు నేటికీ కార్యరూపం దాల్చలేదు!
### కల్లబొల్లి మాటల కాంగ్రెస్కు ప్రజలు ఈ స్థానిక సంస్థల్లో బుద్ధి చెప్పాలి!



**చిన్నకోడూర్, ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి ):**మండల పరిధి నలభై రెండు శాతం బిసి రిజర్వేషన్ కు చట్టబద్ధత కల్పించి స్థానిక ఎన్నికల్లో నిలవాలని అదేవిదంగా కల్లబొల్లి మాటలు చెప్పి అధికారం చేపట్టిన.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాలమెల్ల తీస్తున్నాడు తప్పితే ప్రజలకు ఇచ్చిన హామీలను ఏమాత్రం నెరవేర్చడం లేదని బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణ శర్మ, మండల సమన్వయకర్తపాలసాయిరాం ,మాజీ ఎంపీపీ కూరమాణిక్యరెడ్డి ,మాజీ వైస్ ఎంపీపీ కీసరి పాపయ్యలు మండిపడ్డారు.బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలోని ఊరూరా జెండా కార్యక్రమా లు .ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కాముని శ్రీనివాస్ మాట్లాడుతూ కిష్టాపూర్ ,అల్లీపూర్ గ్రామాలలో జెండా పండుగ జరుపుకొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.కెసిఆర్ నిర్వహించిన. సకలజనుల సర్వేలో 53 శాతం బీసీలు ఉన్నారని తేలగా నేడు రేవంత్ రెడ్డి సర్వేలో 42 శాతం చూపించడం ఇంతకంటే దౌర్భాగ్యమైన దగా పాలన మరోటి ఉంటుందా అని ఖచ్చితంగా నలభై రెండు శాతం బిసి రిజర్వేషన్ కు చట్టబద్ధత కల్పించినాకనే స్థానిక సంస్థలు దిగాలని డిమాండ్. చేస్తూ అదేవిధంగా సిద్దిపేట ఇల్లంతకుంట రహదారి పనులను ఆపింది కాంగ్రెస్ పార్టీ కాదని ప్రశ్నిస్తూ అదేవిధంగా కెసిఆర్ . పాలనలో తెలంగాణ రాష్ట్రం బాగుపడుతున్న సమయంలో తెలంగాణ ద్రోహి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి .తెలంగాణ ప్రజలను నమ్మ పలికి సాధ్యం కానటువంటి హామీలు ఎన్నో ఇచ్చి ఆ హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తున్నాడని మండిపడ్డారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ అని చెప్పి తూతూ మంత్రంగా కొంతమందికి మాత్రమే డబ్బులు వేసి ముగింపు చేసిన రేవంత్ రెడ్డి నాలుగు హామీలు జెండా వందనం ప్రవేశపెట్టి నీటి కూడా కార్యరూపం దాల్చకుండా మరుగునపడి ఉన్నాయని. అన్న విధంగా రైతులకు రైతు భరోసా ఏడ ఉందని ఇచ్చిన ఇండ్లు ఎక్కడ ప్రారంభించారని అధికారులు అడుగుతే సమాధానం లేదని మంత్రులు, ముఖ్యమంత్రి ఎమ్మెల్యేలు .యొక్క నివాసాలకే పరిమితమయ్యారు తప్పితే ప్రజల మధ్యకు రావడంలేదని ప్రజల బాగోగులు తెలుసుకోవడం లేదని ఇవ్వాళ వాళ్లు కనుక వస్తే ప్రజలు తరిమే పరిస్థితి ఉందని అందుకనే వాళ్ల ప్రజల ముందు ముఖం చాటేస్తున్నారని అన్నారు .ఇకనైనా రేవంత్ రెడ్డి బుద్ధి తెచ్చుకొని ప్రజలకు ఇచ్చిన త్వరగా నెరవేర్చాలని లేకుంటే ప్రజల పక్షాన బి ఆర్ ఎస్ పార్టీ నిలబడి పోరాటం చేస్తుంది. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్లు ముల్కల కనకరాజు బోడిగే సదానందం, జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, కాముని ఉమేష్ చంద్ర, కొండం రవీందర్ రెడ్డి, మెడికాయల వెంకటేశం, పొనమాల రాములు ఇట్టబోయిన శ్రీనివాస్, కాముని నగేష్, కాల్వ ఎల్లయ్య, శ్రీనివాస్, వైకుంఠం, మధుసూదన్ రెడ్డి, రాజేశం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం మండలాధ్యక్షుడిగా శ్రీనివాస్ రావు

**జగదేవపూర్: ఫిబ్రవరి05(ప్రజాజ్యోతి) :** జగదేవపూర్ మండలం ఆర్యవైశ్య సంఘం కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మాజీ అధ్యక్షుడు మడిపడగ చంద్రశేఖర్. కుకుటపు కొండల్ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రదాన కార్యదర్శి సముద్రాల హరినాథ్, ఎన్నికల అధికారి గా సిద్దిపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ వాసవి సేవా దల్ అధ్యక్షులు రావికంటి చంద్ర శేఖర్. రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్య వర్గ సభ్యులు బుద్ధ చిన్న సత్యం ఆర్యవైశ్య సంఘం సీనియర్ నాయకులు బుద్ధ వెంకటయ్య, ఎన్నికల పరిశీలకులు గా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆర్యవైశ్య



మండల మహా సభ అధ్యక్షులుగా గుబ్బ శ్రీనివాస్ రావు, ప్రదాన కార్యదర్శిగా పోతుగంటి శ్రీనివాస్, (సాయిరాం), గౌరవ అధ్యక్షులు గా, అమర రాము. కోశాధికారిగా అయిత బాల్ రాజు, పట్టణ సంఘం అధ్యక్షులుగా చిగుళ్ల పల్లి వేంకటేశం, వర్కింగ్ ప్రెసిడెంట్ గా వల్లాల వెంకటేష్, ప్రదాన కార్యదర్శిగా పెద్ది శ్రీనివాస్, కోశాధికారిగా అమర శ్రీనివాస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ఆర్యవైశ్యుల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ని అరెస్టు చేయడం సరైన విధానం కాదు

### మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు వినోద్ నాయక్



**కొల్చారం (ప్రజాజ్యోతి ):** నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి నియోజకవర్గ ప్రజల బాగోగుల కొరకు నిరంతరం కృషి చేసే సునీత లక్ష్మారెడ్డి ని పోలీసులు అదుపులోకి తీసుకోవడం సరైన విధానం కాదని కొల్చారం మండలం మాజీ ఉపసర్పంచ్ల ఫోరం అధ్యక్షులు వినోద్ నాయక్ అన్నారు. గుమ్మడిదల మండలం నల్లవల్లి, ప్యారానగర్ గ్రామాల పరిధిలో వ్యర్థ పదార్థాలతో డంపింగ్ యార్డ్ ఏర్పడితే ఆ ప్రాంతం కలుషితమవుతుందని స్థానిక ప్రజలు, రైతుల నిరసన తెలిపారు వారికి మద్దతు తెలిపేందుకు వెళ్లిన నర్సాపూర్ ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డిని, పార్టీ నాయకులను, కార్యకర్తలను అరెస్ట్ చేయడాన్ని మాజీ ఉపసర్పంచ్ల పోరం అధ్యక్షుడు వినోద్ నాయక్ తప్పుబట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నివాస గృహాలకు సమీపంలోడంపింగ్ ఏర్పాటు చేయడం వల్ల ఆరోగ్య సమస్యలు ఏర్పడతాయని కొన్నిసార్లు చుట్టుపక్కల పర్యావరణ కాలుష్యం ఏర్పడవచ్చు. మట్టి మరియు తాగునీటిలోకి చొరబడే విషపదార్థాలు లేదా ప్రమాదకర పదార్థాలు స్థానిక నివాసితుల ఆరోగ్యానికి ముప్పు కలిగిస్తాయని అన్నారు.

# తిమ్మాయపల్లిలో ఉచిత వైద్య శిబిరం




**నంగునూర్ ప్రజాజ్యోతి :** లోహిత్ సాయి హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ అమిశెట్టి భాస్కర్ ఆధ్వర్యంలో నంగునూర్ మండలం తిమ్మాయపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వివిధ రోగాలకు సంబంధించిన రోగులను పరీక్షించారు. ఉచితంగా మందులు పంపిని చేశారు. ఈ శిబిరంలో జనరల్ పిజియన్,గైనిక్,కార్డియాలజీ, ఆర్తో వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ లతా కృష్ణ, హాస్పటల్ మేనేజర్ లు తిరుపతి రెడ్డి, చంద్రశేఖర్, రమేష్ నవీన్ హాస్పటల్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పై కాంగ్రెస్ పార్టీ చర్యలు తీసుకోవాలి

### రెడ్డి సంఘాల ఐక్య వేదిక డిమాండ్

**సిద్దిపేట ప్రజాజ్యోతి :**కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పై చర్యలు తీసుకోవాలని సిద్దిపేట రెడ్డి సంఘాల ఐక్య వేదిక నాయకులు డిమాండ్ చేశారు. సభా వేదిక ద్వారా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న రెడ్లపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సిద్దిపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి రెడ్డి సంఘాల ఐక్య వేదిక నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడారు. బీసీలపై ప్రేమ ఉంటే తీన్మార్ మల్లన్న, బీసీల కోసం కొట్లాడాలి కానీ, రెడ్డిలపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదు అన్నారు. వెంటనే ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న రెడ్డి లపై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రెడ్డి సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘాల నాయకులు మల్లికార్జున్ రెడ్డి, రామలింగారెడ్డి, అర్చన రెడ్డి పలువురు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలి




### ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి

**సిద్దిపేట ప్రజాజ్యోతి :**ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం కృషి చేయాలని ఎమ్మెల్సీ కూర ప్రభుత్వం రెడ్డి కోరారు శాసనమండలిలోకి కార్పొరేట్ శక్తులు సభ్యులుగా వెళితే ప్రభుత్వ ఉపాధ్యాయుల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి మాట్లాడారు. టీఎస్ యుటిఎఫ్, టీఎస్ ఎస్ టి యు, తెలంగాణ ప్రాంత పిఆర్టియు జేఏసీల తో పాటు జూనియర్, డిగ్రీ యూనివర్సిటీల అధ్యాపకుల మద్దతు తమకే ఉందని ఆయన అన్నారు. స్వతంత్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలోకి దిగిన కొంతమంది కార్పొరేట్ శక్తులు డబ్బుల తో మండలి లో అడుగుపెడదామని చూస్తున్నారని దీనిని ఉపాధ్యాయులు అడ్డుకోవాలని ఆయన కోరారు. మెదక్, నిజాంబాద్, అదిలాబాద్, కరీంనగర్ జిల్లాలోని 44 నియోజకవర్గాల లో దాదాపు 29 వేల ఓటర్ నమోదు అయ్యాయని ఆయన తెలిపారు. కొంతమంది ప్రైవేటు ఉపాధ్యాయులు ఓల్డ్ మేనేజ్మెంట్ ద్వారా డబ్బులు వెదజల్లి ఓ పది పదిహేను వేల ఓట్లను కొనాలని చూస్తున్నారని, దీనిని విజ్ఞులైన ఉపాధ్యాయులు గుర్తించాలని ఆయన కోరారు. ఈనెల 27న జరిగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలో తమ మొదటి ప్రాధాన్యత ఓటును తనకు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఎస్టియు జిల్లా అధ్యక్షులు పట్నం భూపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్, నాయకులు యాదగిరి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాల్లో కాసుల పంట






**నాగిశెట్టిపల్లి లో యదేచ్ఛగా అక్రమ గెస్ట్ హౌస్ నిర్మాణం**

**నిర్మాణం పూర్తయినా నోటీసులు జారీ చేయని కార్యదర్శి**

**నిర్మాణానికి ఎలాంటి అనుమతులు లేవు**

**ఎనిమిది రోజులు సెలవు పెట్టాను.. ఆలోపు నిర్మాణం పూర్తయింది**

**జిల్లా అధికారులు ఆదేశాలిస్తే గెస్ట్ హౌస్ పై చర్యలు**

**నాగిశెట్టి పల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి**

**శామీర్ పేట్, ఫిబ్రవరి 05,(ప్రజాజ్యోతి) :** అనుమతిలేని నిర్మాణాలు మండలంలో నిత్యకృత్యమయ్యాయి. వ్యవసాయ క్షేత్రాలలో అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతూ వాటికి పాటించాల్సిన నిబంధనలను తుంగలో తొక్కి బేకాతరు చేస్తున్నారు.. గ్రామ/మండల స్థాయిలో అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారా....? లేక ఒత్తిడిలో పనిచేస్తున్నారా...? తెలియని పరిస్థితి దాపురించింది. విషయానికొస్తే మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లి మండలం నాగిశెట్టిపల్లిలోని సర్వే నంబర్



4/C/అ/అ/1/2లో ఎలాంటి అనుమతులు లేకుండానే అక్రమ గెస్ట్ హౌస్ నిర్మాణం చేపట్టారు. మూడు నెలలుగా అక్రమ గెస్ట్ హౌస్ నిర్మాణ పనులు పూర్తి చేసుకొని యదేచ్ఛగా ప్రారంభించారు. నిబంధనల ప్రకారం వ్యవసాయ భూమిని నాలా కన్వెన్షన్ చేసుకుని, గ్రామపంచాయతీ నుండి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ను పొందిన తదుపరి నిర్మాణాలు చేప ట్టాల్సి ఉంది. కానీ అవేవి తనకు పట్టనట్లు నిర్మాణ దారులు యదేచ్ఛగా గెస్ట్ హౌస్ నిర్మాణం చేపట్టి ప్రారంభించారు. మూడు నెలలుగా అక్రమ నిర్మా ణాలు జరుగుతున్నప్ప టికీ సంబంధిత శాఖ అధికారులు తమకేమి పట్టనట్లుగా వ్యవహరించినట్లు పలు ఆరోపణలు వచ్చాయి. అక్రమ నిర్మాణాలను నిలిపివేయాలని ఆదేశిస్తూ తూ తూ మంత్రంగా నోటీసులు జారీ చేసి పనులు నిలిపివేయాల్సిన గ్రామ స్థాయి అధికారి అదేమీ చేయకపోవడంతో పనులు పూర్తయ్యాయి. క్షేత్ర స్థాయిలో బాధ్యత వహించాల్సిన సదరు అధికారి చూసి చూడనట్లు వ్యవహరిస్తూ, ఉన్నతాధికారుల దృష్టికి ఈ వ్యవహారం తీసుకెళ్లకపోవడం గమనార్హం. పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యపు ధోరణితో నిబంధనలు పాటించకున్నప్పటికి అక్రమ గెస్ట్ హౌస్ నిర్మాణ పనులు పూర్తిచేసుకున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి అనుమతులు లేకుండా చేపట్టిన అక్రమ గెస్ట్ హౌస్ నిర్మాణంపై, నిర్లక్ష్యంగా వ్యవహరించిన పంచాయతీ కార్యదర్శి పై తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

**పంచాయతీ కార్యదర్శి వివరణ**

ఇట్టి విషయంపై నాగిశెట్టి పల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శిని వివరణ కోరగా.... మూడు నెలలుగా వ్యవసాయ క్షేత్రంలో అక్రమ గెస్ట్ హౌస్ నిర్మాణ పనులు జరుగుతున్న మాట వాస్తవమేనన్నారు. నిర్మాణ పనులను నిలిపివేయాల్సిందిగా గతంలో హెచ్చరిక జారీ చేసినా సంబంధిత నిర్మాణదారుడు పనులు నిలిపివేయలేదని తెలిపారు. నిర్మాణ సమయంలో 8రోజులు సెలవు పెట్టానని ఆలోపు నిర్మాణం పూర్తి దశకు చేరుకుందన్నారు. అక్రమ నిర్మాణదారునికి బుధవారం మొదటి నోటీసు జారీ చేసినట్లు తెలిపారు. జిల్లా అధికారులు ఆదేశాలిస్తే గెస్ట్ హౌస్ పై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.



స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ హైదరాబాద్ సర్కిల్ యొక్క 26వ సర్వసభ్య సమావేశం ప్రధాన కార్యదర్శి శ్రీ రాజగోపాలన్ శ్రీరామ్, అధ్యక్షులు చక్రవర్తుల శ్రీధర్ గారి ఆధ్వర్యంలో జనవరి 25, 26 తేదీల్లో హైదరాబాద్లో గల ది అడ్రస్ కన్వెన్షన్ (నార్సింగి) లో నిర్వహించడం జరిగింది. సుమారు 6000 మంది SBI స్టాఫ్ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది..ప్రధాన కార్యదర్శి శ్రీ శ్రీరాం గారు పదవి విరమణ పొందుతున్న కారణంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది.
నూతన అధ్యక్షులుగా చక్రవర్తుల శ్రీధర్ గారు, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస శాండిల్య గారు ఎన్నిక అవ్వడం జరిగింది.వివిధ మాడ్యూల్స్ కి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది..కొత్త కార్యవర్గం ఫిబ్రవరి 3వ తేదీన శాస్త్రోక్తంగా, సభ్యుల హర్షధ్వానాల మధ్య తమ భాద్యతలను స్వీకరించారు..యూనియన్ సభ్యులు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని నూతన కార్యవర్గ సభ్యులకు శుభాభినందనలు తెలియచేయడం జరిగింది.

## గడ్డం యుద్ధం రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్బంగా వారి విగ్రహానికి పులా మాలవేసి ఘన నివాళులర్పించినారు



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 5(ప్రజా జ్యోతి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 131 డివిజన్ క్కుత్బుల్లాపూర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం రాజేందర్ టెడ్డి తండ్రి కి.శే ,గడ్డం యుద్ధం రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి పులా మాలవేసి ఘన నివాళులర్పించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి .ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి ,మాజీ జడ్పీ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్రెడ్డి ,కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనాల సంజీవరెడ్డి ,కోలన్ రాజశేఖర్ రెడ్డి ,కోలన్ వీరేందర్ రెడ్డి ,కోలన్ జీవన్ రెడ్డి ,సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## మహిళ కార్మికురాలికి న్యాయం చేసిన - బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 5(ప్రజా జ్యోతి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాంధీనగర్ ఇండస్ట్రీ ఏరియాలో "శ్రీ జీవన్ పాలిమర్ కంపెనీ లో మహిళ కార్మికురాలు గత కొన్ని సంవత్సరాల నుండి పని చేయడం జరుగుతుంది... శ్రీ జీవన్ పాలిమర్ కంపెనీ లో పాత మేనేజ్ మెంట్ వెళ్లిపోవడంతో కొత్త మేనేజ్ మెంట్ రావడంతో కంపెనీలో పని చేస్తున్న మహిళా కార్మికురాలకు రావాల్సిన గత 2023, సంవత్సరం డిసెంబర్ నెల వేతనం రావాల్సి ఉండగా ఏదో రకంగా మభ్యపెడుతూ ఇబ్బందులకు గురి చేస్తూ మహిళ కార్మికురాలను బయటకు పంపించేవారు.. మహిళ కార్మికరాలకు ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి కార్మికుల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అతని గురించి తెలుసుకొని రవిసింగ్ ఆఫీస్ వద్దకు వెళ్లి మహిళ కార్మికురాలికి జరిగిన అన్యాయం గురించి చెప్పుకున్నారు.. ఆ తర్వాత వెంటనే స్పందించిన, రవిసింగ్ హుటాహుటిన, 'శ్రీ జీవన్ పాలిమర్ కంపెనీ దగ్గరికి వెళ్లి మేనేజ్ మెంట్ తో మాట్లాడి మహిళ కార్మికురాలికి రావలసిన వేతనం గురించి పలుమార్లు చర్చించి, మహిళ కార్మికురాలకి గత 2023, సంవత్సరం డిసెంబర్ నెల వేతనం ఇప్పించడం జరిగింది... మహిళ కార్మికురాలు మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి నా తరపున, మా కుటుంబ సభ్యుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు..

# కేంద్ర ప్రభుత్వ కార్మిక, కర్షక వ్యతిరేక బడ్జెట్ కు, కార్మిక వ్యతిరేక యాజమాన్యల అనుకూల 4 కొడ్లఅమలుకు నిరసన

**కేంద్ర ప్రభుత్వ కార్మిక, కర్షక వ్యతిరేక బడ్జెట్ కు, కార్మిక వ్యతిరేక యాజమాన్యల అనుకూల 4 కొడ్లఅమలుకు నిరసనగా జీడిమెట్ల పారిశ్రామికవాడలో**

**-కార్మిక సంఘాల నిరసన ప్రదర్శనలో ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్.డీ యూసుఫ్**

**-మాజీ శాసనసభ్యులు శ్రీశైలం గౌడ్ కేంద్ర ప్రభుత్వానికి హెచ్చరిక**

**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 5(ప్రజా జ్యోతి) :** కేంద్ర కార్మిక సంఘాల పిలుపులో భాగంగా ఐ. డీ. ఏ. జీడిమెట్ల పారిశ్రామికవాడలో కార్మిక సంఘాలు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ప్రదర్శన అనంతరం జరిగిన సభకు ఏఐటీయూసీ మేడ్చల్ జిల్లా నాయకులు ఇ. ఉమా మహేష్,ఐ ఎన్.టి.యూ.సి. రాష్ట్ర అధ్యక్షులు గుంజా శ్రీనివాస్,సి ఐ టీ యూజిల్లా నాయకులు కె. లక్ష్మణ్ అధ్యక్షత వహించారు.ఈ ప్రదర్శనలో ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్. డీ. యూసుఫ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో కార్మిక సంక్షేమానికి ఏలాంటి కేటాయింపులు చేయలేదు. తెలంగాణ రాష్ట్రానికి కూడా ఎలాంటి కేటాయింపులు లేవు. ఇది కార్మిక,




కర్షక, ప్రజా వ్యతిరేక బడ్జెట్. ఈ బడ్జెట్ లో కార్పొరేట్ కంపెనీ ల ప్రయోజనాలకు పెద్ద పీట వేశారు. అంతే కాకుండా కార్మికవర్గం గత వంద సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను పూర్తిగా రద్దు చేసి కార్మికులకు వ్యతిరేకం గా యాజమాన్యలకు అనుకూలంగా 4 కోడ్ లను తెచ్చి ఏప్రిల్ 1వ తేది నుండి అమలు చేస్తామని ప్రకటించడం కార్మిక వర్గాన్ని తీవ్రంగా అణిచివేయడమేనని అన్నారు. కోడ్లు అమలైతే భవిష్యతులో పర్మనెంట్ ఉద్యోగాలు ఉండవని, వాటి స్థానంలో కాలపరిమితితో కూడిన ఉద్యోగాలు వుంటాయని, యాజమాన్యం ఉద్యోగ కాలం నిర్ణయిస్తుందని ఇది అత్యంత ప్రమాదకరమైన దోపిడీ అని, కార్మికులు యాజమాన్యాల ముందు బానిసలుగా ఉడాల్సివస్తుందని తెలిపారు. యాజమాన్యాలు వారానికి 72గంటలు పని చేయాలిని ఒకరు అంటే లేదు 90గంటలు పని చేయాలని మరొకరు అంటున్నారని, కొడ్ల ప్రకారం చట్టభద్ధ సమ్మె చేయటానికి అవకాశం లేదని, సంక్షేమ పధకాలకు గ్యారెంటీ లేదని అన్నారు. కొడ్ల లో కార్మిక అనుకూల అంశాలు ఏవీ లేవని, గతంలో సాధించుకున్న 44 కార్మిక చట్టాలను పునరుద్ధరించి కొడ్లను రద్దు చేసేవరకు పోరాటం చేయాలని కార్మిక వర్గానికి పిలుపు నిచ్చారు. లిఐ.ఎన్.టి. యు.సి. రాష్ట్ర నాయకులు కూత్బుల్లాపూర్ మాజీ శాసన సభ్యులు కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతు కేంద్ర కార్మిక వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. బడ్జెట్ లో తెలంగాణకు తీవ్రంగా అన్యాయం జరిగిందని తెలంగాణ కు కేటాయింపులు చేయాలని డిమాండ్ చేసారు. కొడ్ల అమలు ను ఆపివేయాలని, ఇప్పుడున్న కార్మిక చట్టాలను అమలు చేయాలని లేకుంటే అన్ని కార్మిక సంఘలతో కలిసి తీవ్రస్థాయిలో పోరాటాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సి. ఐ. టి. యు. జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొట్ కంపెనీ ల ప్రభుత్వం గా పని చేస్తుందని కార్మిక కర్షక వ్యతిరేకం గా విధానాలను నిర్ణయిస్తుందని, రైతు వ్యతిరేక చట్టాలను కొత్త రూపంలో తేవటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వి. శ్రీనివాస్ వందనసుమర్పణ చేసారు. ఈ కార్యక్రమం లో ఐ. ఎన్. టి. యు. సి. నాయకులు జి. ఐలయ్య గౌడ్ ఏఐటీయూసీ నాయకులు ఎమ్. నర్సింహా రేడ్డి,బక్కరి మల్లేష్, మహేందర్, కనకయ్య, సి.ఐ.టి.యు నాయకులు అంజయ్య, దేవదానం పాల్గొన్నారు.

# కుల గణన కాలయాపనకే తప్ప బీసీలకు ఒరిగేదేమీ లేదు...!

- జనాభా ప్రాతిపదికన చట్టబద్ధంగా రిజర్వేషన్స్ కల్పించాలి
- చట్టసభల్లో కులగణనపై చర్చతో బీసీలకు న్యాయం జరగదు
- బీసీల జనాభాను తగ్గించి చూపడం ఓసీల జనాభాను పెంచిచూపడం కుట్రపూరితం
- వికారాబాద్ జిల్లా టీ. జేఏసీ చైర్మన్ ముకుంద నాగేశ్వర్

**పరిగి, ఫిబ్రవరి 05 (ప్రజాజ్యోతి):** శాసనసభలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన కుల గణన రిపోర్టు ప్రభుత్వం కొండను తవ్వి ఎలుకను పట్టినట్టుగా ఉన్నదని, కుట్రపూరితంగా బీసీల జనాభాను తగ్గించి చూపడం ఓసీల జనాభాను పెంచిచూపడం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్స్ పరిరక్షించుకొని తమ అల్ప సంఖ్యాక వర్గాలకు న్యాయం చేస్తూ అత్యధిక జనాభా ఉన్న బీసీలకు అన్యాయం చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థకు మంచిది కాదని వికారాబాద్ జిల్లా టీ. జేఏసీ చైర్మన్ ముకుంద నాగేశ్వర్ పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. జనాభా ప్రాతిపదికన చట్టసభల్లో ప్రాతినిధ్యం ఉండాలని రాజ్యాంగం చెబుతున్నా ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, మంత్రివర్గంలో జనాభా ప్రాతిపదికన బీసీలకు అవకాశం ఇవ్వని రాజకీయ పార్టీలు శాసనసభ వేదికగా స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీలపరంగా జనాభా ప్రాతిపదికన ఇస్తామని, ఇతర పార్టీలను ఇవ్వమని చెప్పడం హాస్యాస్పదం అన్నారు.బీసీలను మభ్య పెట్టి స్థానిక సంస్థల ఎన్నికలలో లబ్ది కోసమే కులగణన రిపోర్టును శాసనసభలో ప్రవేశపెట్టినట్టుగా ఉందని, కానీ బీసీలకు న్యాయం చేయడానికి అన్నట్లుగా లేదని ఆరోపించారు. తెలంగాణలో గతంలో ఇందిరమ్మ పాలన అంటే



బడుగు బలహీనవర్గాల పాలన అని అర్థం, అప్పుడు ఇందిరా గాంధీని వ్యతిరేకించిన ఒకటి రెండు వర్గాలే ఇప్పుడు ఇందిరమ్మ రాజ్యం అంటూ అధికారంతో ప్రజలందరినీ మోసం చేస్తున్నాయని అన్నారు. ఎటువంటి కులగణన జనగణన లేకుండా విద్య ఉద్యోగాల్లో 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ ఇస్తున్నట్లుగా బీసీలకి జనాభా విద్య, ఉద్యోగ, ఉపాధి, చట్టసభల్లో జనాభా ప్రాతిపదికన 56% రిజర్వేషన్ అమలు చేయాలని కోరారు. అదేవిధంగా మెజారిటీ బీసీ సామాజిక వర్గం ఓటుతో అధికారంలోకి వస్తున్న రాజకీయ పార్టీలు అన్ని వర్గాలకు ప్రభుత్వంలో, పాలనలో, బడ్జెట్ కేటాయింపుల్లో జనాభా ప్రాతిపదికన ప్రాతినిత్యం కల్పించనప్పుడు బీసీలు అన్ని రకాల చట్టసభలకు సంబంధించిన ఎన్నికలలో అన్ని జనరల్ స్థానాలలో పార్టీలకు అతీతంగా ఐకమత్యంతో అన్ని జనరల్ స్థానాలలో పోటీచేసి బీసీలను గెలిపించుకొని రాజకీయ పార్టీలకు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని సూచించారు. జనాభా ప్రాతిపదికన ప్రజలకు అవకాశాలు కల్పించకుండా మెజారిటీ ప్రజల చట్టబద్ధ హక్కులను కాలరాస్తున్న రాజకీయ పార్టీలు భవిష్యత్తులో భూస్థాపితం అవడం ఖాయం అని అన్నారు. బీసీలు ఓటు చైతన్యంతో రాజ్యాధికార దిశగా అడుగులు వేయాలని ముకుంద నాగేశ్వర్ కోరారు.

## డూపాంట్ సీఎస్ఆర్ ఆధ్వర్యంలో పాఠశాలల్లో మరుగుదొడ్లు ప్రారంభం

**ముషీరాబాద్, ఫిబ్రవరి 05 (ప్రజా జ్యోతి) :** సేఫ్ వాటర్ నెట్‌వర్క్ ఇండియా, డుపాంట్ సీఎస్ఆర్ బృందం ఆధ్వర్యంలో నగరంలోని రెండు పాఠశాలల్లో టాయిలెట్ సౌకర్యాలను ప్రారంభించినట్లు సేఫ్ వాటర్ నెట్‌వర్క్ ఇండియా ప్రోగ్రామ్స్ పార్టనర్‌షిప్స్ వైస్ ప్రెసిడెంట్ పూనమ్ సేవక్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ బోవెన్‌పల్లిలోని బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాలతో పాటు తిరుమలనగర్‌లోని ప్రభుత్వ హైస్కూళ్లలో మడ్‌ఫోర్ట్ చొరవతో నిర్మించిన 10 మరుగుదొడ్లు, 21 మూత్రశాలలు, మడ్‌ఫోర్ట్‌లో 16 మరుగుదొడ్లు, 23 మూత్రశాలలు 1120 మంది విద్యార్థులకు సహాయ పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా సంస్థల ప్రతినిధులు క్రిషన్ ఫోఫాలియా, ఉమా శ్రీరాములు, సీతా రామాంజనేయులు, సుఖేందు బందు, టాట్యానా ద్యద్యుక్ తోపాటు స్కూల్ ప్రిన్సిపాళ్లు మధుసూదన్ రెడ్డి, ఐరీన్ సుప్రద పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 5(ప్రజా జ్యోతి):** శాసనసభలో బిఆర్ఎస్ పార్టీ విప్ గా నియమితులైన కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ కొంపల్లి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ , మాజీ కార్పొరేటర్ రజిత రవికాంత్,దుండిగల్ మున్సిపాలిటీ భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నాచారం సునీత మురళీ యాదవ్ , నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి , నాయకులు, తదితరులు

# కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో పేద మధ్యతరగతి రైతు సంక్షేమానికి పెద్దపీట

**దేశాన్ని పరుగులు పెట్టించే చారిత్రక బడ్జెట్**

**బడ్జెట్లో అన్ని వర్గాలకు ప్రాధాన్యత**

**12 లక్షల వరకు టాక్స్ మినహాయింపు కోట్లాదిమందికి గొప్ప శుభవార్త**

**50 లక్షల కోట్ల బడ్జెట్ కేటాయింపులనుప్రతిపక్షాలు జీర్ణించుకోలేకపోతున్నాయి**

**మండల బిజెపి అధ్యక్షులు మొగిలి మహేష్**

**చొప్పదండి ,ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి):** కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశ స్థితిగతినే మారుస్తుందని, బడ్జెట్ కేటాయింపులన్నీ వికసిత్ భారత్ లక్ష్యంగానే జరిగాయని , అన్ని వర్గాలకు న్యాయం చేసే విధంగా కేంద్రమంత్రి నిర్మల సీతారామన్ చారిత్రక బడ్జెట్ ను ప్రవేశపెట్టారని బిజెపినాయకులు అన్నారు. బడ్జెట్ కేటాయింపులపై హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం బిజెపి చొప్పదండి రూరల్ మండల శాఖ ఆధ్వర్యంలో ప్రధాని మోడీ చిత్రపటానికిపాలాభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. బీజేపీ మండల అధ్యక్షులు మొగిలి మహేష్ మాట్లాడుతూ బడ్జెట్లో అన్ని వర్గాలకు మేలు చేసే విధంగా కేటాయింపులు జరిగాయన్నారు. ప్రధానంగా రక్షణ, విద్య, వైద్యం, వ్యవసాయం , స్కిల్



డెవలప్మెంట్ లకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని, అందుకు తగిన విధంగా బడ్జెట్లో భారీగా నిధులు కేటాయించారన్నారు. ముఖ్యంగా క్యాన్సర్ తో పాటు 36 రకాల ప్రాణాంతక వ్యాధులకు సంబంధించిన మెడిసిన్ పై కస్టం డ్యూటీ నుంచిమినహాయించడంతో వాటికి సంబంధించిన మందులు ఇకపై చౌకగా లభిస్తాయన్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో క్యాన్సర్ డే కేర్ సెంటర్లు ఏర్పాటు చేయడం, క్యాన్సర్ పేషెంట్లకు అవసరమైన మందులు చౌకగా లభించే విధంగా బడ్జెట్లో కేటాయింపులు జరపడం శుభపరిణామమన్నారు. కిసాన్ క్రెడిట్ కార్డు పరిమితి మూడు లక్షల నుండి 5 లక్షల వరకు పెంపు, పప్పుధాన్యాల ఉత్పత్తికి సమృద్ధి పథకం, పండ్లు కూరగాయల ఉత్పత్తికి కొత్త పథకం ప్రారంభం చేయడం, పీఎం ధన్ ధాన్య కృషి యోజన పేరుతో కొత్త పథకాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టడం లాంటివి రైతాంగానికి ఎంతో తోడ్పాటునిస్తాయన్నారు. 50 లక్షల కోట్ల బడ్జెట్ కేటాయింపులు చారిత్రకమైందని, బడ్జెట్ కేటాయింపులన్నీ అన్ని వర్గాలకు, ముఖ్యంగా పేద మధ్యతరగతి ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు చిల్ల శ్రావణ్, తాజా మాజీ ఎంపిటిసి తోట కోటేష్ ,బిజెపి సీనియర్ నాయకులు సింగిరెడ్డి భూమిరెడ్డి, మొగిలి సారయ్య, ఊకంటి నరసింహారెడ్డి, బత్తిని ప్రశాంత్, శివశంకర్, కొత్తూరు భూమయ్య, తాటికొండ కుమార్ ,మధుసూదన్ రెడ్డి, ఎడ్ల సురేష్ ,ముద్దం చందు, విటల్ ,రమేష్, వెంకటరమణ, దయ్యాల శేఖర్, జిట్ట కుమార్, చల్ల అనుష్ ,గుర్రం సమరసింహారెడ్డి, రాజిరెడ్డి గంగారం రాజేందర్, గంగు సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పోరాటల కేసులను తక్షణమే ఎత్తివేయాలి




**బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ**

**చొప్పదండి, ఫిబ్రవరి 5 ( ప్రజా జ్యోతి):** ప్రజా సమస్యల పై నిరంతరం ప్రజల కోసం ప్రభుత్వాలపై పోరాటం చేసిన అన్ని పార్టీల నేతలు, ప్రజా సంఘాల నాయకులపై ప్రభుత్వాలు పెట్టిన కేసులను ఎత్తివేయాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చొప్పదండి మండలం గుమ్లపూర్ గ్రామ ప్రజలు 2019 సంవత్సరంలో అందరు కలిసి నీటి పారుదల లేని మా గ్రామం లోని మా చెరువులను నింపాలని ఉద్యమం చేశామని తెలిపారు. రైతులు వేసిన పంటలు ప్రతి సంవత్సరం నీళ్లు లేక ఎండిపోతుంటే రైతులు పెట్టిన పెట్టుబడి రాలేక రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితిలో ఉంటే గ్రామ ప్రజలందరూ కలిసి ధర్నా చేశామని వివరించారు. గ్రామానికి తూర్పున ఆఫ్ కిలోమీటరు దూరంలో శ్రీరాం సాగర్ కెనాల్ నీళ్లు పారుతుంటే పడమర ఆఫ్ కిలోమీటరు దూరంలో గాయిత్రి పంప్ హౌస్ నుండి మధ్యమానేరు నీరు కళ్ల ఎదుటే వెళ్తుంటే గత కెసిఆర్ ప్రభుత్వం పై రైతులందరం కలసి ధర్నా చేపట్టామని వివరించారు. కానీ కుట్రతో కొంత మంది రైతులైన బత్తుల లక్ష్మీనారాయణ, వెల్మ బాపు రెడ్డి, మునిగాల రాజేందర్ ల పై కేసులు నమోదు చేశారని వాపోయారు. గత ఐదు సంవత్సరాల నుండి కోర్టు చుట్టూ తిరుగుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కేసును ఎత్తివేయాలని లక్ష్మీనారాయణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

# చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని సందర్శించిన ఒడిశా రాష్ట్ర బృందం



**చొప్పదండి, ఫిబ్రవరి 5 ( ప్రజా జ్యోతి):** ఒడిశా రాష్ట్ర కో ఆపరేషన్ డిపార్ట్మెంట్ అడిషనల్ ఆర్ సి ఎస్ సంతోష్ కుమార్ సాహు నేతృత్వంలో 20 మంది సభ్యులు గల బృందం బుధవారం చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని సందర్శించారు. సంఘం పాలకవర్గం, సిబ్బంది వారికి ఘన స్వాగతం పలికారు.ఒడిశా బృందం సంఘం పనితీరును, రైతాంగానికి అందుతున్న సేవల గురించి, సంఘం దేశంలోనే అత్యున్నత సంఘంగా పేరు తెచ్చుకోవడం వంటి విషయాలపై ఆరా తీశారు. సంఘం సాధించిన అభివృద్ధిని వారు అభినందించారు. కార్యక్రమంలో పి డి సి రిసోర్స్ పర్సన్ సత్యనారాయణ, పి డి సి ఇంచార్జి విష్ణు వర్ధన్ రెడ్డి, అభినవ్, డైరెక్టర్లు గుర్రం ఆనంద రెడ్డి, కళ్లెం లక్ష్మా రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# టియుడబ్ల్యూజే-ఐజెయు కరీంనగర్ జిల్లా శాఖ 2025 డైరీ ఆవిష్కరణ...

**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 05, (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం టియు డబ్ల్యూజె ఐజేయు కరీంనగర్ జిల్లా శాఖ ముద్రించిన 2025 డైరీని స్థానిక యూనియన్ కార్యాలయం ప్రెస్ భవన్ లో ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు నగునూరి శేఖర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా శాఖ అధ్యక్ష కార్యదర్శులు గాండ్ల శ్రీనివాస్ కొయ్యడ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కరీంనగర్ జిల్లా శాఖ డైరీ ని ముద్రిస్తుందని అందులో భాగంగానే ఈ సంవత్సరం కూడా 2025 డైరీని ముద్రించామని... జర్నలిస్టుల దినచర్యలో భాగంగా ఉపయోగపడే విధంగా సమగ్ర సమాచారంతో అందరికీ ఉపయోగపడే విధంగా ఉంటుందని ప్రపంచంలో జరిగే ప్రతి విషయాన్ని అందులో పొందుపరచుకునే విధంగా ఉంటుందని ఈరోజు డైరీ ని ఆవిష్కరించుకోవడం సంతోషకరంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎలగందుల రవీందర్, కోశాధికారి గాజుల వెంకటేష్ రాష్ట్ర హెల్త్ కమిటీ సభ్యులు విజయసింహారావు, నర్సింగోజు మహేందర్, రాష్ట్ర సోషల్ అండ్ డిజిటల్ మీడియా క్యాంపెనింగ్ కమిటీ సభ్యులు ఒంటెల కృష్ణ, జాతీయ కౌన్సిల్ సభ్యులు సయ్యద్ ఇమాముద్దీన్ ఉమ్మడి జిల్లా ఎలక్ట్రానిక్



మీడియా ప్రధాన కార్యదర్శి ఊరడి రవీందర్ జిల్లా ఉపాధ్యక్షులు గాండ్ల సంపత్, ఏ శైలేందర్, ఎండి సుకూర్, సంయుక్త కార్యదర్శులు దాడి సంపత్, పోలు సంపత్, నిజ నిర్ధారణ కమిటీ కన్వీనర్ ఎంఏ అసాద్, వెల్ఫేర్ కమిటీ కన్వీనర్ తోడేటి తిరుపతి, జిల్లా కార్యవర్గ సభ్యులు జన్నారం శ్రీనివాస్, కె గంగరాజు, ఎలిగేటి శ్రీనివాస్, సిరిసిల్ల అనిల్, ఏండి రఫీ, ఆర్ నర్సింగం, బుర్ర పరశురామ్ గౌడ్, కె రఘు, కె చేతన్ క్రాంతి, బి సదానందం, జి కేశవరెడ్డి, ఎండి అఫ్జల్ పాషా, జక్కుల సుమ, రామడుగు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జి రామస్వామి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు పాల్గొన్నారు.

# ఎస్సై శ్వేత కుటుంబాన్ని ఓదార్చిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**చొప్పదండి, ఫిబ్రవరి 5 ( ప్రజా జ్యోతి):** మండలంలోని ఆర్నకొండ గ్రామానికి చెందిన సబ్ ఇన్స్పెక్టర్ కొక్కుల శ్వేత మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కాంగ్రెస్ నాయకులతో కలిసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని, ప్రభుత్వంతో మాట్లాడి ఎక్స్ గ్రేషియాతో పాటు వారి కుటుంబ సభ్యులలో ఒకరికి ఉద్యోగం ఇప్పించే బాధ్యత తాను తీసుకుంటానని భరోసా కల్పించి తక్షణ ఖర్చుల కోసం ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అత్య అవసరస్థితిలో రక్తదానం



**- 42 వ సారి రక్త దానం చేయడం విశేషం**

**- అత్యవసర సమయంలో అన్ని వేళలా ముందుంటున్న**

**- ప్రయివేటు మెడికల్ ప్రాక్టీషనర్ ఆర్ యం పీ వైద్యుడు విభుది ఆంజనేయులు (అంజి) చిన్నపూర్.**




**కోరుట్ల ఫిబ్రవరి 05 ప్రజాజ్యోతి ప్రతినిధి:** కోరుట్ల కు చెందిన వహీద్ డెంగ్యూ జ్వరం తో ప్రభుత్వ అసువత్రి లో చేరగా రక్త కణాలు 5 వేలకు పడిపోగా అత్యవసరంగ రక్త కణాలు కావాలని వైద్యులు కోరగ వెంటనే రోగి బంధువులు జగిత్యాల సామజిక కార్యకర్త రియాజుద్దీన్ కు సమాచారం ఇవ్వగా వెంటనే వారి మిత్రుడు అంజి ని విషయం తెలపగా చిన్నపూర్ నుండి జగిత్యాల కు వచ్చి రక్త దానం చెయ్యడం జరిగింది..అంజి ఎల్లప్పుడు సమాజిక సేవలో ముందు వరుసలో ఉంటూ అనేక కార్యక్రమాలు చెయ్యడం విశేషం.కరోనా కాలంలో పేద వారికి 32 రోజుల పాటు వారి మిత్ర బృందం తో కలిసి అన్నదానం చేశారు.ఇంకా ఎన్నో కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనే వ్యక్తి అంజి. దీనితో 42 వ సారి రక్త దానం చెయ్యడం విశేషం.రక్త దానం చేసిన అంజి ని జగిత్యాల జిల్లా ప్రాణ దాతల సమూహం సభ్యులు మరియు వారి మిత్ర బృందం రోగి బంధువులు తదితరులు అభినందించారు.

# ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి క్షిరాభిషేకం

**జమ్మికుంట, ఫిబ్రవరి05, ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో పట్టణ బిజెపి అధ్యక్షుడు కొలకాని రాజు ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర హొంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ చిత్రపటానికి క్షిరాభిషేకం చేశారు.. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై హర్షం వ్యక్తం చేస్తూ ఈ కార్యక్రమంలో కొలకాని రాజు మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ లో విద్య, వైద్య, వ్యవసాయ, రక్షణ, వృత్తి నైపుణ్య రంగాలకు అధిక నిధులు మంజూరు చేసింది అని, ఇది నిరుపేదలకు, మధ్యతరగతి ప్రజలకు, వ్యాపారవర్గాలకు, ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగులకు మేలు చేసే విధంగా సంవత్సర ఆదాయ పన్ను 7లక్షల నుంచి 12 లక్షలకు అంటే ఒకేసారి ఐదు లక్షల రూపాయలు పెంపు దేశ చరిత్రలో ఏ ప్రధాని చేయలేని సాహసం చేసి 12 లక్షల వరకు పెంచి, ఒక పైసా కుడా పన్ను విధించకుండా, రాయితీ ఇచ్చిందని, ఇది జీర్ణించుకోలేక కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలంగాణ కి అన్యాయం జరిగిందని, అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని కేంద్ర బడ్జెట్ పై అవాకులు చవాకులు మాట్లాడితే రానున్న రోజుల్లో ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు, ఈ



కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, ఓబీసీ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, కోరే రవీందర్, రాజేష్ రాకూర్, మోతే స్వామి, ఇటుకల స్వరూప, రాకేష్ ఠాకూర్, కైలాసకోటి గణేష్, కొమ్ము అశోక్, బచ్చు శివకుమార్, కొండ్ల నగేష్, యాంసాని సమ్మయ్య,బల్సుకురి రాజేష్, రాచపల్లి ప్రశాంత్, గర్రేపల్లి నిరూపారాణి, ఎనమనగండ్ల రామస్వామి, ఉడుగుల రవికుమార్, శ్రీవర్తి అఖిల్, శ్రీవర్తి ప్రవీణ్, ఉడుగుల మహేందర్, ముకుంద సుధాకర్, అప్పల రవీందర్, కన్నెబోయిన బద్రయ్య, కేశ స్వరూప, మైస లక్ష్మీ, పసూనుటి శివ, ఓజ్జా శరత్, తిరుపతి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు..

# ఎమ్మెల్సీ పోలింగ్ స్టేషన్ లని పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

**కోరుట్ల ఫిబ్రవరి 05 ప్రజాజ్యోతి ప్రతినిధి:** జగిత్యాల అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ శ్రీమతి బీ. ఎస్.లత బుధవారం రోజు కోరుట్ల లోని ఎమ్మెల్సీ పోలింగ్ స్టేషన్ లని పరిశీలించారు. ఈ నెల 27 న జరగబోయే " మెదక్ నిజామాబాద్ అదిలాబాద్ కరీంనగర్ " పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్ ప్రక్రియని నిర్వహించేందుకు గాను తగిన ఏర్పాట్ల కోసం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల లోని ఎంపిక చేసిన 225, 226, 227, 228 నాలుగు పట్టభద్రుల పోలింగ్ స్టేషన్ లని , 142 ఉపాధ్యాయుల పోలింగ్ స్టేషన్ ని సందర్శించి తగు సూచనలు చేశారు. ఈ పర్యటనలో అడిషనల్ కలెక్టర్ ( రెవెన్యూ ) తో పాటు ఆర్డీవో జీవాకర్ రెడ్డి, తహసిల్దార్ కిషన్ , గిర్ధావర్ రాజేందర్ రావు లు ఉన్నారు.

# ఎస్సీ వర్గీకరణ, కుల గణనను ఆమోదించిన తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు

**– ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్**

**కోరుట్ల ఫిబ్రవరి 05 ప్రజాజ్యోతి ప్రతినిధి:** గత ముప్పై సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణకు ఉద్యమిస్తున్న మాదిగల పోరాటాలు ఫలించేలా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ, బిసి కుల గణనను ఆమోదించడాన్ని స్వాగతిస్తున్నామని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ, అంబేద్కర్ యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.బుధవారం కోరుట్లలోని టిపిఎస్ జేఏసీ కార్యాలయంలో జగిత్యాల జిల్లా అధ్యక్షుడు బోనగిరి మల్లారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పేట భాస్కర్ మాట్లాడుతూ జస్టిస్ షమీమ్ అక్తర్ ఏకసభ్య కమిషన్ నివేదికను అమోదించిన ప్రభుత్వం ఎస్సీ 59 కులాలను మూడు గ్రూపులుగా వర్గీకరణ చేసిందని, బిసి కుల గణన సర్వే ను కూడా అమోదం తెలుపుడం రాష్ట్ర ప్రభుత్వ చిత్తశుద్ధి కి నిదర్శనమని వెంటనే



ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వర్గీకరణ అమలు చేయాలని పేట భాస్కర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ పిబ్రవరి 7న లక్ష డప్పులు వేల గొంతుల మహా ప్రదర్శన పిలుపు బాగ పనిచేసిందని, దేశ వ్యాప్తంగా వర్గీకరణ అములు చేసేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పేట భాస్కర్ స్పష్టం చేశారు.



ఈసమావేశంలో టిపిఎస్ జేఏసీ జిల్లా అధ్యక్షులు బోనగిరి మల్లారెడ్డి, రైతు విబాగం అధ్యక్షులు ఎలిశెట్టి గంగారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండారి శంకర్, షాహిద్ మహ్మద్ షేక్, జిల్లా ప్రధాన కార్యదర్శి గజ్జెల రాజు, అధికార ప్రతినిధి చిర్ర చందు, పట్టణ అధ్యక్షులు శనిగారపు రాజేష్ నాయకులు పోగుల శేఖర్,గణేష్,రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## సోమరాజు సీతారామారావు ఆధ్వర్యంలో తుమ్మల యుగంధర్ పుట్టినరోజు వేడుక



**పెనుబల్లి, ఫిబ్రవరి 05, (ప్రజాజ్యోతి):** పెనుబల్లి మండల కేంద్రంలోని వి ఎం బంజర ఆర్కే ఫంక్షన్ హాల్ నందు మంగళవారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు యుగంధర్ జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహించారు. పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కేక ను కట్ చేసి మన యుగంధర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అభయాంజనేయ స్వామి దేవస్థానం నందు ప్రత్యేకపు పూజా కార్యక్రమాలు నిర్వహించి అన్నదానం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సోమరావు సీతారామారావు, కేసరి శ్రీనివాస్ రెడ్డి, మిట్టపల్లి కిరణ్ కుమార్, మోరంపూడి బాబురావు, దూదిపాళ్ల ప్రసాదు, చీకటి రామారావు, పంది వెంకటేశ్వరరావు, ఆళ్ల రాజ, పసుమర్తి విశ్వనాథ్, గోదా చెన్నారావు, వంగా నిరంజన్ గౌడ్, భూక్య ప్రసాద్, మేక తోటి కాంతయ్య, కర్రి కమలాకర్ రావు, ఎస్.కె కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ నిరసన తెలిపిన ప్రగతి శీల మాల విద్యార్థి సమాఖ్య




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** బుధవారం ఖమ్మం అంబేద్కర్ సెంటర్ లో రిజర్వేషన్ వర్గీకరణ బిల్లు ను తెలంగాణ రాష్ట్రం ఆమోదించి మాలలకు తీరని అన్యాయం చేయడం ద్వారా జరిగిన అన్యాయాన్ని తీవ్రంగా ఖండిస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి తీవ్ర హెచ్చరిక ను జారీ చేసిన ప్రగతి శీల మాల విద్యార్థి సమాఖ్య కమిటీ తెలంగాణ నిరసన తెలిపింది.తెలంగాణా రాష్ట్రంలో ఉన్నటువంటి ఎంపీలు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ఇప్పటికైనా మీ యొక్క వాయిస్ ని వినిపించుకుంటే రాబోయే ఎలక్షన్లలలో భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని ప్రగతిశీల మాల విద్యార్థి సమైక్య తెలంగాణ తెలిపింది.... కమిటీ సభ్యులు మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రగతి శీల మాల విద్యార్థి సమాఖ్య కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## క్లినికల్ అప్రెంటిస్షిప్ శిక్షణ కొరకు ఫిబ్రవరి 15లోగా దరఖాస్తు చేసుకోవాలి

**జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కె.రవిబాబులి**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ఇంటర్మీడియట్ ఎం.పీ.హెచ్.డబ్ల్యూ (ఫిమేల్ ) ఒకేషనల్ కోర్సులో ఉత్తీర్ణులైన వారికి ఒక సంవత్సరం క్లినికల్ అప్రెంటిస్ షిప్ శిక్షణ ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నందు అందించనున్నట్లు, శిక్షణకు ఎంపికైన వారు వెయ్యి రూపాయలు ఆసుపత్రి పేరునా డి.డి. రూపంలో చెల్లించాలని, గతంలో దరఖాస్తు చేసుకొని ఎంపిక కాని వారు కూడా తాజాగా దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కే. రవిబాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆసక్తిగల వారు తమ బయోడేటా ఫారంతో పది రూపాయల పోస్టల్ స్టాంప్ అతికించిన స్వంత చిరునామా కవర్, సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలను జతపరిచి కలెక్టరేట్ లోని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయంలో ఈనెల 15 లోగా అందజేయాలని రవి బాబు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## వీసాల రుద్రకుమార్ చిత్రపటం వద్ద నివాళ్లు అర్పించిన కాంగ్రెస్ నేతలు.




**కారేపల్లి, ఫిబ్రవరి 5, ప్రజా జ్యోతి:**సింగరేణి మండల మహిళా కాంగ్రెస్అధ్యక్షురాలు వీసాల ఛాయా దేవి కుమారుడు 2022 లో రోడ్డు ప్రమాదం లో మరణించినాడు, ఆయన తృతీయవర్ధంతి బుధవారం ఆయన స్వగృహం మండల పరిధిలోని గిద్దవారిగూడెం గ్రామం లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నేతలు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళ్లు అర్పించారు, ఈ కార్యక్రమం లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు పగడాలమం జుల,సొసైటీడైరెక్టర్ అడ్డగోడఐల్లయ్య, దేగల ఉపేందర్, నాయకులు గుగులోత్ భీముడునాయక్,,టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు పొలాగనిశ్రీను, మాజీ సర్పంచ్ కుర్సంసత్యనారాయణ, కిసాన్ మోర్చా మండల నాయకులు కడియాల సుధాకర్,గమిడి నరసింహారావు,గుండ్ల జగన్నదాం, సట్టువీరభద్రం, బోడసెత్రాం, భూక్యా సక్రియ,పద్మ,వి.సక్కు,బి.రవి. సి ఏచ్చు.వినోద్, వి. గాంధీ, అజ్మీరఈర్య, పొడుగు సత్యం,సంగు నాగయ్య,భూక్యామోతిలాల్, తదితరులు పాల్గొన్నారు.

## ర్యాష్, మైనర్ డ్రైవింగ్‌లపై ప్రత్యేక దృష్టి పెట్టిన ట్రాఫిక్ పోలీసులు




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ర్యాష్ డ్రైవింగ్, మైనర్ డ్రైవర్లు అధిక సంఖ్యలో పట్టుబడుతున్న నేపథ్యంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు పర్యవేక్షణలో ట్రాఫిక్ పోలీసులు నగరంలో తనిఖీలు ముమ్మరం చేశారు. ఇటీవల కాలంలో రోడ్డుప్రమాదాల సంఖ్య గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించిన ట్రాఫిక్ పోలీసులు ప్రతిరోజు నగరంలో వాహనాల తనిఖీలు చేపడుతున్నారని ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు తెలిపారు. రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం మద్యం మత్తులో వాహనాలను నడపడం ఒకటైతే మరొకటి ర్యాష్ డ్రైవింగ్ అని, అదేవిధంగా మైనర్లు బైకులు, కార్లు నడుపుతూ వరుసగా ప్రమాదాల బారిన పడుతున్నారని తెలిపారు.గతంలో మైనర్ డ్రైవింగ్ చేస్తు పోలీసు కి పట్టుబడితే జరిమానా వేసి , తల్లిదండ్రులు కి కౌన్సెలింగ్ ఇచ్చి పంపించడం జరిగిందని, ఇక నుంచి డ్రైవింగ్ చేస్తున్న మైనర్ల వాహనాలు సీజ్ చేసి, వారితో పాటు తల్లిదండ్రులను న్యాయస్థానంలో హాజరు పరచడం జరుగుతుందని తద్వారా న్యాయస్థానం శిక్ష, జరిమానా విధించే అవకాశం వుంటుందని అన్నారు. కాబట్టే ఇకనైనా తల్లిదండ్రులు మైనర్ లకు వాహనం ఇవ్వకూడదని విజ్ఞప్తి చేశారు. కొందరుయువకులు ద్విచక్ర వాహనాలకు సంబంధిత సంస్థ ఇచ్చిన సైలెన్సర్లను మార్పుచేసి అధిక శబ్దం వచ్చే వాటినిఅమర్చుతూ..పాదచారులను భయభ్రంతులు కలిగేలా రోడ్లపై అకస్మాత్తుగా వింత శబ్దాలు చేయడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, హారన్లను సైతం అదే తరహాలో అమర్చుతున్నారని, అటువంటి వారి ఆట కట్టించేందుకు ట్రాఫిక్ పోలీసు దృష్టి సారించి, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిపై కఠిన చర్యలకు తీసుకుంటున్నారని తెలిపారు. అదేవిధంగా లైసెన్సు, నంబర్ ప్లేట్ నంబర్ సక్రమంగా లేని, నంబర్ ట్యాంపారింగ్ కలిగిన, నంబర్ తుడిపివేసిన వాహనాలను గుర్తించేందుకు తనిఖీలు చేస్తున్నామని పట్టుబడిన వాహనాలపై అయా పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు.

## ఎస్ టి, ఎస్ డి ఎఫ్ నిధుల మంజూరి పట్ల హర్షం వ్యక్తం.



**కారేపల్లి, ఫిబ్రవరి 5, ప్రజా జ్యోతి:**ఎస్ టి, ఎస్ డి ఎఫ్ నిధులు వైరా నియోజకవర్గంనకు పదమూడు కోట్లు మంజూరువ్వగా అందులో వైరా నియోజకవర్గంలో వెనకబడిన సింగరేణి మండలం అభివృద్ధి కోరుకు వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ ప్రత్యేకంగా సింగరేణి మండలం నకు ఎనిమిది కోట్ల రూపాయలు మంజూరి చేయడం పట్లబుధవారం సింగరేణి మండల కాంగ్రెస్ నేతలు హర్షం వ్యక్తంచేస్తూ, ఎమ్మెల్యే కి ధన్యవాదములు తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వ పాలనలో ప్రతి వాగ్దానం ను అమలు చేస్తూ, సంక్షేమం, అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వం అని, నిత్యం వైరా ఎమ్మెల్యే మంత్రులందరి సహకారలతో నియోజకవర్గం ను అభివృద్ధి దిశలో ముందుకు తీసుకెళ్తూ ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తునట్టు పేర్కొన్నారు. సింగరేణి మండలం లో మంజూరి అయినా పనులు భాగ్యనగర్ తండా నుండి పొలంపల్లి మీదిగా ఇల్లందు సోలార్ వరుకు 2.20%% నకు 1.70 లక్షలు. భజ్య తండా నుండి గిద్దవారిగూడెం వరుకు 0.800మీ నకు 80 లక్షలు.మూడు తండా నుండి ఇట్య తండా వరుకు 2%% నకు 2 కోట్లు. రంగురాళ్ళ బోడు నుండి టేకులపల్లి మండలంనకు అనుసంధానం అయ్యే రోడ్డు సాయన్నపేట వరుకు 3 %నకు 3.50 కోట్లును మంజూరి చేయించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల, సొసైటీ డైరెక్టర్ అడ్డగో డఐలయ్య, జిల్లా నాయకులు గుగులోత్ భీముడు, టౌన్ కాంగ్రెస్అధ్యక్షులు పొలాగని శ్రీనివాస్, సట్టువీరభద్రం, గమిడి నరసింహారావు, మాజీ సర్పంచ్ కుర్సంసత్యనారాయణ, కిసాన్ కాంగ్రెస్ నాయకులు కడియాల సుధాకర్,గుండ్ల జగన్నాధం, తేజవత్ రఘు, అజ్మీర ఈర్య, శ్రీను, వి.గాంధీ,బోడసెత్రాం,రవి, వి.సక్కు, భూక్యాసక్రియ, సంగు నాగయ్య, పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన ప్రభుత్వం



**ఇల్లందు, ఫిబ్రవరి 5, ప్రజాజ్యోతి:**ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక వాటిని తుంగలో తొక్కి డైవర్షన్ పాలిటిక్స్ తో ప్రజలను అయోమయానికి గురి చేయడం జరుగుతుందని మాజీ ప్రభుత్వ విప్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ఆరోపించారు. బుధవారం స్థానిక ఐతా ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో రేవంత్ రెడ్డి అందరి దేవుళ్ళపై ప్రమాణాలు చేసి సీఎం అయ్యాక ఏ ఒక్క హామీని కూడా అమలు చేయకుండా టైంపాస్ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధి పై దృష్టి పెట్టే పరిస్థితి లేదని, దీంతో ప్రజల నుండి తిరుగుబాటు రావడం ఖాయమన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత వచ్చిందన్నడానికి మొన్న జరిగిన గ్రామసభలే నిదర్శనమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రస్తుత పరిస్థితుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో కష్టమని ఏదో నయానో, భయానో బిఆర్ఎస్ నాయకులను బెదిరించి వినని పక్షంలో బలవంతంగా కేసులు పెట్టి పార్టీలో చేర్చుకోవాలని కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఇదే కోవలో టేకులపల్లి మండలం బేతంపూడి పిఎసిఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు రాజు లను రిమాండ్ చేసి జైలుకు పంపడం జరిగిందని ఆరోపించారు. గత రెండు పర్యాయాలు రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం స్వచ్ఛమైన పాలనను అందించామని, ప్రస్తుతానికి ప్రతిపక్షంలో సైతం కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతుంటే తట్టుకోలేక తమ పార్టీ వారిపై కేసులు పెట్టడం జరుగుతుందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్ని కేసులు పెట్టినా జైలుకు వెళ్లడానికైనా బిఆర్ఎస్ శ్రేణులు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలవడం కష్టతరమని జోస్యం చెప్పారు. ముఖ్యంగా పార్టీ మారిన 10 అసెంబ్లీ స్థానాల్లో ఉప ఎన్నికలు ఉంటాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ సంవత్సరం పైగా పాలనలో రూ. 1.38 లక్షల కోట్ల అప్పు చేయడం జరిగిందని, వాటితో ఏమైనా ప్రాజెక్టు నిర్మించారా అని ప్రశ్నించారు. టేకులపల్లి లో రైతాంగం న్యాయం చేయాలని అధికారులను అడిగినా కానీ లక్కినేనిపై కేసు నమోదు చేయడం ఏమిటని ప్రశ్నించారు. కొన్ని కేసులు నమోదు చేసేటివి, మరికొన్ని కేసులు రాజీ కుదుచ్చేటివి ఉంటాయని, అధికారులు ఆ దిశగా ఆలోచించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధికంగా బిఆర్ఎస్ గెలవడం ఖాయమని, బిఆర్ఎస్, కెసిఆర్ ను ఎదుర్కోవడం కాంగ్రెస్ వల్ల కాదని పేర్కొన్నారు. మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ పార్టీ గెలవడం జరిగిందని ఆరోపించారు. రాష్ట్రంలో జరిగే ప్రతి ఒక్క ఎన్నికను తమ పార్టీ, పార్టీ శ్రేణులు ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్, నాయకులు సిలివేరు సత్యనారాయణ, ఎస్ రంగనాథ్, జాఫర్ హుస్సేన్, శీలం రమేష్, బొమ్మెర్ల వరప్రసాద్, బావు సింగ్ నాయక్, గిన్నారపు రాజేష్, హరికృష్ణ, ఖమ్మంపాటి రేణుక, పూదూరి లక్ష్మీనారాయణ, లాల్ సింగ్, సనా రాజేష్, మునిగంటి శివ, అబ్దుల్ జబ్బర్, దేరంగుల పోశం, భూక్య సురేష్ నాయక్, చీమల సత్యనారాయణ, బొబ్బి భాగ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటియుసి వర్క్ షాప్ నూతన కార్యవర్గం ఎన్నిక



**ఇల్లందు, ఫిబ్రవరి 5, ప్రజా జ్యోతి:**సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) వర్క్ షాప్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. బుధవారం స్థానిక వర్క్ షాపులో నూతన కమిటీ పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఫిట్ కార్యదర్శిగా యం. భూషణం, ఫిట్ సహాయ కార్యదర్శి జక్కుల శ్రీనివాస్,సహాయ కార్యదర్శి టి మంగపతి రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శులు జె వేంకట్ రెడ్డి,సిహెచ్ రామలింగేశ్వర రావు లతో పాటు మరో 11 మంది పిట్ డెలిగెట్స్ ను ఎన్నుకున్నట్లు బ్రాంచ్ కార్యదర్శి యండి. నజీర్ అహ్మద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన కమిటీ కార్మికుల సమస్యలపై నిత్యం స్పందించాలని, భాద్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఏఐటియుసి అప్పుడు ముందుంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు దాసరి రాజారామ్, నాయకులు వెంకట్ రెడ్డి, దాట్ల శ్రీకాంత్, మంగపతి రావు, భట్టు రవి, రంజిత్ కుమార్, అజ్మీరా సోని తదితరులు పాల్గొన్నారు.

## టియుసిఐ జిల్లా ప్రదమ మహాసభను జయప్రదం చేయండి




**ఇల్లందు, ఫిబ్రవరి 5, ప్రజాజ్యోతి:** ఈనెల 16న జరగనున్న ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇం డియా (టియుసిఐ) ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘ జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి కోరారు. బుధవారం స్థానిక ఎల్లన్న భవనంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణకు మొండిచేయితో పాటు కార్మిక వర్గం చిన్న, సన్నకారులకు ఉపయోగం లేని బడ్జెట్ అని ఆరోపించారు. ఈ బడ్జెట్ కార్పోరేట్, గుజరాత్ పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉందని విమర్శించారు. రాష్ట్రంలో వివిధ టాక్స్ ల పేరుతో వసూలు చేసుకుని తెలంగాణకు అన్యాయం చేయడం తగదన్నారు. బిజెపి ఎంపీలు ఈ రాష్ట్రంలో 8 మందిని గెలిపిస్తే నయా పైసా బడ్జెట్ చేయనటువంటి ఎంపీలు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బయ్యారం స్టీల్ ప్లాంట్ కు రూపాయి కేటాయించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.29 చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ అమలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఏరియా అధ్యక్షుడు ెంకన్న, ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు వీరన్న, సహాయ కార్య దరి గురునాథం, కోశాధికారి శ్రీరామోజి శేషయ్య, పిల్లి మల ష్, కొత్తపల్లి రఘు, గోపి, బోళ్ల సీతారాములు, బొల్లి రవి, నరేష్, భారతి పాల్గొన్నారు.

## కల్లూరు లో ఫైర్ స్టేషన్, పాలిటెక్నిక్ కళాశాల నిర్మాణాలకై సీఎం కి వినతి. ఎంఎల్ఏ మట్టా.



**సత్తుపల్లి ఫిబ్రవరి5 ప్రజా జ్యోతి. :** కల్లూరు లో నూతన పాలిటెక్నిక్ కళాశాల,ఫైర్ స్టేషన్ కు నిర్మాణం చేపించాలని సీఎం రేవంత్ రెడ్డి, రెవెన్యూ, సమాచార శాఖ మంత్రివర్యులు పొంగు శ్రీనివాస్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ల ఆధ్వర్యంలో నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కావాలని, కాలేజీ, ఫైర్ స్టేషన్ నిర్మాణాలు చేపించాలని హైదరాబాద్ ముఖ్యమంత్రి ఛాంబర్ లో ఆయనను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి,నిరుపేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అని, నిత్యం నియోజకవర్గ అభివృద్ధి నా ధ్యేయం, మమ్మల్ని కావాలని గెలిపించుకున్న ప్రజలకు అ నిత్య అందుబాటులో ఉంటూ వారికి ఎటువంటి కష్టం రాకుండా చూసుకుంటానని అన్నారు.

## బీసీ కులగణనపై కాంగ్రెస్ సంబరాలు



**ప్రజా జ్యోతి రఘునాధపాలెం:** తెలంగాణ రాష్ట్రంలో కులగణనను విజయవంతంగా పూర్తి చేసి అసెంబ్లీలో ప్రవేశపెట్టిన సందర్భంగా మంగళవారం ఖమ్మం జిల్లా రఘునాధపాలెం మండలం చిమ్మాపూడి గ్రామం లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జోనెబోయిన పాపయ్య ఆధ్వర్యంలో గ్రామంలో కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రుల ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు పాపయ్య మాట్లాడుతూ. అధికారంలోకి వచ్చిన ఏడాదికాలంలోనే బీసీ కులగణన చేసిన రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పాలాభిషేకం చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమం లో ఇందిరమ్మ కమిటీ సభ్యులు పర్మిసెట్టి నరేష్ సెక్.రహీంపశ పావురాల రాముడు పావురాల వెంకన్న పొన్నం యాదగిరి సీపీఐ పార్టీ నాయకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## కస్తూర్బా కళాశాలలో మోటివేషన్ క్లాసులు.




**కారేపల్లి, ఫిబ్రవరి 5, ప్రజా జ్యోతి :** సింగరేణి మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల, జూనియర్ కాలేజీ నందు ఎన్నారై పౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం తొమ్మిది,పది, ఇంటర్మీడియట్ విద్యార్థినులకి కెరీర్ గైడెన్స్, మోటివేషన్ క్లాస్ మోటివేషనల్ స్పీకర్ రానప్రతాప్ చే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ఝాన్సీ సౌజన్య, ఉపాధ్యాయులు జి. అన్నపూర్ణ, ఏం. విజయలక్ష్మి, కే. కవిత, జి. కృష్ణవేణి విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## వారి తప్పుడు ప్రచారాలను బీసీ ప్రజలు నమొద్దు

**హైదరాబాద్:** తెలంగాణలో ప్రస్తుతం ఎస్సీ వర్గీకరణ, కులగణన అంశాలు హాట్ టాపిక్‌గా మారాయి. మంగళవారం ప్రత్యేకంగా శాసనసభ, మండలి సమావేశాలు నిర్వహించి మరీ సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ వాటిని ఆమోదించింది. అయితే బీసీ కులగణనపై ప్రతిపక్ష, స్వపక్ష నేతల నుంచి కాంగ్రెస్ ప్రభుత్వంపై పెద్దఎత్తున విమర్శలు వస్తున్నాయి. బీసీ జనాభా తగ్గించి చూపే ప్రయత్నం చేశారంటూ బీఆర్ఎస్, బీజేపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కులగణన మొత్తం తప్పులతడకగా ఉందని, దాదాపు 40 లక్షల బీసీ జనాభా తగ్గించి లెక్కలు చూపారంటూ మండిపడుతున్నారు. అయితే అన్ని అంశాలూ పరిగణనలోకి తీసుకునే పక్కాగా సర్వే చేసినట్లు మంత్రులు, కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. ఎక్కడా వారిని తగ్గించి చూపలేదని, సర్వే పక్కాగా జరిగిందని అంటున్నారు. ఈ మేరకు ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీ నేతలకు తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ కౌంటర్ ఇచ్చారు. ఈ సందర్భంగా గాంధీ భవన్ వద్ద పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ మాట్లాడుతూ.. "ఏ లెక్కల ఆధారంగా కులగణన తప్పని అంటున్నారో ప్రతిపక్షాలు చెప్పాలి. మీరు చేస్తున్న ఆరోపణలకు ఆధారాలు చూపండి. రాజకీయ నాయకుల ఉచ్చులో బీసీ సంఘాలు, బీసీ నాయకులు పడవద్దని విజ్ఞప్తి చేస్తున్నా. బీసీలను అనగదొక్కిన పార్టీలు, నాయకుల మాటలు నమ్మి మోసపోకండి. బీసీ లెక్కలు తగ్గాయని మాట్లాడుతున్న వారికి ప్రామాణికం ఏంటి?. దేన్ని ఆధారం చేసుకుని వారు మాట్లాడుతున్నారు. తప్పుడు మాటలతో బీసీ ప్రజలను ప్రతిపక్షాలు తప్పుదోవ పట్టిస్తున్నాయి. గత పదేళ్లలో బీసీలకు ఏం న్యాయం చేశారో బీఆర్ఎస్ నేతలు సమాధానం చెప్పాలి.

**స్థానిక సంస్థల్లో బీసీల జనాభా తగ్గించింది బీఆర్ఎస్ కాదా?**

ఎన్నో సంవత్సరాలుగా బీసీ కులగణన కోసం ఆ వర్గం నేతలు, ప్రజలు ఎదురుచూశారు. అది కాంగ్రెస్ ప్రభుత్వం నేరవేర్చింది. బీసీల ఆకాంక్ష నేరవేర్చామని ప్రతిపక్షాలకు కడుపుమంట. అడ్డగోలుగా కుటుంబంలో నలుగురికి మంత్రి పదవులు ఇచ్చే పార్టీ మాది కాదు. సమగ్ర కుటుంబ సర్వే మంచిదే అయితే దాన్ని ఎందుకు టేబుల్ చేయలేదో సమాధానం చెప్పాలి. ఇన్ని రోజులూ ఎడారిలో ఉన్నాం. బిందెడు నీళ్లు దొరికితే వాటిని కాపాడుకోవాలి. గురువారం మా కుటుంబ(కాంగ్రెస్ పార్టీ) మీటింగ్ జరుగుతుంది. కులగణనపై ఎవరికైనా అనుమానాలు ఉంటే అన్ని విషయాలూ అక్కడ మాట్లాడుకుంటాం. కాంగ్రెస్ నేతలు ఎంత చిన్నవారైనా, పెద్దవారైనా పార్టీ క్రమశిక్షణకి లోబడే ఉండాలి. పార్టీ లైన్ దాటితే చర్యలు తప్పవు. ఎవరైనా కులగణనకు ఇంకా వివరాలు ఇవ్వకపోతే ఇప్పటికైనా ఇవ్వండి" అని చెప్పారు.

## తేరే బాప్ అంటూ రెచ్చిపోయిన ఖర్గే

**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే రాజ్యసభలో తన ప్రసంగానికి బీజేపీ ఎంపీ, మాజీ ప్రధానమంత్రి చంద్రశేఖర్ కుమారుడు నీరజ్ శేఖర్ అడ్డుపడటంతో ఒక్కసారిగా సహనం కోల్పోయారు. "నేను మీ తండ్రి సమాకాలికుడిని. ఇంకా నువ్వు చిన్నపిల్లాడిడివే. కూర్చో" అని ఖర్గే గద్దించారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై జరిగిన చర్చలో ఖర్గే మాట్లాడుతూ, అమెరికా డాలర్‌తో రూపాయి విలువ పడిపోయిందని అన్నారు. వెంటనే నీరజ్ శేఖర్ ఆయన ప్రసంగానికి అడ్డుపడటంతో ఖర్గే ఒక్కసారిగా సహనం కోల్పోయారు. "నేను మీ తండ్రి (తేరేబాప్) సమకాలికుడిని. నువ్వేం మాట్లాడతావు? షట్ అప్ అండ్ సిట్" అని మండిపడ్డారు. దీంతో సభలో గందరగోళం తలెత్తింది. చైర్మన్ జగ్దీప్ ధన్‌ఖడ్ వెంటనే ఇరువర్గాలను శాంతపరచేందుకు ప్రయత్నించారు. చంద్రశేఖర్ ఈ దేశంలోనే పెద్ద నాయకులలో ఒకరని, ఆయన గౌరవానికి కొలమానాలు లేవని అన్నారు. మాజీ ప్రధానిపై ఖర్గే చేసిన సంబోధనను ఉపసంహరించుకోవాలని కోరారు. దివంగత చంద్రశేఖర్, తాను కలిసి ఒకేసారి అరెస్టు అయ్యామని, ఆ కారణంగానే మీ తండ్రి నా సమకాలికుడని చెప్పానని ఖర్గే వివరణ ఇచ్చారు. దీనిపై ధన్‌ఖడ్ స్పందిస్తూ, మీరు 'ఆప్‌కే బాప్' అనడాన్ని సమర్థించుకుంటున్నారా? మరొక గౌరవ సభ్యుడితో మాట్లాడుతూ మీరు 'ఆప్ కే బాప్' అనడం సరికాదు.

# క్రీడాకారులకు ప్రోత్సాహం




తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచిన యువ క్రికెటర్ గొంగడి త్రిష ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. అండర్-19 మహిళల వరల్డ్ కప్‌లో తన అద్భుత ప్రదర్శనతో దేశాన్ని గర్వపడేలా చేసిన త్రిషను సీఎం తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలియజేశారు.

**కోటి రూపాయల ప్రోత్సాహకం..**

జూబ్లీహిల్స్‌లోని సీఎం క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి త్రిష ప్రతిభను కొనియాడుతూ కోటి రూపాయల నజరానా ప్రకటించారు. "నీ ప్రతిభ తెలంగాణ గర్వించదగినది. భవిష్యత్తులో భారత జట్టును మరింతగా గెలిపించాలి" అంటూ ఆమెకు ప్రోత్సాహం అందించారు. తెలంగాణ నుంచి అంతర్జాతీయ స్థాయిలో మహిళా క్రికెటర్లు ఎదగడానికి ప్రభుత్వం అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. ఐసీసీ అండర్-19 మహిళల టీ20 ప్రపంచ కప్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారిణి గొంగడి త్రిషకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.1 కోటి నజరానా ప్రకటించారు. అండర్-19 ప్రపంచ కప్ జట్టులోని మరో సభ్యురాలు ధృతి కేసరి, జట్టు ప్రధాన కోచ్ నౌషీన్, శిక్షకురాలు షాలినిలకు రూ.10 లక్షల చొప్పున ప్రోత్సాహకాన్ని అందజేయనున్నట్లు తెలిపారు. గొంగటి త్రిష ఈరోజు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమెను సత్కరించారు. భవిష్యత్తులో దేశం తరఫున మరింతగా రాణించాలని ఆకాంక్షించారు. టీ20 ప్రపంచ కప్ టోర్నీ ఆరంభం నుండి ఆల్‌రౌండ్ ప్రదర్శనతో త్రిష భారత్ కప్ గెలవడంలో కీలక పాత్ర పోషించింది.

**ధృతి కేసరికి రూ. 10 లక్షల నజరానా**

అండర్-19 మహిళల వరల్డ్ కప్ టీమ్‌లో సభ్యురాలిగా నిలిచిన మరో తెలంగాణ క్రీడాకారిణి ధృతి కేసరి ను కూడా సీఎం అభినందించారు. ఆమె ప్రతిభను గుర్తిస్తూ 10 లక్షల రూపాయల నగదు బహుమతి ప్రకటించారు.

**కోచ్, ట్రైనర్లకు కూడా ప్రోత్సాహం**

కేవలం క్రీడాకారులకే కాకుండా, వారిని తీర్చిదిద్దిన కోచ్‌లు, ట్రైనర్లకు కూడా గుర్తింపు ఇవ్వడం ప్రభుత్వం యొక్క లక్ష్యమని సీఎం స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అండర్-19 మహిళల టీమ్ హెడ్ కోచ్ నౌషీన్, ట్రైనర్ షాలినిలకు చెరో 10 లక్షల నగదు ప్రోత్సాహకం ప్రకటించారు. మహిళా క్రీడాకారుల ఎదుగుదలకు తెలంగాణ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని సీఎం స్పష్టం చేశారు. "మహిళా క్రికెట్‌ను మరింత అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుంది. ఆటగాళ్లకు ఉత్తమ శిక్షణ, ప్రోత్సాహకాలు అందజేస్తుంది" అని తెలిపారు.

# ఢిల్లీ పీఠం బీజేపీదే



న్యూఢిల్లీ: నువ్వా-నేనా అనే రీతిలో 'ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల' యుద్ధం ముగిసింది. భారీగా పోలింగ్ నమోదు కావడంతో ప్రధాన పార్టీలైన ఆప్, బీజేపీ గెలుపుపై గట్టి ధీమాతో ఉన్నాయి. మరోవైపు.. పోలింగ్ ముగిసిన క్షణాల్లోనే ఎగ్జిట్ పోల్స్ అంచనాలు మొదలయ్యాయి. 27 ఏళ్ల తర్వాత బీజేపీ అధికారంలోకి రానున్నట్టు మెజారిటీ 'ఎగ్జిట్ పోల్స్' అంచనా వేశాయి. ఆప్, బీజేపీ మధ్య గట్టిపోటీ ఉంటుందని మ్యాట్రిజ్ సంస్థ చెప్పింది. కాంగ్రెస్ మాత్రం ఒకటి, రెండు సీట్లతో సరిపెట్టుకోవాల్సి వస్తుందని తేల్చేశాయి.

సీలంపూర్, జంగ్‌పూర్, అకోలా నియోజకవర్గాలు మినహా మిగతా ప్రాంతాల్లో ప్రశాంతంగా ముగిసింది. కాగా.. సాయంత్రం 5 గంటల వరకు 58 శాతం పోలింగ్ నమోదయ్యింది. పలు నియోజకవర్గాల్లో ఆప్, బీజేపీ అభ్యర్థుల మధ్య టఫ్ ఫైట్ ఉంది. గెలుపుపై అటు బీజేపీ, ఇటు ఆప్ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ కూడా కొన్ని నియోజకవర్గాల్లో గట్టి పోటీ ఇస్తున్నట్లు పేర్కొంటున్నారు. కాగా.. ఢిల్లీలో అంచనాలను మించి పోలింగ్ శాతం నమోదవడంతో.. అంచనాల్లో పార్టీలు తలమునకలవుతున్నాయి. 2020 ఎన్నికల్లో సాయంత్రం 5 గంటల వరకు 44.52 శాతం పోలింగ్ నమోదైంది.. 2025లో సాయంత్రం 5 గంటల వరకు 58 శాతం పోలింగ్ గత ఎన్నికలతో పోలిస్తే 13 శాతం పోలింగ్ పెరిగింది.. పెరిగింది అనుకూల ఓటా..? ప్రతికూల ఓటా..? అంటూ ఆమ్ ఆద్మీ పార్టీ, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు అంచనావేస్తున్నాయి.. ఈ క్రమంలోనే పోలింగ్ ముగియడంతో ఎగ్జిట్‌పోల్స్ విడుదలయ్యాయి..

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలపై జాతీయ ఛానెల్స్ ఎగ్జిట్ పోల్స్ ప్రకటించాయి.. 2020 ఎన్నికలతో పోలిస్తే 13శాతం ఓటింగ్ పెరగడంతో.. ఇది గెలుపోటములపై ప్రభావం చూపనుందని పేర్కొంటున్నాయి.. ఈ సారి బీజేపీ, ఆప్ మధ్య గట్టి పోటీ ఉందని కొన్ని ఛానెళ్లు అంచనా వేశాయి.. మరికొన్ని.. బీజేపీకి అనుకూలంగా.. ఇంకొన్ని ఆప్ గెలిచే అవకాశం ఉందని పేర్కొన్నాయి..

**ప్రధాన సర్వే సంస్థలు ఏం చెప్పాయి?**

ప్రధాన సర్వే సంస్థలైన పీపుల్స్ పల్స్, మ్యాట్రిజ్, జేవీసీ, పీ-మార్క్, పీపుల్స్ ఇన్‌సైట్, చాణక్య స్ట్రాటజీస్ సంస్థలు బీజేపీకే పట్టం కట్టాయి.

పీపుల్ పల్స్: బీజేపీకి 51-60, ఆప్ 10-19, కాంగ్రెస్ - జీరో

మ్యాట్రిజ్ : బీజేపీకి 35-40, ఆప్ 32-37, కాంగ్రెస్ 0-1

జేవీసీ : బీజేపీ 39-45, ఆప్ 22-23, కాంగ్రెస్ 0-2

పీ-మార్క్: బీజేపీ 39-49, ఆప్ 21-31, కాంగ్రెస్ 0-1

పీపుల్స్ ఇన్సైట్ : బీజేపీ 40-44, ఆప్ 25-29, కాంగ్రెస్ 0-1

ఛాణక్య స్ట్రాటజీస్ : బీజేపీ 39-44, ఆప్ 25-28, కాంగ్రెస్ 2-3

పోల్ డైరీ : బీజేపీ 42-50, ఆప్ 19-25, కాంగ్రెస్ 0-2

అయితే.. ఢిల్లీ ఎగ్జిట్‌పోల్స్ ప్రకారం.. బీజేపీకే స్పష్టమైన ఆధిక్యం కన్పిస్తోంది. 25 ఏళ్ల తరువాత ఢిల్లీలో బీజేపీ గెలుస్తుందని మెజారిటీ ఎగ్జిట్‌పోల్స్ చెబుతున్నాయి. ఓట్ల శాతం పెరగడంతో బీజేపీకి అనుకూలంగా ఉంటుందన్న భావన కన్పిస్తోంది. ఢిల్లీ మొత్తం 70 స్థానాలు కాగా మెజారిటీ దక్కాలంటే 36 స్థానాలు దక్కాలి. పోల్ ఆఫ్ పోల్స్‌లో కూడా బీజేపీకే ఆధిక్యం లభించింది.

## స్పోర్ట్స్

# ఎవరికి చోటు-ఎవరిపై వేటు?

# అదృష్టం వరించేది ఎవరినో?




2025 ఛాంపియన్స్ ట్రోఫీకి భారత జట్టులో బ్యాటర్-కీపర్ స్థానంలో ఎవరిని ఎంపిక చేయాలనే ప్రశ్న ప్రస్తుతం చర్చకు వస్తోంది. రిషబ్ పంత్ లేదా కెఎల్ రాహుల్, ఈ ఇద్దరి ఆటగాళ్ల మధ్య ఎంపిక గమనించినప్పుడు, టీమ్ ఇండియా కోచ్ గౌతమ్ గంభీర్, కెప్టెన్ రోహిత్ శర్మకు కఠినమైన నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. గురువారం నుండి ఇంగ్లాండ్‌తో జరిగే వన్డే సిరీస్ ఈ ఎంపికపై ఆసక్తికరమైన ఆధారాలను అందిస్తుంది. ఈ శిక్షణా సెషన్‌లో రాహుల్ తన బ్యాటింగ్ పరిమితులను పెంచే ప్రయత్నం చేస్తూ, వికెట్ కీపింగ్ కసరత్తులు కూడా నిర్వహించాడు. అతను అత్యంత ఖచ్చితత్వంతో వికెట్ కీపింగ్ చేయడానికి తన కసరత్తును పెంచుకుంటూ, భారత జట్టులో వికెట్ కీపర్‌గా తన స్థాయిని నిరూపించాడు. పంత్ బ్యాటింగ్‌పై దృష్టి పెట్టాడు. ఒంటి చేత్తో సిక్సర్లు, చీకింగ్ ర్యాంప్‌లు, తన ట్రేడ్‌మార్క్ ఫాలింగ్ స్లాగ్, రివర్స్ స్వీప్‌లను చేస్తూ స్పిన్నర్లను అశ్రద్ధగా తలపించాడు. రాహుల్ తమ దృష్టిలో క్రమబద్ధమైన ఆటను ప్రదర్శిస్తాడు, అతని స్థిరత్వం భారత టాప్ ఆర్డర్‌లో ఉపయోగకరమైనది. 2023 వన్డే ప్రపంచ కప్‌లో రాహుల్ బాగా రాణించాడు, 452 పరుగులు చేసినప్పటికీ, పంత్ అనౌన్స్ చేయని అనూహ్యత, శక్తి, పెద్ద స్కోర్లను సాధించగల సామర్థ్యం అతన్ని మరింత విలువైన ఎంపికగా మారుస్తుంది. ఇటీవల శ్రీలంకతో జరిగిన వన్డే సిరీస్‌లో, రాహుల్ 31, 0 పరుగులు చేశాడు, అయితే పంత్ మూడవ గేమ్‌లో 6 పరుగులు మాత్రమే చేయగలిగాడు. భారత జట్టు ఎంపికను కష్టతరంగా తీసుకోవడం, అందులో అయ్యర్‌కు నష్టం కలిగించే అవకాశం ఉంది. ఫాస్ట్ బౌలింగ్ విషయంలో మహ్మద్ షమీ తన అనుభవాన్ని చాటుకున్నాడు. సర్జరీ నుండి కోలుకున్న షమీ, పేస్ అటాక్‌లో భారత జట్టుకు నాయకత్వం వహించాలని భావించాడు. అతను దాదాపు గంటన్నర పాటు పూర్తి వంపులో బౌలింగ్ చేశాడు, ఈ మధ్యలో కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీతో కలిసి ఈ సవాలను ఆస్వాదించాడు. ఇక యువ బౌలర్లు హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ సింగ్‌ల పనిభారం తక్కువగా ఉన్నప్పటికీ, కోహ్లీ-రోహిత్ వైట్ బాల్ తో అద్భుతమైన ప్రదర్శన చేశారు. 2023 వన్డే ప్రపంచ కప్‌లో రోహిత్ దాడి చేస్తూ తమ దూకుడును కొనసాగించాడు, కోహ్లీ అద్భుతమైన డ్రైవ్‌లతో తన క్లాసిక్ శైలిని చూపించాడు. ఈ సిరీస్ భారత జట్టులో కీలకమైన ఎంపికలపై ప్రాథమిక ఆధారాలను అందిస్తూనే, 2025 ఛాంపియన్స్ ట్రోఫీకి దారితీస్తుంది. రాహుల్, పంత్, షమీ, కోహ్లీ, రోహిత్ తదితర ఆటగాళ్ల ప్రదర్శన ఆత్మవిశ్వాసం పెంచుతుంది, మరింత కఠినమైన నిర్ణయాలను తీసుకోవడానికి వారికి అవకాశం ఇస్తుంది.

## రిటైర్మెంట్‌పై రోహిత్ శర్మ సంచలన నిర్ణయం!



బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భారత క్రికెట్ జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ పేలవమైన ఆటతీరుపై బీసీసీఐ అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. అయినప్పటికీ ఛాంపియన్స్ ట్రోఫీలో భారత జట్టు ను నడిపించే బాధ్యతలను రోహిత్ శర్మకు అప్పగించింది. అయితే, ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత, రోహిత్ శర్మ తన భవిష్యత్తు ప్రణాళికలను బీసీసీఐకి చెప్పాల్సి ఉంటుంది. రోహిత్ శర్మ ఇప్పుడు తన కెరీర్ చివరి దశలో ఉన్నాడు. రోహిత్ 2025 ఏప్రిల్ నాటికి 38 ఏళ్లు నిండుతాయి. ఈ క్రమంలోనే హిట్ మ్యాన్ రిటైర్మెంట్ గురించి తరచుగా పుకార్లు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే బీసీసీఐ కాస్త కఠినంగా వ్యవహరించి రోహిత్ నుంచి సరైన సమాధానం కోరింది. ఒక నివేదిక ప్రకారం, టీం ఇండియా సెలెక్టర్లు 2027 ప్రపంచ కప్‌ను దృష్టిలో ఉంచుకుని ప్రణాళిక వేయాలనుకుంటున్నారు. ఈక్రమంలో రోహిత్ శర్మ వైఖరి కూడా స్పష్టంగా ఉండాలి. ఛాంపియన్స్ ట్రోఫీ లాంటి పెద్ద టోర్నమెంట్ తర్వాత, టీం ఇండియాలో మార్పు దశ రావచ్చని భావిస్తున్నారు. రోహిత్ శర్మ భవిష్యత్తు కూడా ఛాంపియన్స్ ట్రోఫీపై నే ఆధారపడి ఉంటుంది. ఈ టోర్నమెంట్‌లో అతను అద్భుతంగా రాణించాలి. టోర్నమెంట్ ముగిసిన తర్వాత, రోహిత్ శర్మ తన భవిష్యత్తు ప్రణాళికను సమర్పించాల్సి ఉంటుంది. ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత రోహిత్ శర్మ రిటైర్ అవుతాడా లేదా ఆటను కొనసాగిస్తాడా? అన్నది పూర్తి క్లారిటీ రానుంది. ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత తన భవిష్యత్తు ప్రణాళికలేంటో రోహిత్ నిర్ణయించుకోవాలని బీసీసీఐ సూచించింది. ఎందుకంటే రాబోయే ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2027 ప్రపంచ కప్ కోసం జట్టు యాజమాన్యం కొన్ని ప్రణాళికలు రచిస్తోంది. ఈ క్రమంలోనే రోహిత్ నిర్ణయం కూడా కీలకం కానుంది. ఫిబ్రవరి 20 నుంచి ఛాంపియన్స్ ట్రోఫీలో టీం ఇండియా తన పోరాటాన్ని ప్రారంభించనుంది. దీనికి ముందు, ఫిబ్రవరి 6 నుంచి భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ ప్రారంభమవుతుంది. ఈ వన్డే సిరీస్‌లో కూడా టీం ఇండియాకు రోహిత్ శర్మనే నాయకత్వం వహిస్తున్నాడు. ఈ సిరీస్‌లో రాణించడం ద్వారా తనపై వస్తోన్న విమర్శలకు రోహిత్ జవాబు చెప్పాలని అతని అభిమానులు గట్టిగా కోరుకుంటున్నారు.

## సచిన్, లారా, బ్రాడ్‌మన్ కాదంట..

## అతడే ఆల్ టైమ్ గ్రేట్ అని తేల్చేసిన ఆసీస్ లెజెండ్



ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ క్రికెట్ చరిత్రలో అత్యుత్తమ క్రికెటర్‌గా ఎవరు నిలిచారనే అంశంపై తన అభిప్రాయాన్ని వెల్లడించారు. చాలా మంది అభిమానులు సచిన్ టెండూల్కర్, బ్రియాన్ లారా, డాన్ బ్రాడ్‌మన్ వంటి దిగ్గజాలను ఊహించినా, పాంటింగ్ మాత్రం దక్షిణాఫ్రికా ఆల్‌రౌండర్ జాక్వెస్ కల్లిస్‌ను 'గ్రేటెస్ట్ క్రికెటర్'గా అభివర్ణించారు. "జాక్వెస్ కల్లిస్‌నే ఇప్పటివరకు ఆడిన గొప్ప క్రికెటర్ అని నేను భావిస్తున్నాను. 13,000 టెస్ట్ పరుగులు, 45 సెంచరీలు, 300 వికెట్లు! వీటిలో ఏదైనా ఒక్కటి సాధించినా అది గొప్ప విషయం. కానీ కల్లిస్ రెండింటినీ సాధించాడు. అతను అసలు క్రికెటర్‌గా పుట్టాడు," అని పాంటింగ్ 'ద హోలీ గేమ్స్' పాడ్‌కాస్ట్‌లో వెల్లడించారు. "అతను స్లిప్స్‌లో అద్భుతమైన క్యాచర్. కొంత అసాధారణ శైలి ఉన్నప్పటికీ, అతను ఇప్పటివరకు క్యాచ్ ఏదీ వదలలేదు. అతని నైజం నిశ్శబ్దంగా ఉండటంతో, అతని గొప్పతనాన్ని చాలామంది మర్చిపోయారు," అని పాంటింగ్ అభిప్రాయపడ్డారు. జాక్వెస్ కల్లిస్, క్రికెట్ చరిత్రలోని ఒక అద్భుతమైన ఆల్-రౌండర్‌గా నిలిచాడు. అతను టెస్ట్ మరియు వన్డే క్రికెట్‌లో 10,000ం పరుగులు సాధించి, 200ం వికెట్లు తీసిన ఏకైక ఆటగాడు. 12,000ం పరుగులు మరియు 500ం వికెట్లు తీసిన ఏకైక క్రికెటర్. అతనికి 23 సార్లు టెస్ట్ క్రికెట్‌లో 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది. మొత్తం 57 సార్లు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డులు గెలుచుకున్నాడు. 2007లో పాకిస్తాన్‌తో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో, మొదటి ఇన్నింగ్స్‌లో 155 పరుగులు చేసి, రెండవ ఇన్నింగ్స్‌లో 100 పరుగులతో దక్షిణాఫ్రికా విజయానికి దోహదం చేశాడు. జాక్వెస్ కల్లిస్ తన కెరీరులో 10,000ం టెస్ట్ పరుగులు, 12,000ం వన్డే పరుగులు సాధించి, బ్యాటింగ్‌లో అసాధారణ ప్రతిభను ప్రదర్శించాడు. అతను 45 టెస్ట్ సెంచరీలు, 17 వన్డే సెంచరీలు చేశాడు. అలాగే, బౌలింగ్‌లో కూడా జాక్వెస్ కల్లిస్ 200ం టెస్ట్ వికెట్లు మరియు 270ం వన్డే వికెట్లు తీసి, ఆల్-రౌండర్‌గా తన ప్రతిభను నిరూపించాడు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967